సంపుటి 6, సంచిక 06

సెప్టెంబరు 16 - 30, 2025

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్

Pradhan Mantri Jan Arogya Yojana
Ayushman Bharat
PM-JAY



## దేశం అంతటా ప్రతిధ్వనిస్తున్న
# ఆయుష్మాన్ భవ

వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా ఒక కొత్త ఆరోగ్య విప్లవాన్ని ఆయుష్మాన్ భారత్ యోజన ఆవిష్కరించింది. ఎవరినైనా దీవించాలంటే "ఆయుష్మాన్ భవ" అని సహజసిద్ధంగానే ఉచ్ఛరించే భారత భూమిపై సరికొత్త సమ్మిళిత, సార్వత్రిక ప్రపంచ ఆరోగ్య నమూనా ఆవిష్కారం అయింది.

ఈ- కాపీ కోసం





# ఒకటే మంత్రం : 'స్థానికం కోసం నినాదం'
## ఒకటే మార్గం : 'ఆత్మనిర్భర్ భారత్'

*దేశంలోని మారుమూల ప్రాంతాలకు చెందిన అన్ని వయోశ్రేణుల్లోని ప్రజలు "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా అనుసంధానం అవుతున్నారు. బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం కావచ్చు లేదా స్వచ్ఛ భారత్ అభియాన్ కావచ్చు, ఖాదీని ఆదరించడం లేదా ప్రకృతిని ప్రేమించడం... ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లేదా అమృత్ సరోవర్ పిలుపు...ఇలా "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రస్తావించి, ప్రత్యేకంగా పిలుపు ఇచ్చిన కార్యక్రమాలన్నీ ప్రజా ఉద్యమాలుగా రూపాంతరం చెందాయి. అదే స్ఫూర్తితో స్వయం-సమృద్ధి ద్వారా వికసిత్ భారత్ సాధన లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్థానికం కోసం నినాదం మంత్రాన్ని ఉపదేశించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలోని ముఖ్యాంశాలు...*

- **ఎన్‌డిఆర్ఎఫ్-ఎస్‌డిఆర్ఎఫ్:** రుతుపవనాల సమయంలో ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తూ ఉంటాయి. మనం వరదలు, విరిగిపడిన కొండ చరియలు సృష్టించిన విధ్వంసాన్ని కళ్లారా వీక్షించాం. ఎక్కడ ఎలాంటి సంక్షోభం ఏర్పడినా బాధిత ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఎన్‌డిఆర్ఎఫ్-ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది, ఇతర భద్రతా దళాలు రేయింబవళ్లూ శ్రమించి కృషి చేశాయి.

- **వైపరీత్యాల్లో సహాయం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు:** వైపరీత్యాలు ఏర్పడిన సమయంలో బాధితుల సహాయానికి సైన్యం ముందుకు వచ్చింది. ఈ సంక్షోభ సమయంలో స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, వైద్యులు, పాలనా యంత్రాంగం సహా ప్రతీ ఒక్కరూ తమ వంతుగా చేయదగినంత సహాయం అందించారు. ఈ పరీక్షా సమయంలో మానవతను మించినది ఏదీ లేదని నిరూపించినందుకు ప్రతీ ఒక్క పౌరునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

- **నా దేశం మారుతోంది:** జమ్ము, కశ్మీర్‌లోని పుల్వామా స్టేడియంకు రికార్డు సంఖ్యలో ప్రజలు వచ్చారు. ఆ స్టేడియంలో తొలి డే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్ జరిగింది. గతంలో అక్కడ ఇది సాధ్యం కాలేదు. ఇప్పుడు నా దేశం మారుతోంది. పుల్వామాలో రాత్రి వేళలో వేలాది మంది ప్రజలు ఆనందాతిరేకంతో క్రికెట్ మ్యాచ్ వీక్షించడం హృద్యమైన దృశ్యం.

- **ఎవరైతే ఆడతారో వారు వికసిస్తారు:** దేశాభివృద్ధికి "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్" భావం, దేశ ఐక్యత అత్యంత కీలకం. ఇందులో క్రీడలు నిస్సందేహంగా పెద్ద పాత్ర పోషిస్తాయి. అందుకే ఎవరైతే ఆడతారో వారు వికసిస్తారని నేను చెబుతూ ఉంటాను. మన దేశం ఎన్ని టోర్నమెంట్లు ఆడితే అది అంతగా వికసిస్తుంది.

- **యువకుల డేటా బ్యాంక్:** దేశంలో "ప్రతిభా సేతు" పేరిట ఒక డిజిటల్ వేదిక ఏర్పాటయింది. యుపిఎస్‌సి పరీక్షల తుది మెరిట్ జాబితాలో స్థానం పొందలేకపోయిన 10,000 మంది ప్రతిభావంతులైన యువత డేటాబేస్ ఇందులో ఉంది.

- **సోలార్ రైస్ మిల్లు:** సౌర విద్యుత్తు దేశంలో రైతుల జీవితాలను మార్చి వేస్తోంది. అవే క్షేత్రాలు, అదే శ్రమ, అదే వ్యవసాయదారులు...కాని నేడు అందుతున్న శ్రమ ఫలాలు ఎంతో ఎక్కువగా ఉన్నాయి. సోలార్ పంపులు, సోలార్ రైస్‌మిల్లులు ఈ మార్పును తెచ్చాయి. ఇప్పుడు దేశంలోని అనేక రాష్ట్రాల్లో వందలాది సోలార్ రైస్ మిల్లులు ఏర్పాటయ్యాయి. ఈ సోలార్ రైస్‌మిల్లులు రైతుల ఆదాయాన్ని పెంచడమే కాదు, వారి మోముల్లో వెలుగులు వికసింపచేశాయి.

- **విశ్వకర్మ సోదరులు:** సెప్టెంబరు 17 విశ్మకర్మ జయంతి. ఒక తరం నుంచి మరో తరానికి సాంప్రదాయిక హస్త కళలు, నైపుణ్యాలు, శాస్త్రీయ జ్ఞానాన్ని నిరంతరం శ్రమిస్తున్న విశ్వకర్మ సోదరులకు ఈ రోజు అంకితం. మన వడ్రంగులు, కమ్మరులు, స్వర్ణకారులు, కుమ్మరులే భారతదేశ సుసంపన్నతకు మూలస్తంభాలు. ఈ విశ్వకర్మ సోదరులకు సహాయం అందించడానికే ప్రభుత్వం విశ్మకర్మ యోజనను ప్రారంభించింది.

- **భారతీయ సంస్కృతి:** కెనడాలోని మిసిసాగాలో 51 అడుగుల శ్రీరాముని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు ఎంతో ఉత్సాహం ప్రదర్శించారు. రామాయణం, భారతీయ సంస్కృతి పట్ల ఈ ప్రేమ నేడు ప్రపంచంలోని ప్రతీ మారుమూల ప్రాంతానికి వ్యాపిస్తోంది.

- **స్థానికం కోసం నినాదం:** స్వదేశీని ఎన్నడూ మరవొద్దు. బహుమతులు దేశంలో తయారైనవే అయి ఉండాలి. దుస్తులు దేశంలో నేసినవై ఉండాలి. అలంకరణ వస్తువులు దేశంలోనే తయారైనవి కావాలి. వెలుగులు విరజిమ్మే వస్తువులు కూడా దేశంలో తయారైన సామగ్రితోనే తయారుకావాలి. ప్రజా జీవితంలో అవసరమైన ప్రతీ వస్తువూ స్వదేశంలో తయారైనది కావాలి. "ఇది స్వదేశీ అని గర్వంగా పలకండి". ఈ భావంతోనే మనం ముందుకు కదలాలి. ఒకటే మంత్రం –"స్థానికం కోసం నినాదం". ఒకటే బాట – "ఆత్మనిర్భర్ భారత్". ఒకటే లక్ష్యం – "వికసిత్ భారత్".

'మన్ కీ బాత్' కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 6 | సెప్టెంబర్ 16-30, 2025



సంపాదకులు

**ధీరేంద్ర ఓఝూ**

**ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,**

**పత్రికా సమాచార కార్యాలయం,**

**న్యూఢిల్లీ**

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్

**సంతోష్ కుమార్**

కన్సల్టింగ్ ఎడిటర్

**విభోర్ శర్మ**

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్

**పవన్ కుమార్**

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్

**అఖిలేష్ కుమార్**

**చందన్ కుమార్ చౌదరి**

లాంగ్వేజ్ ఎడిటర్లు

**సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)**

**రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)**

**నదీమ్ అహ్మద్ (ఉర్దూ)**

చీఫ్ డిజైనర్

**శ్యామ్ తివారీ**

సీనియర్ డిజైనర్

**ఫూల్ చంద్ తివారీ**

డిజైనర్స్

**అభయ్ గుప్తా**

**సత్యమ్ సింగ్**




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి

https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:

https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

# లోపలి పేజీల్లో...

ముఖపత్ర కథనం

ఆయుష్మాన్ భారత్‌కు 7 సంవత్సరాలు

## ఆరోగ్య భారత్

## వికసిత భారత్ దృక్కోణం బలోపేతం

2018 సంవత్సరం సెప్టెంబరు 23వ తేదీన ప్రారంభించిన ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య బీమా పథకం ఆయుష్మాన్ భారత్ 7 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది. ఈ సందర్భంగా ఆరోగ్య రంగంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చొరవ ఏ విధంగా వికసిత్ భారత్‌కు బలమైన చోదకశక్తిగా నిలుస్తోంది తెలుసుకుందాం. |10-27




పార్లమెంటు వర్షాకాల సమావేశాలు 2025

### జాతి గర్వానికి, విజయోత్సవ వేడుకలకు వేదిక వర్షాకాల సమావేశం



పార్లమెంట్ ఉభయ సభల్లో మొత్తం 15 బిల్లులు ఆమోదం... | 6-7

ప్రధాని గయా సందర్శన

### బీహార్ వైభవానికి సగౌరవ ప్రగతి సందేశం



రూ.12 వేల కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన | 28-30


**సంక్షిప్త సమాచారం** | 4-5

**వీధి వ్యాపారుల కలలకు శక్తి, 2030 వరకు పిఎం స్వనిధి అమలు**
కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం | 8-9

**స్వయంసమృద్ధ భారత్ వేగానికి గుజరాత్ నవ్యోత్తేజం**
ప్రధానమంత్రి రెండు రోజుల పర్యటనలో 5,400 కోట్లకుపైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన |31-33

**కోల్‌కతా అభివృద్ధికి సరికొత్త ఉత్తేజం ఇచ్చిన మెట్రో**
రూ.5,200 కోట్ల అభివృద్ధి అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం | 34-35

**అభివృద్ధి చెందిన జాతికి పునాది ఆత్మనిర్భర్ భారత్**
ఈటీ ప్రపంచ నాయకుల వేదికపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం | 36-37

**భారత క్రూయిజ్ టూరిజంలో నూతన శకం**
జలమార్గాల వినియోగం ప్రోత్సాహానికి "క్రూయిజ్ భారత్ కార్యక్రమం" ప్రారంభమై విజయంతంగా ఏడాది | 38-39

**పేదరికాన్ని నిర్మూలించేందుకు అణగారిన వర్గాలకు సాధికారత**
పిఎం జన్‌ధన్ యోజన 11వ వార్షికోత్సవ ప్రత్యేక నివేదిక | 40-41

**ప్రధాన అణు ఇంధన శక్తిగా ఆవిర్భవిస్తున్న భారత్**
దేశంలో అణు ఇంధన రంగం ముఖచిత్రాన్ని మార్చి వేసే దిశగా గత 11 సంవత్సరాల్లో తీసుకున్న కీలక చర్యలు | 42-45

**భోలా పాశ్వాన్ శాస్త్రి: బిహార్ రాజకీయాల్లో మచ్చ లేని నాయకుడు**
రాష్ట్రానికి తొలి దళిత సిఎం జయంతి సందర్భంగా నివాళి | 48




### దేశ ప్రయోజనాల కోసం ప్రజల గొంతును వ్యక్తీకరించే మాధ్యమంగా సభలు

సెంట్రల్ అసెంబ్లీకి తొలి భారతీయ స్పీకర్‌గా విఠల్ భాయ్ పటేల్ ఎన్నికై 100 సంవత్సరాలు | 46-47


**Published & Printed By:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau Of Communication.
**Printed At:** Kaveri Print Process Pvt. Ltd. A-104, Sec-65, Noida-201301 U.P.
**Communication Address:** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi-110003.
**e-mail:** response-nis@pib.gov.in, **RNI No.:** DELTEL/2020/78829

# సంపాదకీయం...

## ప్రతీ ఒక్క భారతీయునికి అందుబాటులో చికిత్సా సదుపాయం

**నమస్కారం**,

ప్రముఖ కవి కాళిదాసు తన కుమార సంభవంలో – "**शरीरमाद्यं खलु धर्मसाधनम्।**" అని రాశాడు. మన విధులు, బాధ్యతలు నిర్వర్తించేందుకు తొలి సాధనం శరీరమే అన్నది దాని అర్థం. పౌరులందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే జాతి శక్తిమంతం, సమర్థవంతం కాగలుగుతుంది. ఈ ఆలోచనే దేశంలో నేడు ఆరోగ్య విప్లవానికి పునాది అయి నిలిచింది. దేశంలో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కల సాకారం అవుతోంది. ఈ విజన్ సాధనలో ఆయుష్మాన్ భారత్ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. నేడు దేశంలోని నిరుపేదలు కూడా ఉచిత చికిత్సా సదుపాయం ద్వారా లబ్ధి పొందుతున్నారు. గతంలో వైద్యచికిత్సా సంబంధిత వ్యయాల కారణంగా కోట్లాది కుటుంబాలు పేదరిక రేఖ దిగువకు జారుకునేవి. వైద్య అవసరాల కోసం భూములు, ఆస్తులు కూడా అమ్ముకోవలసివచ్చేది. కాని నేడు ఆయుష్మాన్ భారత్ పథకం పేద, మధ్య తరగతి ప్రజల్లో బలం నింపడమే కాదు, వారిలో సరికొత్త విశ్వాసాన్ని నింపింది.

ఆరోగ్య సంరక్షణ రంగానికి చెందిన మౌలిక వసతుల అభివృద్ధి, ఉన్నత శ్రేణి ఆరోగ్య సంరక్షణ వసతులు జిల్లాల స్థాయికి కూడా వ్యాపించడం; వైద్య కళాశాలలు, వైద్యవిద్యలో సీట్ల పెరుగుదల; అందుబాటులో వ్యాక్సినేషన్...అన్నింటినీ మించి నివారణీయ ఆరోగ్య సంరక్షణకు కల్పిస్తున్న ప్రాధాన్యత అన్నీ ఆరోగ్య సంరక్షణ రంగానికి కొత్త దిశను కల్పించడమే కాదు.. వికసిత్ భారత్‌లో అందరికీ ఆరోగ్య సంరక్షణకు పునాది ఏర్పరస్తున్నాయి. రాబోయే సెప్టెంబరు 23వ తేదీ నాటికి ఆయుష్మాన్ భారత్ యోజన కార్యక్రమం ఏడేళ్లు పూర్తి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో దేశంలో ఏర్పడిన ఆరోగ్య విప్లవం ఈ సంచికలో ముఖపత్ర కథనంగా మీ ముందుకు వస్తోంది.

వ్యక్తిత్వ విభాగంలో బిహార్ తొలి దళిత ముఖ్యమంత్రి భోలా పాశ్వాన్ శాస్త్రి గురించి చదవండి. ప్రభుత్వ ప్రధాన పథకం క్రూయిజ్ భారత్ మిషన్  ఏడాది వేడుక, కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో నిర్వహించిన పనులు, గత 15 రోజుల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాలు ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్‌గా తొలి భారతీయుడు విఠల్ భాయ్ పటేల్ ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఢిల్లీ అసెంబ్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంపై ప్రత్యేక వ్యాసం కూడా ఈ సంచికలో చదవండి. అణు ఇంధన రంగంలో ప్రధాన శక్తిగా మారాలన్న భారత్ లక్ష్యంపై ప్రత్యేక నివేదిక కూడా ఇందులో ఉంది. కవర్ పేజీ లోపలి భాగంలో మన్ కీ బాత్, వెనుక పేజీపై వంటనూనెల వినియోగం 10% తగ్గించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు ప్రచురించడం జరిగింది.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***



(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీష్‌తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకునేందుకు, అర్థం చేసుకునేందుకు చక్కని పత్రిక

ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకుని, అర్థం చేసుకోగల కచ్చితమైన సమాచారం న్యూ ఇండియా సమాచార్ పత్రిక అందిస్తుంది. ఈ పత్రికలోఅందించే గణాంకాలు, వాస్తవాలు అన్నీ కచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. నాదొక సలహా. పాఠకుల నుంచి మరిన్ని ఆలోచనలు, సలహాలు పత్రికలో ప్రచురించాలి.

**profgvramana@gmail.com**

### మంచి సమాచారం అందుకునేందుకు యువతకు ఎంతో సహాయకారి

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను. సామాజిక మాధ్యమాల శకంలో యువత కచ్చితమైన సమాచారం పొందేందుకు న్యూ ఇండియా సమాచార్ ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఈ పత్రిక ద్వారా మేము అభివృద్ధి పథంలో దేశం సరికొత్త యానం గురించి తెలుసుకోగలుగుతున్నాం. మీ పత్రిక ప్రతీ సంచిక కూడా మేం చేపట్టే చైతన్య ప్రచారానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది.

**yshrivastava2008@gmail.com**

### విద్యార్థులకు ఉపయోగకరం, నేను తప్పనిసరిగా పత్రిక చదువుతాను

మా గ్రామ పంచాయతీకి వచ్చే న్యూ ఇండియా సమాచార్ పత్రికలోని ప్రతీ వ్యాసాన్ని నేను తప్పకుండా చదువుతూ ఉంటాను. ఈ పత్రిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. ఈ పత్రిక ద్వారా జమ్ము, కశ్మీర్, లదాఖ్ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న పనుల గురించి నేను చదవగలుగుతున్నాను. రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దు అనంతరం అక్కడ రోడ్లు, ఇరిగేషన్, ఆరోగ్యం, విద్య, టూరిజం రంగాల్లో ఏర్పడుతున్న పురోగతి గురించిన సమాచారం నేను పొందగలుగుతున్నాను.

**prasadpagadala631@gmail.com**

### న్యూ ఇండియా సమాచార్‌కు కృతజ్ఞతలు

జ్ఞాన సముపార్జన, వ్యక్తిగత అభివృద్ధి కోసం చదవడం నా జీవితంలో ఒక భాగం. రోజ్‌గార్ సమాచార్ వంటి ప్రభుత్వ పత్రికలు, ప్రభుత్వ వార్తా పత్రికలు క్రమం తప్పకుండా చదవడాన్ని నేను ఇష్టపడతాను. న్యూ ఇండియా సమాచార్ పత్రిక ప్రభుత్వ పథకాలతో పాటుగా ఎన్నోఇతర అంశాలకు సంబంధించిన సమాచారం అందిస్తుంది. న్యూ ఇండియా సమాచార్‌లో ప్రచురించే సమాచారం సమగ్రంగా, సవివరంగా ఉంటుంది. న్యూ ఇండియా సమాచార్ పత్రికకు కృతజ్ఞతలు.

**maheshwarisocietyms@gmail.com**

### విద్యార్థులు, పెద్దలు, జ్ఞాన సముపార్జనలోని వారందరికీ ఉపయోగకరం

విద్యార్థులు, సమాజంలోని పెద్దలు, జ్ఞాన సముపార్జనకు కృషి చేసే వారందరికీ సమగ్రమైన, చక్కని సమాచారంతో కూడిన వ్యాసాలు అందిస్తూ న్యూ ఇండియా సమాచార్ ఎంతో చక్కని కృషి చేస్తోంది. ఇది జాతి కోసం చేస్తున్న చక్కని కృషి. ఒక విద్యార్థిగా నేను న్యూ ఇండియా సమాచార్ పత్రికను ఆరాధిస్తున్నాను.

**rahulsuthar2580@gmail.com**


**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నెం-1077, సూచన భవన్, CGO కాంప్లెక్స్, న్యూఢిల్లీ -110003**
**e-Mail: response-nis@pib.gov.in**



आकाशवाणी समाचार
Akashvani

*ప్రతి శనివారం-ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి 3:15 వరకు ఆల్ ఇండియా రేడియో FM గోల్డ్‌లో న్యూ ఇండియా సమాచార్ వినడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి.*

సంక్షేమ సమాచారం



**ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద నమోదు**

## 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల సృష్టి:
# ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు

కేంద్ర ప్రభుత్వ పనితీరులో వచ్చిన మార్పు కారణంగా ఎర్రకోట బురుజుల నుంచి వెలువడిన ప్రకటన కావచ్చు లేదా సార్వత్రిక బడ్జెట్ సమయంలో చేసిన ప్రకటన కావచ్చు అన్నీ ఆచరణీయం అవుతున్నాయి. యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద రిజిస్ట్రేషన్లు ప్రారంభిస్తున్నట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజుల నుంచి ఆగస్టు 15వ తేదీన ప్రకటన చేసిన మూడో రోజునే ఆగస్టు 18వ తేదీన ఈ పోర్టల్ కూడా ప్రారంభమయింది. ఈ పథకం కింద 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. ఇందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు కూడా అందిస్తుంది. అన్ని రంగాల్లోనూ ఉపాధి కల్పనను ప్రోత్సహించడం; ఉపాధి సామర్థ్యం, సామాజిక భద్రతను పెంచడం దీని లక్ష్యాలు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఉద్యోగార్థులకే కాకుండా ఉద్యోగాలు కల్పించే యాజమాన్యాలకు కూడా ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సాహకాలు అందిస్తుంది. 2025 ఆగస్టు ఒకటో తేదీ నుంచి 2027 జూలై 31 మధ్య కాలంలో కల్పించిన ఉద్యోగాలకు ఈ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉంటాయి. ఇందుకోసం రూపొందించిన



(https://pmvbry.epfindia.gov.in or https://pmvbry.labour.gov.in) పోర్టల్‌పై అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ పథకం కింద కొత్తగా ఉద్యోగం పొందిన వారిలో ఒక్కొక్కరికి రెండు వాయిదాల్లో రూ.15,000 ప్రోత్సాహకం అందిస్తారు. కొత్త ఉపాధి అవకాశం కల్పించినందుకు ఒక్కో కొత్త ఉద్యోగిపై యాజమాన్యానికి నెలకు రూ.3,000 వరకు ప్రోత్సాహకం అందచేస్తారు.

## ఒక కోటి దాటిన ఉపాధ్యాయులు ; తగ్గిన డ్రాపౌట్ రేటు

ఉపాధ్యాయుల సంఖ్య పెంచి, విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిని హేతుబద్ధీకరించడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు అనువైన వాతావరణం కల్పించడం కోసం చేపట్టిన కార్యక్రమం కింద 2024-25 విద్యా సంవత్సరంలో తొలిసారిగా ఉపాధ్యాయుల సంఖ్య ఒక కోటి దాటింది. 2022-23తో పోల్చితే ఉపాధ్యాయుల సంఖ్య 7% పెరిగింది. యుడిఐఎస్ఇ ప్లస్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిసారిగా ఒక విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల సంఖ్య కోటి దాటిందని విద్యా మంత్రిత్వ శాఖ ఒక నివేదికలో తెలిపింది. ఫలితంగా విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి ఫౌండేషన్ స్థాయిలో 10, ప్రిపరేటరీ స్థాయిలో 13, మిడిల్ స్థాయిలో 17, సెకండరీ స్థాయిలో 21కి చేరింది. నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) సిఫారసు చేసిన నిష్పత్తి 1:30 కన్నా ఇది చాలా మెరుగైన స్థాయి. అంతే కాదు...2022-23, 2023-24 సంవత్సరాలతో పోల్చితే ఎలిమెంటరీ, మిడిల్, సెకండరీ స్థాయిల్లో డ్రాపౌట్ల సంఖ్య 2024-25 విద్యా సంవత్సరంలో గణనీయంగా తగ్గింది. ఎలిమెంటరీ స్థాయిలో ఈ రేటు 3.7% నుంచి 2.3 శాతానికి దిగి వచ్చింది. అది మిడిల్ స్థాయిలో 5.2% నుంచి 3.5 శాతానికి, సెకండరీ స్థాయిలో 10.9% నుంచి 8.2 శాతానికి తగ్గింది.



# ఏడేళ్లలో రెట్టింపైన మహిళా ఉపాధి

మహిళా సాధికారతే కాదు...మహిళా ఆధారిత అభివృద్ధి వైఖరి కారణంగా గత 11 సంవత్సరాల కాలంలో మహిళలకు చెందిన ప్రతీ విభాగంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా 2047 నాటికి అన్ని రంగాల్లోనూ మహిళా భాగస్వామ్యం 70 శాతానికి చేర్చాలన్న లక్ష్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించారు. గత కొన్నేళ్లుగా చేసిన నిరంతర కృషి కారణంగా మహిళల్లో ఉపాధి రేటు రెట్టింపయింది. 2017-18 సంవత్సరంలో 22% ఉన్న మహిళా ఉపాధి రేటు 2023-24 నాటికి 40.3 శాతానికి చేరిందని కార్మిక మంత్రిత్వ శాఖ నిర్దిష్ట కాలపరిమితిలో నిర్వహించే కార్మిక శక్తి సర్వేలో తేలింది. ఏడేళ్ల కాలంలో ఇది రెట్టింపయిందని ఈ గణాంకాలు తెలుపుతున్నాయి. మహిళా సాధికారత గ్రామీణ ప్రాంతాల్లో 96 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 43 శాతానికి చేరింది. మహిళా పట్టభద్రుల ఉద్యోగ సామర్థ్యం 2013 సంవత్సరంలో 40% ఉండగా 2024 నాటికి 47.53 శాతానికి చేరింది. పోస్ట్ గ్రాడ్యుయేట్, ఆ పైబడిన విద్య గల మహిళల్లో ఉపాధి రేటు 2017-18 నాటికి 34.5% ఉండగా 2023-24 నాటికి 40 శాతానికి చేరింది. ఇది మాత్రమే కాదు...15 కేంద్ర మంత్రిత్వ శాఖల నిర్వహణలోని 70 కేంద్రీయ పథకాలు, 400 రాష్ట్ర స్థాయి పథకాల కింద మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామికుల సంఖ్యలో కూడా అత్యంత సానుకూల ఫలితాలు ఏర్పడ్డాయి. మహిళల్లో స్వయం-ఉపాధి రేటు 2017-18లో 51.9% ఉండగా 2023-24 నాటికి 67.4 శాతానికి చేరింది.



**పెరిగిన మహిళా ఉపాధి**

గ్రామీణ ప్రాంతాలు
**96%**

పట్టణ ప్రాంతాలు
**43%**

మహిళా పట్టభద్రుల ఉద్యోగార్హత 2013 సంవత్సరంలో 42% నుంచి 2024 నాటికి 47.53 శాతానికి చేరింది.

## ఇక పాఠశాలల్లోనే విద్యార్థుల ఆధార్‌లో సవరణలు



పోటీ పరీక్షలకు హాజరయ్యే వారు, ఉన్నత విద్యా కోర్సులకు దరఖాస్తు చేసుకునే వారి సౌకర్యం కోసం దేశంలో ఆధార్ కార్డుల జారీ యంత్రాంగం యునీక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఏఐ) ఒక ప్రధాన చొరవ తీసుకుంది. దేశంలో ఆధార్ బయోమెట్రిక్ పెండింగులో ఉన్న 5-15 సంవత్సరాల మధ్య వయస్కులైన బాలల సంఖ్య 17 కోట్లున్నట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పాఠశాల అక్షరాస్యతా శాఖ సహకారంతో యుఐడిఏఐ ఈ ప్రత్యేక చొరవకు శ్రీకారం చుట్టింది. ఆధార్‌ను నవీకరించుకునే విషయంలో పిల్లలు ఎదుర్కొంటున్న అవరోధాన్ని తొలగించడం లక్ష్యంగా యూనిఫైడ్ జిల్లా సమాచార వ్యవస్థ ఎడ్యుకేషన్ ప్లస్ (యుడిఐఎస్ఇ+) అప్లికేషన్ కింద బయోమెట్రిక్ స్టాటస్ అప్‌డేట్‌లను అందుబాటులోకి తెచ్చింది. కాలానుగుణంగా చేసి తీరవలసిన ఆధార్ నవీకరణ సదుపాయాన్ని ఈ వ్యవస్థ కోట్లాది మంది విద్యార్థులకు అందచేస్తుంది. దీని కింద పాఠశాలల్లో ప్రత్యేక బయోమెట్రిక్ నవీకరణ శిబిరాలు నిర్వహిస్తారు. ఈ విధంగా ఆధార్ కార్డులో బయోమెట్రిక్ నవీకరణ వల్ల వివిధ ప్రభుత్వ పథకాల కింద లబ్ధి పొందడానికి తమ గుర్తింపును అధీకృతం చేసుకోవడంలోను; పోటీ పరీక్షలు, నీట్, జేఈఈ, సియుఇటి వంటి విశ్వవిద్యాలయ పరీక్షలకు నమోదు కావడంలోను విద్యార్థులకు ఎలాంటి అవరోధాలు ఎదురు కావు.

## ఆది కర్మయోగి అభియాన్ కింద గిరిజన ప్రాంతాల పునరుజ్జీవం



భారత గిరిజన సామాజిక వర్గాలు దీర్ఘకాలంగా సమున్నతం, వైవిధ్యభరితమైన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ జాతీయ నాగరికతా వారసత్వానికి మౌన సంరక్షకులుగా ఉన్నాయి. గత 11 సంవత్సరాలుగా వీరి సంక్షేమానికి విధానాల్లో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నప్పటికీ ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాల్సిన గిరిజన ప్రాంతాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యసాధనకు చేస్తున్న కృషిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యమ స్ఫూర్తితో గిరిజన వర్గాల సాధికారతకు చర్యలు తీసుకుంటోంది. ఈ దిశలో ముందడుగేసిన కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆది కర్మయోగి అభియాన్‌ను ప్రారంభించింది. 20 లక్షల సుశిక్షితులైన, లక్ష్యసాధనపై గురి గల, ఉద్యమ స్ఫూర్తితో పని చేసే కార్యకర్తలను తయారుచేయడం ప్రపంచంలోనే అతి పెద్దదైన ఈ మౌలిక గిరిజన నాయకత్వ కార్యక్రమం లక్ష్యం. దీని కింద 30 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన గిరిజన జనాభా అధికంగా ఉన్న లక్షకు పైగా గ్రామాల్లో 10.5 కోట్ల మందికి పైగా గిరిజన పౌరులను నమోదు చేసుకుని అభ్యున్నతి పథంలో వారిని నడిపించేందుకు కృషి చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిలో మాస్టర్ ట్రెయినర్లను తయారుచేస్తారు. వారి కోసం రాష్ట్ర స్థాయిలో ప్రామాణికమైన లేబరేటరీలు నెలకొల్పుతారు. ఈ ట్రెయినర్లు గిరిజన సామాజిక వర్గాల ప్రజలకు శిక్షణ ఇవ్వడంతో పాటు పిఎం జన్‌మన్, ధాత్రి ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్, జాతీయ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన కార్యక్రమం వంటి పథకాల అమలుకు కృషి చేస్తారు. ఆయా ప్రాంతాల్లో వీటికి సంబంధించిన గణాంకాలు కూడా సేకరిస్తారు.

ఆపరేషన్ సిందూర్, అంతరిక్ష విజయాలపై చర్చ

# జాతి గర్వానికి, విజయోత్సవ వేడుకలకు వేదిక వర్షాకాల సమావేశం

***ఆపరేషన్ సిందూర్, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొలిసారిగా త్రివర్ణ పతాకను ఆవిష్కరించిన శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర విజయాల నేపథ్యంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జాతి విజయోత్సవంగా మారాయి. జూలై 21న ప్రారంభమై ఆగస్టు 21 తేదీ నాడు ముగిసిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈ రెండు విజయోత్సవాల ప్రతిధ్వనిగా నిలిచాయి. ఈ సమావేశాల సందర్భంగా 14 బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టగా 12 బిల్లులను ఆమోదించారు. 15 బిల్లులను రాజ్యసభ ఆమోదించింది. 15 బిల్లులు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందాయి.***



ప్రజాస్వామ్యంలో సమున్నత శిఖరంపై నిలిచిన పవిత్రమైన ఆలయం పార్లమెంటు. ప్రతీ ఏడాది పార్లమెంటు సమావేశాలు మూడు సార్లు (బడ్జెట్, వర్షాకాల, శీతాకాల) జరుగుతాయి. ఈ సారి సుమారు నెల రోజుల పాటు జరిగిన వర్షాకాల సమావేశాలు జాతి గర్వానికి, భారతదేశ సైనిక శక్తికి, దేశం అనుసరిస్తున్న నూతన రక్షణ విధానానికి, స్వయం-సమృద్ధికి ప్రతీకగా నిలిచాయి. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారతదేశం ప్రదర్శించిన ధైర్య సాహసాలు, బలానికి చిహ్నం అయిన ఆపరేషన్ సిందూర్ విజయం, స్వర్ణమయమైన భారతదేశ భవిష్యత్తును కనుల ముందు ఆవిష్కరిస్తూ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సురక్షితంగా భూమికి తిరిగి రావడం... రెండు అంశాలపై పార్లమెంటు ఉభయ సభల్లో ప్రత్యేక చర్చ జరిగింది. నవభారత విజయోత్సవ వేడుకలు పార్లమెంటు ఉభయ సభల్లోనూ జరిగాయి. భారతదేశ సైనిక శక్తి, సామర్థ్యాలను ప్రపంచం యావత్తు వీక్షించింది. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనిక దళాలు నూరు శాతం లక్ష్యాలను ఛేదించి కేవలం 22 నిముషాల వ్యవధిలో ఉగ్రవాదుల ప్రధాన స్థావరాన్ని నేలమట్టం చేశాయి. రక్షణ రంగంలో భారతదేశ స్వయం-సమృద్ధిని, సంపూర్ణంగా భారతీయతను నింపుకొన్న సరికొత్త సైన్య శక్తిని ప్రపంచం యావత్తు వీక్షించింది. లోక్‌సభలో జరిగిన ఈ ప్రత్యేక చర్చకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా సమాధానం చెబుతూ ''భారతదేశ విజయాన్నినేను స్వయంగా మీ ముందు ఆవిష్కరిస్తున్నాను'' అన్నారు.

దృఢ సంకల్పం ప్రతిధ్వనించేలా ఆయన పలికిన మాటలు 140 కోట్ల

మంది భావాలకు చిహ్నంగా నిలిచాయి. అంతే కాదు... అంతరిక్షంపై భారతదేశ సరికొత్త ఆకాంక్షలకు ప్రతినిధిగా శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర విజయవంతంగా ముగించుకుని భూమికి తిరిగి వచ్చిన సంఘటన కూడా పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది. శాస్త్ర–సాంకేతిక రంగాలు, ఇన్నోవేషన్ విభాగాల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతూ అంతరిక్ష యాత్రలో మనం సాధించిన ఈ విజయాన్ని దేశం యావత్తు ఒక వేడుకగా నిర్వహించుకుంది.

అయినప్పటికీ వర్షాకాల సమావేశాల్లో కొన్ని అంశాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ప్రతిష్టంభన ఏర్పడింది. ఫలితంగా పార్లమెంటు సమావేశాలకు 120 గంటలు కేటాయించినప్పటికీ లోక్‌సభలో 37 గంటల పాటు, రాజ్యసభలో 41 గంటల 15 నిముషాల పాటు మాత్రమే చర్చ జరిగింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొలి భారత వ్యోమగామి–2047 నాటికి వికసిత్ భారత్ సాధనలో అంతరిక్ష కార్యక్రమం పాత్ర అనే అంశంపై ఆగస్టు 18వ తేదీన ప్రత్యేక చర్చ ప్రారంభమైనప్పటికీ నిరంతర అంతరాయాల కారణంగా ఆ చర్చ అసంపూర్తిగానే ఉండిపోయింది. సభలో నెలకొన్న ప్రతిష్టంభనపై పార్లమెంటు సమావేశాల ముగింపు రోజున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర ఆగ్రహం ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో తమ ప్రతినిధులపై ప్రజలు ఎన్నో అంచనాలు పెట్టుకుంటారన్నారు. ఈ అంచనాలకు దీటుగా సభ్యులు వ్యవహరించాలని; ప్రజా సమస్యలు, అంశాలతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా ప్రతిపాదించే కీలక బిల్లులపై లోతైన, అర్థవంతమైన చర్చలకు తమ కాలాన్ని వినియోగించాలని ఆయన సూచించారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిస్సందేహంగా ఆపరేషన్ సిందూర్, అంతరిక్ష రంగంలో మనం సాధించిన భారీ విజయంపై వేడుకలకు చిహ్నంగా నిలిచాయి. దేశాభివృద్ధికి, పౌరుల సాధికారతకు బలం చేకూర్చడం లక్ష్యంగా అనేక బిల్లులను ఈ సమావేశాల్లో ప్రతిపాదించగా కొన్నింటిని ఆమోదించారు. మరి కొన్నింటిని పార్లమెంటరీ కమిటీలకు నివేదించారు. మరి కొన్ని అంశాలపై అంతరాయాలు ఏర్పడ్డాయి. అందుకే లోక్‌సభ స్పీకర్ సభాధ్యక్ష హోదాలో సందేశం ఇస్తూ – ప్రజాస్వామ్యంలో సమ్మతి, అసమ్మతి రెండూ సహజమే. కాని సభ సంఘటితంగా నిలిచి గౌరవ, మర్యాదలతో పని చేయాలని జాతి ఆశిస్తుంది. దేశానికి చెందిన అత్యున్నత ప్రజాస్వామిక సంస్థ తన పౌరులకు ఎలాంటి సందేశం ఇస్తోందన్న విషయంలో రాజకీయ పార్టీలు, ఎంపిలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి అన్నారు. ●

## అంతరాయాలున్నప్పటికీ వినిపించిన విధానాలు, విజయాల ప్రతిధ్వని

**18వ లోక్‌సభ ఐదో సెషన్**

**'ఆపరేషన్ సిందూర్', భారత అంతరిక్ష కార్యక్రమ విజయంపై సభలో ప్రత్యేక చర్చ జరిగింది.**

- రాజ్యసభ మొత్తం 15 బిల్లులను ఆమోదించగా... పార్లమెంటు ఉభయ సభలు 15 బిల్లులను ఆమోదించాయి.
- లోక్‌సభలో 14 ప్రభుత్వ బిల్లులను ప్రవేశపెట్టగా 12 బిల్లులు ఆమోదం పొందాయి.
- కేటాయించిన మొత్తం సమయం 120 గంటలు కాగా 37 గంటల పాటు మాత్రమే సమావేశాలు జరిగాయి.
- లోక్‌సభ అజెండాలో 419 ప్రశ్నలున్నప్పటికీ అంతరాయాల కారణంగా 55 ప్రత్యేకంగా గుర్తించిన ప్రశ్నలకు మాత్రమే మౌఖికంగా జవాబులు ఇవ్వడం సాధ్యమయింది.

### లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏమన్నారంటే...

చర్చిద్దాం- శత్రువు భయంతో వణికిపోయేంతగా
మరింత లోతుగా చర్చిద్దాం,
ఒకే ఒక్క అంశంపై గురి పెడదాం -
ఎవరెన్ని ప్రశ్నలు వేసినా సిందూర్ గౌరవం, మన సైన్యం శౌర్యం చెక్కు చెదరకుండా స్థిరంగా నిలుస్తాయి.
భారతమాతపై ఎవరు దాడి చేసినా ప్రతీకారం ఎంతో భయంకరంగా ఉంటుంది.
శత్రువు ఎక్కడ దాక్కున్నా మనం మాత్రం భారత్ కోసమే జీవించాలి.

### లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా ఏమన్నారంటే...

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత తొలి వ్యోమగామి అడుగు పెట్టడం, 2047 నాటికి వికసిత్ భారత్ స్థాపనలో అంతరిక్ష కార్యక్రమం పాత్రపై మనం నేడు సభలో చర్చిస్తున్నాం. ఈ చారిత్రక సందర్భాన ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను ఈ సభ హృదయపూర్వకంగా అభినందిస్తోంది. అంతరిక్షానికి ఆయన ప్రయాణం, విజయవంతంగా భూమికి తిరిగి రావడం కేవలం ఒక సంఘటన కాదు...140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమైన క్షణం, స్ఫూర్తి. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా సాధించిన ఈ విజయం యువతకు అత్యంత స్ఫూర్తిదాయకం. నేడు భారత అంతరిక్ష కార్యక్రమం శాస్త్రీయ ఆధిపత్యం, ప్రత్యేకత, విశ్వసనీయత సాధించడం ద్వారా మొత్తం ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు సాధించింది.



కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

# వీధి వ్యాపారుల కలలకు శక్తి 2030 వరకు పిఎం స్వనిధి

***కొవిడ్-19 ప్రపంచవ్యాప్తంగా సవాలు విసిరిన సమయంలో 1 కోటి మంది వీధి వ్యాపారులకు పిఎం స్వనిధి పథకం జీవనాధారంగా నిలిచింది. స్వయం-ఉపాధికి కొత్త దిశ చూపించింది. ఆ పథకం అందించిన ప్రోత్సాహక, సానుకూల ఫలితాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వం ఈ విప్లవాత్మక పథకాన్ని మరింత నూతనంగా తీర్చి దిద్ది, 2030 మార్చి వరకు పొడిగించింది. సమాజంలో ప్రతీ ఒక్క వర్గం సంక్షేమానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని ఈ పథకం వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించడమే కాదు...వారి ఆత్మ-విశ్వాసాన్ని ఇనుమడింపచేయడంలో ఒక విశిష్టమైన అడుగు కూడా అయింది. దీనితో పాటు కేంద్ర కేబినెట్ ఇంకా ఎన్నో ఇతర ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.***

**నిర్ణయం: పిఎం వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి (పిఎం స్వనిధి) పథకం సరికొత్తగా తీర్చిదిద్ది 2030 మార్చి 31 వరకు పొడిగింపు.**

**ప్రభావం:** ఈ పథకం మొత్తం వ్యయం రూ.7,332 కోట్లు. సరికొత్తగా తీర్చిదిద్దిన ఈ పథకం 50 లక్షల మంది కొత్త లబ్ధిదారులతో సహా మొత్తం 1.15 కోట్ల మందికి లబ్ధి చేకూరుస్తుందని అంచనా. ఇది వీధి వ్యాపారుల జీవితాలకు సహాయకారి అవుతుంది.

- ఈ పథకం వీధి వ్యాపారులను డిజిటల్‌గా సాధికారం చేయడంతో పాటు సామాజికంగా రక్షణ కల్పించి, వాణిజ్యపరంగా స్వయం-సమృద్ధం చేస్తుంది.
- సరికొత్తగా తీర్చి దిద్దిన ఈ పథకం కింద తొలి వాయిదాలో అందించే మొత్తం రూ.10,000 నుంచి రూ.15,000 అయింది. రెండో వాయిదా మొత్తం రూ.20,000 నుంచి రూ.25,000కు పెంచారు. మూడో వాయిదా మొత్తం గతంలో వలె రూ.50,000గా యథాతథంగా ఉంది
- 2025 జూలై 30 నాటికి 68 లక్షల మంది పైగా వీధి వ్యాపారులకు రూ.13,797 కోట్ల మొత్తంలో రుణాలందించారు. 96 లక్షలు పైబడిన రుణాలపై రూ.13,797 కోట్ల విలువ గల రుణాలు బట్వాడా చేశారు.
- డిజిటల్‌గా క్రియాశీలంగా ఉన్న 47 లక్షల మంది లబ్ధిదారులు రూ.6.09 లక్షల కోట్ల విలువ గల 557 కోట్ల డిజిటల్ లావాదేవీలు నిర్వహించారు. క్యాష్‌బాక్ ద్వారా వారు రూ.241 కోట్లు పొందారు.
- స్వనిధి సే సమృద్ధి పథకం కింద 3,564 పట్టణ స్థానిక సంస్థలకు చెందిన 46 లక్షల మంది లబ్ధిదారుల ప్రొఫైళ్లు సిద్ధం చేశారు.



**నిర్ణయం: కర్ణాటక, తెలంగాణ, బిహార్‌లకు ప్రయోజనం చేకూర్చే 3 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు; గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి చెందిన మారుమూల ప్రాంతాలను అనుసంధానం చేసే కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి ఆమోదం**

**ప్రభావం:** ఈరూ.12,328 కోట్ల వ్యయంతో రైల్వే శాఖకు చెందిన నాలుగు ప్రాజెక్టులను ఆమోదించారు. ఆ ప్రాజెక్టులు.

1. దేశాల్పర్-హాజీపీర్-లునా. వయూర్-లఖ్‌పత్ కొత్త లైను
2. సికింద్రాబాద్ (సనత్‌నగర్)-వాడి
3. భాగల్పూర్-జమాల్పూర్ మూడో లైను
4. ఫర్కేటింగ్-న్యూ టిన్‌సుకియా లైన్ డబ్లింగ్

- ప్రయాణికులు, వస్తువుల సత్వర రవాణా ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం. ఈ చర్య వల్ల కనెక్టివిటీ ఏర్పడడంతో పాటు ప్రయాణ సౌకర్యం పెరుగుతుంది. లాజిస్టిక్ వ్యయాలు తగ్గుతాయి.
- ఈ నిర్ణయం వల్ల ఆయిల్ దిగుమతుల ఆధారనీయత, కర్బన్ వ్యర్థాలు తగ్గుతాయి.
- ఈ ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో 2.51 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుంది.
- గుజరాత్, కర్ణాటక, తెలంగాణ, బిహార్, అస్సాం రాష్ట్రాల్లోని 13 జిల్లాలను కవర్ చేస్తూ అమలుపరిచే ఈ నాలుగు ప్రాజెక్టుల వల్ల ప్రస్తుత రైల్వే నెట్‌వర్క్‌కు అదనంగా 565 కిలోమీటర్ల నెట్‌వర్క్ జోడవుతుంది.

**నిర్ణయం: రూ.8,307.74 కోట్ల వ్యయంతో ఒడిశాలో హైబ్రిడ్ యాన్యువిటీ మోడ్‌లో (హెచ్‌ఏఎం) 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ కేపిటల్ రీజన్ రింగ్‌రోడ్డు (భువనేశ్వర్ బైపాస్ రోడ్డు, 110.875 కిలోమీటర్లు) నిర్మాణానికి అనుమతి.**

**ప్రభావం:** కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుంచి భారీ వాణిజ్య వాహనాల ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఈ ప్రాజెక్టు ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు విశేషమైన ప్రయోజనం కలిగిస్తుంది..

- ఈ ప్రాజెక్టు సరకు రవాణా సామర్థ్యాన్ని పెంచి లాజిస్టిక్ వ్యయాలను తగ్గించడంతో పాటు ప్రాంతీయ సామాజిక-ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. ఈ బైపాస్ ప్రాజెక్టు పూర్తయితే ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.
- రాష్ట్రంలోని ప్రధాన యాత్రా స్థలాలు, ఆర్థిక కేంద్రాల మధ్య కనెక్టివిటీ శక్తిమంతం అవుతుంది. వాణిజ్య, పారిశ్రామికాభివృద్ధికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయి.

**నిర్ణయం: కామన్వెల్త్ క్రీడోత్సవాలు 2030కి బిడ్ దాఖలు చేసేందుకు అనుమతి**

**ప్రభావం:** కామన్వెల్త్ క్రీడలతో ప్రాంతీయ వ్యాపారాలు లాభం పొందుతాయి. ఆదాయం పెరుగుతుంది. ఇది ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు లక్షలాది మంది యువ భారత అథ్లెట్లలో స్ఫూర్తిని నింపుతుంది.

- ప్రపంచ శ్రేణి క్రీడా మౌలిక వసతులతో అహ్మదాబాద్‌ను ఆతిథ్య నగరంగా ప్రతిపాదించారు.
- కామన్వెల్త్ క్రీడల్లో 72 దేశాలు పాల్గొంటాయని అంచనా.
- ఈ క్రీడోత్సవాలతో భారతదేశ పర్యాటకం అభివృద్ధి చెంది, పెట్టుబడులు వస్తాయి. ప్రపంచ క్రీడల ఆతిథ్య సామర్థ్యం పెరుగుతుంది ●

**నిర్ణయం: రాజస్థాన్‌లోని కోట-బుందిలో రూ.1,507 కోట్ల అంచనా వ్యయంతో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు అనుమతి**

**ప్రభావం:** పారిశ్రామిక, విద్యా రంగాలు రెండింటికీ ప్రముఖ కేంద్రం అయిన కోట ప్రాంతంలో ఆధునిక విమానాశ్రయం ఏర్పాటు చేయాలన్న డిమాండు చాలా కాలం నుంచి ఉంది.

- ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిన్న విమానాశ్రయాన్ని ఆధునికీకరించారు. ఇప్పుడు కొత్త విమానాశ్రయం కూడా నిర్మిస్తున్నారు.
- ఈ ప్రాంతంలో పెరగనున్న ట్రాఫిక్ వృద్ధిని తట్టుకునేందుకు దోహదపడే కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టు ఇది. రెండేళ్లలో ఇది పూర్తవుతుంది.
- ఈ ప్రాజెక్టులో భాగంగా 20 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో టెర్మినల్ భవనం నిర్మిస్తారు. రద్దీ వేళల్లో గంటకు వెయ్యి మంది ప్రయాణికుల రాకపోకలను నిర్వహించగలుగుతుంది. దీని ప్రయాణికుల రవాణా సామర్థ్యం ఏడాదికి 20 లక్షలు.

కేబినెట్ నిర్ణయాలపై పత్రికా సమావేశం వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

ఆయుష్మాన్ భారత్‌కు 7 సంవత్సరాలు

# ఆరోగ్య భారత్

## వికసిత భారత్ దృక్కోణం బలోపేతం



**వికసిత భారత్-2047 సంకల్పంలో ఆరోగ్య భారత్ ఓ కీలకాంశం. దేశం... భావితరం ఆరోగ్యం దిశగా అన్నిరకాల ఆరోగ్య సేవలనూ ప్రజానీకానికి అత్యంత చేరువ చేయడం ఎంతో ముఖ్యం. దేశ ప్రజలకు ఆధునిక ఆస్పత్రులు అందుబాటులోకి వచ్చి, ఆధునిక చికిత్స లభిస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారు. వారి శక్తిసామర్థ్యాలు సరైన దిశలో ఉపయోగపడి, ఉత్పాదకత కూడా ఇనుమడిస్తుంది. ఈ దృక్కోణం వల్లనే గత 11 సంవత్సరాల్లో ఆరోగ్య రంగానికి ఇటువంటి ఆధునిక వ్యవస్థలెన్నో సమకూరాయి. ఇప్పుడు నిరుపేదల ఆకాంక్షలు నెరవేరుతున్నాయి. ఎందుకంటే- సార్వజనీనతే నవ భారత ఆరోగ్య సంస్కరణలకు పునాది. ఆరోగ్య రంగంలో విప్లవం నేడు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశం నుంచి ఆరోగ్యకర దేశంగా.. ఆరోగ్యకర దేశం నుంచి సామరస్య భారత్‌దాకా- సామరస్య దేశం నుంచి శక్తిమంతమైన భారత్ వరకూ... బలమైన భారత్ నుంచి సుసంపన్న భారత్ దాకా.. అత్యంత శక్తిమంతమైన ఈ పయనంలో అమృత కాల కీలక అధ్యాయం రూపొందింది...**

**‘మీ ఆరోగ్యమే మా సంకల్పం’ నినాదంతో 2018 సెప్టెంబరు 23న ప్రపంచంలోనే అత్యంత భారీ ఆరోగ్య పథకం- ‘ఆయుష్మాన్ భారత్’ ప్రారంభం కాగా, ఇప్పుడు 7 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది. ఈ సందర్భంగా ఆరోగ్య రంగంలో కేంద్ర ప్రభుత్వ కృషి వికసిత భారత్‌కు బలమైన సారథిగా మారిన తీరును తెలుసుకుందాం...**



national health authority
₹5 लाख का
मुफ़्त उपचार
नाम/NAME
ADITI YADAV
जन्म वर्ष/YOB: 2014
ABHA Number : 91-2505-0481-8775
लिंग/GENDER: FEMALE



ఆయుష్మాన్ భారత్...

# ప్రజారోగ్య రక్షణ కవచం

*అందరికీ ఆరోగ్యం లక్ష్యంగా ఆయుష్మాన్ భారత్– ప్రధానమంత్రి జనారోగ్య యోజన (ఏబీ-పీఎంజేఏవై) రూపంలో ప్రపంచంలోనే అత్యంత భారీ ప్రజారోగ్య శ్రేయో పథకాన్ని భారత్ ప్రారంభించింది. దేశవ్యాప్తంగా నేడు 60 కోట్ల మందికి ఏటా ₹5 లక్షల దాకా ఉచిత చికిత్స సదుపాయం కల్పిస్తున్న ఈ పథకం కేవలం ఓ కార్యక్రమానికి పరిమితం కాదు. ఇది నవ భారతదేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తూ ప్రపంచానికి బలమైన సందేశమిస్తోంది. తీవ్ర అనారోగ్యానికి చికిత్స ఖర్చుతో సర్వస్వం కోల్పోయే దుస్థితి తప్పిన ప్రజానీకం ఇకపై బలం పుంజుకుని ముందడుగు వేస్తారు. జార్ఖండ్‌లోని రాంచీ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2018 సెప్టెంబరు 23న ప్రారంభించిన ఈ ఆరోగ్య బీమా పథకం పేదలు, అణగారిన వర్గాల నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు భరోసా ఇస్తోంది...*

## ఢిల్లీలో ₹5 లక్షల మేర అదనపు లబ్ధి




దేశంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేస్తున్న 35వ ప్రభుత్వంగా జాబితాలో చేరిన ఢిల్లీ, 2025 ఏప్రిల్ నుంచి దీనికి శ్రీకారం చుట్టింది.

ఢిల్లీలో లబ్ధిదారులు

**6.54** లక్షల కుటుంబాలు

**30** లక్షల సభ్యులు



వృద్ధ పౌరులు **06** లక్షలు

- కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ₹5 లక్షలకు అదనంగా మరో ₹5 లక్షల మేర రక్షణ ఇచ్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది..

## జమ్మూకాశ్మీర్‌లోనూ ఆయుష్మాన్ భారత్ అమలు

దేశంలో ఒక్క జమ్మూకాశ్మీర్‌లో మాత్రమే 100 శాతం జనాభాకు 'ఆయుష్మాన్ భారత్' ప్రయోజనం లభిస్తోంది. ప్రధానమంత్రి మోదీ 2020 డిసెంబరులో ఇక్కడ ఈ పథకాన్ని ప్రారంభించారు. తొలుత 6 లక్షల కుటుంబాలకు ఇది పరిమితం కాగా, ఇప్పుడు మొత్తం 21 లక్షల కుటుంబాలకు ప్రయోజనం సమకూరింది.

## ఒడిషాలో మహిళా సభ్యులున్న కుటుంబాలకు అదనంగా ₹5 లక్షల అదనపు బీమా




దేశంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేస్తున్న 34వ రాష్ట్రం ఒడిషా

- రాష్ట్రంలో ఈ పథకాన్ని 'గోపబంధు జనారోగ్య యోజన'తో సంయుక్తంగా అమలు చేస్తున్నారు.

- దీనికింద ఏటా ప్రతి కుటుంబానికి ₹5 లక్షల బీమా రక్షణతోపాటు మహిళా సభ్యులున్న కుటుంబాలకు మరో ₹5 లక్షల బీమా అదనంగా లభిస్తుంది.

***పం**దొమ్మిదేళ్ల పార్థ సవాలియాను చిన్నప్పటి నుంచీ ఎడతెగని దగ్గు పీడిస్తోంది. ఇంజినీర్ కావాలన్న అతని కలను ఈ వ్యాధి చిదిమేసింది. ఒక సందర్భంలో అహ్మదాబాద్‌లోని ఒక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినపుడు పరీక్షలు నిర్వహించిన తర్వాత ముక్కుదూలం ఎముక (సెప్టమ్) వంకరగా ఉన్నట్లు తేలింది. దీనికి చికిత్స (సెప్టోప్లాస్టీ) చేయాలంటే ₹15,000 కావాలి. అంత ఖర్చు భరించలేమంటూ అతని తండ్రి 'ఆయుష్మాన్ భారత్ యోజన' కింద సహాయం అర్థించగా, ఆ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించింది. దీనివల్ల ఆ కుటుంబానికి ఒక నెల సంపాదన మిగలడమేగాక పార్థ కొన్ని వారాల్లోనే కోలుకుని తన చదువు*



**దేశంలోని నిరుపేదలు ఇప్పుడు చికిత్స కోసం భారీగా ఖర్చు చేయనక్కర్లేదు. ఆయుష్మాన్ భారత్ వారి అవసరాన్ని తీర్చడమేగాక కుటుంబాలకు జీవితకాలపు మనశ్శాంతి, ఆరోగ్య భద్రతకు హామీ ఇస్తోంది.**

ఆయుష్మాన్ భారత్
## ప్రధానమంత్రి జనారోగ్య యోజన ముఖ్యాంశాలు



आयुष्मान कार्ड/AYUSHMAN CARD

₹5 లక్షల విలువైన ఉచిత చికిత్స

**41.91+** కోట్లకుపైగా ఆయుష్మాన్ కార్డులు జారీ

పురుషులు **21.21+** కోట్లకుపైగా

మహిళలు **20.65+** కోట్లకుపైగా

2025 సెప్టెంబరు 1 వరకు..

**9.42+** కోట్లకుపైగా ఈ పథకం కింద ఆస్పత్రులలో చికిత్స కోసం చేరారు.

**4.29+** కోట్లకుపైగా

**4.16+** కోట్లకుపైగా

**32,912** జాబితాలోగల ఆస్పత్రుల సంఖ్య

**17,666** ప్రభుత్వ రంగంలో

**15,246** ప్రైవేటు రంగంలో

- ఆయుష్మాన్ భారత్ పథకం ఆర్థికంగా వెనుకబడిన 40 శాతం (సామాజిక-ఆర్థిక కులగణన-2011 ప్రకారం) జనాభాను ₹5 లక్షల దాకా వార్షిక ఆరోగ్య బీమా రక్షణతో ఆదుకుంటోంది.
- రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు సొంత వనరుల ద్వారా సేకరించిన సమాచారం ప్రాతిపదికన లబ్ధిదారుల సంఖ్యను పెంచి, తమ నిధులతో ప్రయోజనం కల్పిస్తున్నాయి.
- దేశవ్యాప్తంగా 9.42 కోట్ల మందికిపైగా అనారోగ్య పీడితులు ఆస్పత్రులలో చేరి, ₹1.25 లక్షల కోట్లకుపైగా విలువైన వివిధ రకాల చికిత్స పొందారు.
- అనేక ఆస్పత్రులలో 27 ప్రత్యేక కేటగిరీల కింద 1,960కుపైగా చికిత్స విధానాల ద్వారా ఈ పథకం ప్రయోజనాలు లభిస్తున్నాయి.

### ఆయుష్మాన్ కార్డు సృష్టి... అర్హత పరిశీలన సరళం

మీరు ఈ పథకం లబ్ధిదారులైన పక్షంలో సమీపంలోని 'యూటీఐఐటీఎస్ఎల్' కేంద్రానికి వెళ్లి, ఆయుష్మాన్ కార్డును సులువుగా పొందవచ్చు. అదే కేంద్రంలో ఈ పథకం కింద మీ అర్హత సమాచారాన్ని కూడా పరిశీలించుకోవచ్చు.

**14555** నంబరుకు కాల్ చేయడం ద్వారా కూడా లబ్ధిదారులలో మీ పేరున్నదీ.. లేనిదీ తెలుసుకోవచ్చు.

**1800110770** నంబరుకు మిస్డ్ కాల్ ద్వారా 70 ఏళ్లు దాటిన వృద్ధ పౌరులకు 'ఆయుష్మాన్ వయఃవందన కార్డు' పొందడంపై సమాచారం లభిస్తుంది.

Pradhan Mantri Jan Arogya Yojana
Ayushman Bharat
PM-JAY

***కొనసాగించాడు. బీహార్ వాస్తవ్యుడు జ్ఞానేంద్ర కుమార్ గుప్తా అనుభవమిది- "ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ప్రయోజనం పొందిన లక్షలాది మందిలో నేనూ ఒకణ్ని. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న నేను బీహార్‌లోని పాట్నాలో అత్యుత్తమ చికిత్స పొందాను. దేశంలో నా లాంటి పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలెందరో ఈ పథకంతో ఎనలేని ప్రయోజనం పొందుతున్నారు. ఎటువంటి ఖర్చు లేకుండా చికిత్స లభించే ఈ పథకం ఎంతో ప్రభావశీలమేగాక అత్యంత ప్రయోజనకరం"*** అని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మూత్రపిండ వ్యాధికి చికిత్స తర్వాత కోలుకున్న జ్ఞానేంద్ర కుమార్ హృదయపూర్వక

### ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఇంటిముంగిటే ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం పెద్ద సంఖ్యలో 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్'లను ఏర్పాటు చేస్తోంది. తదనుగుణంగా 2025 జూలై 15 నాటికి 1,78,154 కేంద్రాలు ప్రారంభమయ్యాయి. మరోవైపు ప్రాథమిక ఆరోగ్య, ఉప-ఆరోగ్య కేంద్రాల ద్వారా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను ప్రభుత్వం బలోపేతం చేస్తోంది. వీటి ద్వారా మొత్తం 12 రకాల వ్యాధులకు చికిత్స లభిస్తోంది. అంతేగాక సాంక్రమిక, అసాంక్రమిక వ్యాధి పీడితులతోపాటు పునరుత్పత్తి-శిశు ఆరోగ్య సేవలు కూడా ఈ కేంద్రాల్లో లభిస్తాయి.

# ...లేకపోతే బీమా రక్షణలేని కుటుంబం సొంతంగా ఖర్చు పెట్టాల్సి వచ్చేది




దేశంలోని గ్రామీణ కుటుంబాల్లో 85.9 శాతం, పట్టణ కుటుంబాల్లో 82 శాతానికి ఆరోగ్య బీమా రక్షణ లేదని 'నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్' (ఎన్ఎస్ఎస్ఓ) 71వ అధ్యయనం తేల్చింది. ఈ సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం- దేశ జనాభాలో 17 శాతానికిపైగా తమ ఇంటి బడ్జెట్‌లో కనీసం 10 శాతాన్ని ఆరోగ్య సేవల కోసం వెచ్చిస్తున్నారు. మోయలేని ఈ భారం ఫలితంగా అనేక కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. గ్రామీణ భారతంలో 24 శాతానికిపైగా, పట్టణ ప్రాంతాల్లో 18 శాతం వరకూ ఆరోగ్య సంరక్షణ అవసరాల కోసం ఏదో ఒకవిధమైన రుణభారం మోయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద జనాభాలో దాదాపు 60 కోట్ల మందికి ఆరోగ్య బీమా రక్షణ లభిస్తోంది. తద్వారా ఆ కుటుంబాలు ఆరోగ్య సంరక్షణ వ్యయభారం నుంచి ఊరట పొందాయి.

కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖలో వెలిబుచ్చిన అభిప్రాయమిది. దేశంలో ఓ దశాబ్దం కిందట ఆరోగ్య వ్యయ భారంతో చితికిపోయి, దారిద్ర్యరేఖ దిగువకు జారిపోయే లక్షలాది ప్రజలకు ఈ పరిణామాత్మక పథకంతో ఉపశమనం లభించింది. ముఖ్యంగా ₹5 లక్షల విలువైన ఉచిత చికిత్సను అందించే ఈ విప్లవాత్మక పథకం ఇప్పుడు దేశంలో 60 కోట్ల మందికిపైగా పేద, మధ్యతరగతి వర్గాలతోపాటు వృద్ధులకు ఒక వరంగా మారింది. దేశంలో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణపై చర్చ లోగడ కేవలం నినాదాలకు మాత్రమే పరిమితమైంది. అయితే,



**ఆయుష్మాన్ భారత్... అందరి జీవితాలకూ రక్షణ కవచం.**

**మహిళలు, వృద్ధులు, బాలలకు ఆత్మీయ, విశ్వసనీయ ఆరోగ్య భద్రతనిస్తోంది. తద్వారా ఆరోగ్య వ్యయభారంపై ప్రతి కుటుంబం... అన్ని వయోవర్గాల వారు నిశ్చింతగా ఉండగలరు.**

కేంద్ర ప్రభుత్వం తొలిసారి ₹5 లక్షల విలువైన ఉచిత చికిత్సతో ప్రపంచంలోనే అత్యంత భారీ ఆరోగ్య సంరక్షణ సదుపాయాన్ని ప్రజలకు సమకూర్చింది. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందిన జ్ఞానేంద్ర కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖతో, పౌరులకు తానెంతో చేరువయ్యాననే భావన ఆయనలో కలిగింది. బీహార్‌లోని పాట్నా నివాసి జ్ఞానేంద్ర లేఖపై స్పందిస్తూ– "మీ ఆరోగ్యం మెరుగుపడిందని తెలిసి నేనెంతో సంతోషిస్తున్నాను" అంటూ ప్రధానమంత్రి లేఖ రాశారు. దేశ పౌరుల సంక్షేమంపై ఆయన ఆలోచనల్లో ఎంత అవగాహన ఉన్నదో ఆ లేఖ స్పష్టం చేసింది. అలాగే "ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా కిడ్నీ వ్యాధి నయం కావడంపై మీ లేఖలో ఇచ్చిన సమాచారంతో నా హృదయానికి అపార సంతృప్తినిచ్చింది" అని ప్రధాని పేర్కొన్నారు. "మీ సాహసోపేత నిర్ణయాలు, వ్యక్తిత్వంతో ఈ దేశం ప్రజలకు లభించే మార్గదర్శకత్వం, ఊరట దీర్ఘకాలం కొనసాగుతాయి" అని జ్ఞానేంద్ర తన లేఖలో ప్రధానమంత్రిని ప్రశంసించారు. దీనిపై తన మనోభావనను దాచుకోలేని ప్రధాని దానికి అక్షర రూపమిస్తూ– "అనేక కుటుంబాలు పైసాపైసాగా కూడబెట్టుకున్న సొమ్ము అనారోగ్యానికి చికిత్స ఖర్చుతో తుడిచిపెట్టుకుపోవడం మనం ఇన్నేళ్లూ చూశాం. ఈ భయంతో ప్రజలు అనేక సందర్భాల్లో చికిత్సకు వెనుకాడుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ దుస్థితి నుంచి ప్రతి పౌరుణ్నీ కాపాడేందుకే 'ఆయుష్మాన్ భారత్ యోజన' కృషి చేస్తుంది. సరైన చికిత్సతో ఒక వ్యక్తి జీవితంలో మళ్లీ ఆశలు చిగురించి, సరికొత్త దిశలో పయనించగలరని ఈ పథకం నిరూపించింది" అని పేర్కొన్నారు.

ఆరోగ్యవంతుడైన వ్యక్తి తన కుటుంబానికి ఎన్నడూ భారం కాబోడు. అంతేగాక, దేశ ప్రగతి ప్రయాణంలో తనవంతుగా చురుకైన పాత్ర పోషిస్తాడు. ఈ వాస్తవికతను విధానాలు–పథకాలతో జోడిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య రంగంలో 11 ఏళ్ల కిందటే కొత్త విప్లవానికి శ్రీకారం చుట్టింది. దీనివల్ల నేడు దేశంలో ప్రతి పేదకూ మెరుగైన ఆరోగ్య సంరక్షణనిచ్చే కార్యక్రమం వేగంగా అమలవుతోంది. మరోవైపు వైద్య విద్యలో ప్రభుత్వం కీలక సంస్కరణలు తెచ్చింది. దీనికి అనుగుణంగా విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చాయి. ఆయుష్మాన్ భారత్ యోజన కింద ప్రతి గ్రామానికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు లభిస్తున్నాయి. జనౌషధి యోజన ద్వారా పేద–మధ్యతరగతి ప్రజలకు ఖరీదైన మందులు చౌకధరతో దొరుకుతున్నాయి. గర్భిణులు, బాలలకు టీకాల కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతను ఒక డిజిటల్ వేదిక నిర్వర్తిస్తోంది. కోట్లాది ప్రజలకు ప్రత్యేక డిజిటల్ ఆరోగ్య గుర్తింపు అందుబాటులో ఉంది. దూరవైద్య విధానంతో ఇవాళ ప్రతి ఒక్కరికీ ఒక్క ఫోన్ కాల్ ద్వారా వైద్యుడిని సంప్రదించే అవకాశం ఉంది. ప్రభుత్వ చొరవ ఫలితంగా అన్ని పథకాల అమలులో ప్రోత్సాహకర పురోగమనం స్పష్టంగా కనిపిస్తోంది.

> **"దేశంలో ఆరోగ్య రంగాన్ని పరిణామాత్మకంగా రూపుదిద్దే లక్ష్యంతో జాతీయ స్థాయిలో కొత్త జాతీయ ఆరోగ్య విధానం రూపకల్పనకు మేం అనేక విధాలుగా కృషి చేశాం. స్వచ్ఛ భారత్ అభియాన్ నుంచి ఆయుష్మాన్ భారత్ వరకూ... ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ దాకా ప్రతి ఒక్కటీ ఈ కృషిలో భాగమే**
>
> **నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**





# ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు మెరుగుపడితే సానుకూల ఫలితాలు సాధ్యం

### వైద్య విద్య పరిధిలో మార్పు




* 19 విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేట్ స్థాయి విద్యాభ్యాసం ప్రారంభం.

**13,86,157**

మంది అలోపతి డాక్టర్లు పేరు నమోదు చేసుకున్నట్లు జాతీయ వైద్యవిద్య కమిషన్ వెల్లడి

**811** మంది ప్రజలకు ఒక డాక్టర్ వంతున వైద్య సేవలు లభ్యం

**157**

వైద్య కళాశాలలకు జిల్లా/రెఫరల్ ఆస్పత్రులుగా ఉన్నతీకరించే ప్రతిపాదనకు ఆమోదం. దీంతో ప్రస్తుతం 131 కళాశాల ప్రాంగణాల్లో పనులు ప్రారంభం.

**75**

ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ఆరోగ్య సంరక్షణ పథకం కింద సూపర్ స్పెషాలిటీ భవనాల నిర్మాణానికి ఆమోదం... వీటిలో 71 ఇప్పటికే పూర్తయ్యాయి.

### ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెరిగి... ప్రజల డబ్బు ఆదా అయింది

దేశవ్యాప్తంగా గడచిన దశాబ్దంలో ఆరోగ్య కార్యకలాపాలకు ప్రభుత్వ నిధుల కేటాయింపులో పరిణామాత్మక మార్పు వచ్చింది. సంక్షేమ పథకాలపై ప్రభుత్వ వ్యయం పెరగడంతో సామాన్యులకు చికిత్స వ్యయభారం తగ్గింది. ఈ మేరకు 2013-14 నుంచి 2021-22 మధ్య పరిస్థితులు మారాయి. అంటే... 2013-14లో ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం వాటా 28.6 శాతం కాగా, సామాన్యుల వాటా 64.2 శాతంగా ఉండేది. అయితే, 2021-22 నాటికి ప్రభుత్వ వ్యయం 48 శాతానికి పెరిగితే, సాధారణ ప్రజానీకం వాటా 39.4 శాతానికి దిగివచ్చింది.

- ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జనారోగ్య యోజన ఫలితంగా ప్రజల సొంత ఖర్చు తగ్గినందువల్ల వారికి ₹1.25 లక్షల కోట్లకుపైగా ఆదా అవుతుందని 2024-25 ఆర్థిక సర్వే వెల్లడించింది.



మొత్తం ఆరోగ్య వ్యయంతో పోలిస్తే వ్యక్తిగత ఖర్చులో గణనీయ శాతం తగ్గింది. అదే సమయంలో ప్రభుత్వం వైపు నుంచి ఆరోగ్యరంగ వ్యయం గణనీయంగా పెరిగింది. దేశంలో ఇప్పటిదాకా సుమారు 2 లక్షల ఆరోగ్య కేంద్రాలు నిర్మించగా, సమితుల స్థాయిలో మంచి ఆసుపత్రులు, ఆధునిక లేబొరేటరీల నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చాక 6-7 దశాబ్దాలపాటు సాధ్యంకాని ప్రగతి కేవలం గత 11 సంవత్సరాల్లో సాధ్యమైంది. దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో కొత్త 'అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థలు' (ఎయిమ్స్), వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయి. ఆస్పత్రుల సంఖ్య పెరుగుదలకు సమాన వేగంతో వైద్య విద్యలో సీట్లు కూడా పెరుగుతున్నాయి. తద్వారా డాక్టర్ కావాలనే ఒక పేద విద్యార్థి కల సులభంగా నెరవేరగలదు. మధ్య తరగతి కుటుంబంలోని విద్యార్థి వైద్య విద్య కోసం విదేశాలకు వెళ్లనక్కర్లేదు. వైద్య విద్యలో సీట్ల పెంపు కొనసాగుతున్న నేపథ్యంలో 11 ఏళ్లనుంచీ ఎంబీబీఎస్, ఎండీ కోర్సుల సీట్లు లక్షకు మించి పెరిగాయి.

వాస్తవానికి, దేశంలో ఒకనాడు ఆరోగ్య సంరక్షణ సౌలభ్యం ఒక ప్రత్యేక హక్కుగా ఉన్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ప్రజారోగ్య

### ప్రసూతి-శిశు మరణాల్లో తగ్గుదల




ఐక్యరాజ్య సమితి అంతర-సంస్థల బృందం (యూఎన్-ఎంఎంఈఐజీ) ప్రసూతి మరణాలపై ఇచ్చిన అంచనా నివేదిక ప్రకారం... 1990-2023 మధ్య భారత్‌లో ప్రసూతి మరణాలు 86 శాతం తగ్గాయి.

ప్రసూతి మరణాల శాతం (ప్రతి లక్ష జననాలకు)




### ఆరోగ్య రంగంపై ఖర్చులో స్థిరంగా పెరిగిన జీడీపీ వాటా




### ప్రభుత్వ సాధారణ వ్యయంలో ఆరోగ్యంపై ఖర్చు వాటా పెరుగుదల




(*గమనిక- గణాంకాలన్నీ శాతాల్లో)




**శిశు మరణాల శాతం**
(ప్రతి 1,000 సజీవ జననాలకు)

- దేశంలో 1990-2023 మధ్య శిశు మరణాలు 71 శాతం తగ్గితే, అంతర్జాతీయంగా ఈ తగ్గుదల 58 శాతం మాత్రమే.

**నవజాత శిశు మరణాల శాతం**
(ప్రతి 1,000 సజీవ జననాలకు)




**5 ఏళ్ల లోపుగల బాలల మరణాల శాతం**
(ప్రతి 1,000 సజీవ జననాలకు)




(*శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ గణాంక నివేదిక 2021 ప్రకారం)

రంగ పునాదిని పునర్నిర్వచించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సౌకర్యాల లభ్యతపై భరోసా ఇచ్చారు. దేశంలో 2014కు ముందు ఆరోగ్య రంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడిచినా అందరికీ ఆరోగ్య రక్షణ కాగితాలకే పరిమితమైంది. కానీ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'ఆయుష్మాన్ భారత్' పథకంతో దాన్ని సాకారం చేసింది. ఆరోగ్య బడ్జెట్‌ను 85 శాతం పెంచి, దేశం నలుమూలలకూ వనరులు విస్తరించేలా చేసింది. ప్రధానమంత్రిగా 2014లో మోదీ బాధ్యతలు చేపట్టేనాటికి పేదలకు ఆరోగ్య సంరక్షణ మోయలేని భారంగా ఉండేది. కుటుంబంలో ఇతర అవసరాలు-వైద్య వ్యయం మధ్య ఏదో ఒకదాన్ని ఎంచుకునే దుస్థితి ఉండేది. ఈ పరిస్థితి నేడు వేగంగా మారిపోతూ, ఆరోగ్యంపై సొంత ఖర్చు కూడా గణనీయంగా తగ్గిపోయింది.

### నేడు ప్రతి ఇంటి ముంగిట చౌకగా విశ్వసనీయ ఆరోగ్య సేవలు

దేశంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ గడచిన 11 సంవత్సరాల్లో పూర్తిగా రూపాంతరం చెందింది.11 సంవత్సరాల్లో పూర్తిగా రూపాంతరం చెందింది. ప్రభుత్వం 2018లో ఆయుష్మాన్ భారత్



11 సంవత్సరాల చారిత్రాత్మక కార్యక్రమాలు

# భారత్‌లో ఆరోగ్య విప్లవానికి పునాది

## జాతీయ ఆరోగ్య విధానం-2017

కేంద్ర మంత్రిమండలి 2017 మార్చి 15న కొత్త జాతీయ ఆరోగ్య విధానానికి ఆమోద ముద్ర వేసింది. దేశంలో అందరికీ సమానంగా, చౌకగా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌలభ్యంపై భరోసా ద్వారా సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కల్పించడమే దీని లక్ష్యం.

**అమృత్ ఫార్మసీ**

## తీవ్ర వ్యాధి పీడితుల కోసం సగం ధరకే మందులు.. పరికరాలు

దేశంలో తీవ్ర వ్యాధులతో బాధపడేవారికి ఉపశమనం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ప్రభుత్వ ఆస్పత్రులలో 'అమృత్ ఫార్మసీ' (మందుల దుకాణం) ప్రారంభించింది. వీటిలో మందులు, శరీరంలో అమర్చే పరికరాలు (ఇంప్లాంట్లు), సర్జికల్ డిస్పోజబుల్స్-పరికరాలను మార్కెట్ ధరతో పోలిస్తే 50 శాతం తగ్గింపుతో అందుబాటులో ఉంచింది. కేన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధుల మందులు కూడా చౌక ధరతో లభిస్తాయి.

ఇప్పటిదాకా **6** కోట్ల మందికిపైగా పౌరులకు ప్రయోజనం







**ప్రధానమంత్రి జనౌషధి కేంద్రం**

## చౌక ధరతో నాణ్యమైన మందులు

సామాన్యుల కోసం ఖరీదైన మందులను 50 నుంచి 90 శాతం దాకా చౌకధరతో అందించడం లక్ష్యంగా 'ప్రధానమంత్రి ఔషధి పరియోజన'ను ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది జూన్ 30 దాకా దేశవ్యాప్తంగా దాదాపు 17,000 జనౌషధి కేంద్రాలు ప్రారంభం కాగా, 2027 మార్చి నాటికి వీటిని 25 వేలకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యనిర్దేశం చేసుకుంది

**ప్రయోజనం**



**2,110** రకాల మందులు, 315 రకాల సర్జికల్ పరికరాలు చౌకధరతో లభిస్తాయి.

**₹38,000** కోట్ల దాకా గత 11 ఏళ్లలో సామాన్యులకు ఆదా అయినట్లు అంచనా.

## మోకాలి కీలు మార్పిడి సులభతరం...

మోకాలి కీళ్ల మార్పిడిలో వాడే కృత్రిమ కీళ్ల ధరను ప్రభుత్వం 2017 ఆగస్టులో నిర్ణయించింది. ఈ మేరకు సాధారణంగా ఉపయోగించే కోబాల్ట్ క్రోమియం మోకీళ్ల గరిష్ఠ ధరను 65 శాతం తగ్గింపుతో ₹54,720గా నిర్ణయించింది. అలాగే టైటానియం-ఆక్సిడైజ్డ్ జిర్కోనియం వంటి ప్రత్యేక లోహాలతో రూపొందించిన కీళ్ల గరిష్ఠ ధరను 69 శాతం తగ్గింపుతో ₹76,600గా ప్రకటించింది.



## గుండెజబ్బు పీడితులకు ఉపశమనం

కేంద్ర ప్రభుత్వం 2017 ఫిబ్రవరిలో బేర్ మెటల్ (సాధారణ) స్టెంట్ ధరను ₹7,260గా, ఔషధ సహిత (డ్రగ్-ఎలూటింగ్), శరీరంలో కలిసిపోయే (బయో డిగ్రేడబుల్) స్టెంట్ల ధరను ₹29,600గా నిర్ణయించింది. దీంతో గుండెజబ్బు పీడితులకు భారీ ఊరట లభించింది. అప్పటి మార్కెట్ ధరలతో పోలిస్తే ఇది దాదాపు 85 శాతం తక్కువ.

*ఏ దేశంలోనైనా బలమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలు పౌరుల సంక్షేమంతోపాటు ఆర్థిక వృద్ధికి, సామాజిక స్థిరత్వానికీ దోహదం చేస్తాయి. ఈ దృక్పథంతోనే గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను రూపొందించి, అమలు చేసింది. తద్వారా భారత ఆరోగ్య రంగంలో సరికొత్త విప్లవానికి పునాది వేసింది...*

**మాతృసంబంధ ఆరోగ్య పథకాలు**

### మనుగడకు... బలమైన భవితకు పునాది

భారత ప్రజారోగ్య రంగాన్ని మాతృ మరణాల సమస్య చాలాకాలం నుంచీ వేధిస్తోంది. దీన్ని పరిష్కరించడం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేసింది. ఇందులో భాగంగా 'జననీ-శిశు సురక్ష' కార్యక్రమం కింద ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత ప్రసవం, నవజాత శిశువుల సంరక్షణకు ఊతమిచ్చింది. దీంతో 2014-15 నుంచి 16.60 కోట్ల మందికిపైగా లబ్ధిదారులకు సేవలందాయి. మరోవైపు ఈ పథకం కింద షరతు సహిత నగదు బదిలీ ద్వారా ఆస్పత్రులలో ప్రసవాలను ప్రోత్సహించింది. తద్వారా 2025 మార్చి నాటికి 11.07 కోట్ల మందికిపైగా మహిళలకు ప్రయోజనం లభించింది. ఇక 'సురక్షిత్ మాతృత్వ ఆశన్' (సుమన్) కింద గర్భిణులకు గౌరవప్రద, నాణ్యమైన సంరక్షణను బలోపేతం చేసింది. దీనికింద 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా 90,015 ఆస్పత్రులను 'సుమన్' ఆరోగ్య కేంద్రాలుగా ప్రభుత్వం ప్రకటించింది.



**ప్రధానమంత్రి మాతృ వందన యోజన: తొలి ప్రసవానికి ₹5,000, రెండోసారి ఆడ శిశువుకు జన్మనిస్తే ₹6,000 వంతున నగదు బదిలీ**

### పీఎం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల కార్యక్రమం

కోవిడ్-19 మహమ్మారి నేర్పిన పాఠాలతో ప్రధానమంత్రి మోదీ 2021 అక్టోబరు 25న ప్రాథమిక ఆరోగ్య మౌలిక సదుపాయాల రూపాంతరీకరణ దిశగా దేశంలోనే అతిపెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ మౌలిక సదుపాయాల కార్యక్రమం" (పీఎం-ఏబీహెచ్ఐఎం) పేరిట ₹64,180 కోట్లతో ఈ పరిణామాత్మక పథకం ప్రారంభమైంది. దీనికింద 2025-26 నాటికి బలమైన ప్రాథమిక-ద్వితీయ-తృతీయ స్థాయి ఆరోగ్య వ్యవస్థల రూపకల్పనపై లక్ష్య నిర్దేశం చేసుకుంది. తద్వారా అంటువ్యాధులు, ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులు-విపత్తులను వర్తమానంలోనేగాక భవిష్యత్తులోనూ సమర్థంగా ఎదుర్కొనగలిగే వీలుంటుంది.

### ఆస్పత్రులలో కేన్సర్ సంప్రదింపు కేంద్రాలు

భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) అధ్యయనం ప్రకారం- దేశంలో కేన్సర్ పీడితుల సంఖ్య 2020తో పోలిస్తే 2025 చివరికల్లా 13 శాతం పెరుగుతుందని అంచనా. అందుకే 2025-26లో దేశవ్యాప్తంగా 200 కేన్సర్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు రాబోయే మూడేళ్లలో జిల్లా ఆస్పత్రులన్నిటా కేన్సర్ సంప్రదింపు (డే కేర్) కేంద్రాలను ప్రారంభించాలని యోచిస్తోంది. మరోవైపు రోగులకు చౌకధరతో మందులు అందుబాటులో ఉంచుతూ 36 ప్రాణరక్షక ఔషధాలను ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి పూర్తిగా మినహాయించింది.

పథకాన్ని ప్రారంభించడంతో పేద కుటుంబాలకు చికిత్స వ్యయభారం తప్పింది. ఈ పథకం ఇప్పుడు దాదాపు 41 కోట్ల మందికి ప్రయోజనం చేకూరుస్తోంది. బీమా, వ్యాధి నివారణ, డిజిటల్ సాంకేతికతల ప్రాధాన్యాన్ని ఇది స్పష్టం చేస్తోంది. నిరుపేదలకు చౌకగా, సులభంగా చికిత్స పొందే వెసులుబాటు లభించింది. ఆదినుంచీ రెండు కీలక సమస్యల పరిష్కారంపై ఆయుష్మాన్ భారత్ పథకం ప్రధానంగా దృష్టి సారించింది. గ్రామాల్లో మంచి ఆరోగ్య సంరక్షణ లోపం, పేద కుటుంబాలకు చికిత్స ఖర్చు భారం కావడం అన్నవే ఈ రెండు కీలక సమస్యలు. వీటివల్ల 2018కి ముందు గ్రామీణులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. వీటన్నిటికీ తగిన పరిష్కారం చూపుతూ ప్రభుత్వం 'ప్రధానమంత్రి జనారోగ్య యోజన' (పీఎం-జేఏవై)ను ప్రారంభించింది. దీనికింద ప్రతి కుటుంబం ఏటా ₹5 లక్షల విలువైన ఉచిత చికిత్స పొందగలుగుతుంది. తద్వారా కేవలం 7 సంవత్సరాల్లో ఆయుష్మాన్ కార్డులు పొందినవారి సంఖ్య 41 కోట్లు దాటింది. ఇది కేవలం గుర్తింపు కార్డుకు పరిమితం కాదు... పేదలకు జీవిత బీమా వంటిది.

### చికిత్స కోసం పౌరుల సొంత వ్యయం తగ్గింది

ప్రజలకు చికిత్స వ్యయభారం తప్పడమే ఆరోగ్య రంగంలో ప్రభుత్వం సాధించిన ఈ అతిపెద్ద విజయాలకు ప్రధాన కారణం. ఈ పథకం ప్రారంభం కాకముందు... అంటే- 2014నాటికి చికిత్స వ్యయంలో 62 శాతం దాకా ప్రజలు భరించాల్సి వచ్చేది. ఆ తర్వాత నాలుగేళ్లకు 2018లో ఆయుష్మాన్ పథకం మొదలు కావడంతో ఇప్పుడది 38 శాతానికి తగ్గింది. ప్రధానమంత్రి జనారోగ్య యోజన వల్ల దేశ ప్రజలకు ₹1.25 లక్షల కోట్లకుపైగా ఆదా అయింది. మరోవైపు జనౌషధి కేంద్రాల నుంచి చౌక ధరకు మందుల లభ్యతతో మరో ₹38,000 కోట్లకుపైగా మిగిలింది. వీటన్నిటికీ తోడు "ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్" పథకం కింద సుమారు 2 లక్షల శ్రేయో

కేంద్రాలు ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా గ్రామాలు, మారుమూల పల్లెల్లో ప్రజలకు ప్రధానంగా- అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేరువయ్యాయి. ఈ కేంద్రాల్లో ఇప్పటిదాకా 200 కోట్లకుపైగా రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వ్యాధుల ముందస్తు గుర్తింపు వల్ల ఖరీదైన చికిత్స అవసరం తగ్గుతుంది. మరోవైపు 2021 అక్టోబరులో ప్రారంభించిన "పీఎం-ఏబీహెచ్ఐఎం" కింద ₹64,000 కోట్లకుపైగా వ్యయంతో దేశంలోని ఆస్పత్రులన్నీ మెరుగుపడ్డాయి. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో ప్రాణాపాయ స్థితిలోగల రోగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు సహా పర్యవేక్షణ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

### ఆరోగ్య సమస్యల నుంచి ప్రతి వృద్ధుడికీ ఉపశమనం

దేశంలో వృద్ధుల సంఖ్య నిలకడగా పెరుగుతోంది. ఈ మేరకు 2026లో 17 కోట్లకు.. 2036లో 23 కోట్లకు.. 2050 కల్లా 35 కోట్ల స్థాయికి చేరుతుందని ఒక అధ్యయనం పేర్కొంటోంది. అంటే- మొత్తం జనాభాలో వృద్ధులు 20 శాతానికిపైగా ఉంటారు. కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్య, పెన్షన్, స్వయం ఉపాధి, స్వావలంబన సంబంధిత ప్రభావశీల పథకాలే వారి సంఖ్య నిరంతరం పెరగడానికి ప్రధాన కారణం. వారి ఆయుఃప్రమాణం పెరగడంతోపాటు సురక్షిత, గౌరవప్రద, సృజనాత్మక జీవనం గడపాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. అందుకే, 2024 ఆఖరులో ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఒక విప్లవాత్మక ముందడుగు పడింది. ఆ మేరకు 70 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసున్న వృద్ధ పౌరులు తమ ఆదాయం లేదా నేపథ్యంతో నిమిత్తం లేకుండా ఈ పథకంలో లబ్ధిదారులయ్యారు. ఈ విధంగా సుమారు 6 కోట్ల మందికి చికిత్స సదుపాయం లభిస్తోంది. ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యే ఈ వయసులో వాటినుంచి బయటపడే వివేచనాత్మక కృషిగా ఇది రూపొందింది. తద్వారా వారు నేడు పెద్ద ఆస్పత్రుల్లోనూ ఉచిత చికిత్స పొందగలుగుతారు. తదనుగుణంగా 2025 జనవరి నాటికి ఈ పథకంలో చేరిన 40 లక్షల మందికిపైగా వృద్ధులు ఇక ఆరోగ్య సమస్యలపై ఆందోళన పడే అవసరం లేదు.

### ఈ పథకం మహిళలకు ఒక వరం

ఆయుష్మాన్ భారత్ పథకానికి మహిళలు, తొలిఅంచె ఆరోగ్య సేవల సిబ్బందితోపాటు లబ్ధిదారులే ప్రధాన బలం. ఆయుష్మాన్ కార్డు దారులలో దాదాపు 49 శాతం మహిళలు కాగా, ఆస్పత్రులలో చేరే రోగులలోనూ వారు 48 శాతంగా ఉన్నారు. అటుపైన 2024 ఫిబ్రవరిలో 37 లక్షల మంది 'ఆశా', అంగన్వాడీల కార్యకర్తలు-సహాయకులను ప్రభుత్వం ఈ పథకం కిందకు చేర్చి, ఇందులో వారి కీలక పాత్రకు గుర్తింపునిచ్చింది. ఈ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా దేశవ్యాప్తంగా ప్రాథమిక



### ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్

**80.47** కోట్లకుపైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాల (ఏబీహెచ్ఏ) సృష్టి

**71.44** కోట్ల ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డులు వివిధ ఆరోగ్య పోర్టళ్లలో జోడింపు

**4.21** లక్షలకుపైగా ధ్రువీకృత ఆరోగ్య సేవా కేంద్రాల నమోదు

**6.93** లక్షలకుపైగా ధ్రువీకృత ఆరోగ్య సేవా నిపుణుల నమోదు

(గమనిక: 2025 సెప్టెంబరు 1 వరకూ సమాచారం)

### దూరవైద్య సేవ... ఈ-సంజీవని

**ఇప్పుడు ఇంటి ముంగిటే సేవలు**

కోవిడ్ మహమ్మారి ఫలితంగా 2020లో స్వల్ప ఆరోగ్య సమస్య వచ్చినా వైద్యుల వద్దకు వెళ్లగల పరిస్థితి ఉండేది కాదు. ఆ సమయంలో ఉచిత, దూరవైద్య సంప్రదింపుల కోసం ప్రభుత్వం 'ఈ-సంజీవని' రూపంలో ఒక వేదికను ఏర్పాటు చేసింది.

**36+** కోట్లకుపైగా ప్రజలు దీనిద్వారా లబ్ధిపొందారు.

**130** మంది ప్రత్యేక వైద్య నిపుణులు ఈ వేదిక ద్వారా అందుబాటులో ఉంటారు.

**2,32,291** ఆరోగ్య సంరక్షణ సేవా ప్రదాతలు ఇప్పటిదాకా ఈ వేదికతో అనుసంధానమయ్యారు.

డిజిటల్ ఆరోగ్య కార్యక్రమం

# ఆరోగ్య సేవలలో సౌకర్యాల కొత్త అధ్యాయం



*భౌగోళికత పరంగా సమస్యలతోపాటు 140 కోట్ల జనాభాగల భారత్ వంటి దేశంలో చిట్టచివరి అంచెలోని వ్యక్తికీ ఆరోగ్య సేవల ప్రదానం ఒక పెను సవాలే. అందుకే సేవలకు సాంకేతికతను జోడించడం ద్వారా సామాన్యులకు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో 2020లో ప్రభుత్వం జాతీయ డిజిటల్ ఆరోగ్య కార్యక్రమం (ఎన్డీహెచ్ఎం) ప్రారంభించింది. ఇది ప్రయోగాత్మక స్థాయిలో విజయవంతం అయ్యాక 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్' (ఏబీడీఎం)గా అమలు చేస్తున్నారు. దీనికింద, ప్రతి భారతీయ పౌరుడికీ ఆరోగ్య ఖాతా (ఏబీహెచ్ఏ) కింద విశిష్ట సంఖ్యతో కార్డు జారీ చేస్తారు. వారు సంప్రదించే వైద్యులు, తీసుకున్న చికిత్స, వాడిన మందులు, రోగనిర్ధారణ పరీక్షల వివరాలన్నీ ఈ ఖాతా కింద ఎప్పటికప్పుడు నమోదవుతాయి. రోగి ఏదైనా కొత్త ప్రదేశానికి మారినా లేదా కొత్త వైద్యుడిని కలిసినా 'ఏబీహెచ్ఏ' సంఖ్యను తెలియజేయాలి. ఈ సంఖ్య ఆధారంగా పోర్టబుల్ సేవ ద్వారా అతని ఆరోగ్య సమాచారం మొత్తం వైద్యులకు అందుబాటులోకి వస్తుంది.*

*అంతేకాకుండా- నమోదిత ఆరోగ్య సంరక్షణ నిపుణుల సమగ్ర సమాచార నిధి కోసం 'హెల్త్కేర్ ప్రొఫెషనల్స్ రిజిస్ట్రీ' ఏర్పాటైంది. అలాగే, దేశంలోని ఆస్పత్రుల డిజిటల్ సమాచార భాండాగారం కోసం 'హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ' రూపొందింది. వీటితోపాటు డిజిటల్ పద్ధతిలో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందించే సార్వత్రిక నెట్వర్క్ కిందగల ఆస్పత్రులు, వైద్యులు, ప్రయోగశాలల కోసం 'ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇంటర్ఫేస్ ప్లాట్ఫామ్' కూడా ప్రారంభమైంది.*



### గమనించాల్సిన అంశాలు

**'ఏబీహెచ్ఏ కార్డు' సృష్టి ఇలా...**

అధికారిక వెబ్సైట్ https://abha.abdm.gov.in/abha/v3/ను సందర్శించి, మీ కార్డును మీరే కింది విధంగా సృష్టించుకోవచ్చు.

- వెబ్సైట్లో ప్రవేశించాక **'క్రియేట్ ఏబీహెచ్ఏ నంబర్'** పై క్లిక్ చేయాలి... తర్వాత ఆధార్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఎంపికపై క్లిక్ చేయాలి.
- వీటిలో దేన్ని ఎంపిక చేసుకున్నా, ఆ తర్వాత మీ వివరాలను పూరించాలి. ఉదాహరణకు: ఆధార్ నంబరు నమోదు చేయాలి. ఆ తర్వాత మొబైల్లో 'ఓటీపీ' వస్తుంది. దాన్ని వెబ్సైట్లో నమోదు చేయండి.
- మీ ఈ-మెయిల్ చిరునామా కూడా నమోదు చేయండి.
- అటుపైన వెబ్సైట్ పేజీలోని తదుపరి ఎంపికపై క్లిక్ చేసి 'ప్రొసీడ్'ను ఎంచుకుంటే 'ఏబీహెచ్ఏ' కార్డు సిద్ధమవుతుంది.

### యూ-విన్

టీకాలు వేయడంలో సామర్థ్యం, జవాబుదారీతనం మరింత పెంచే దిశగా ప్రభుత్వం సార్వత్రిక రోగనిరోధక టీకాల కార్యక్రమం (యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్-యూఐపీ) కింద డిజిటల్ వేదిక 'యూ-విన్' (U-WIN) ను ప్రారంభించింది. ఇది గర్భిణులకు, బాలలకు (0-16 సంవత్సరాలు) టీకాలిచ్చే ప్రక్రియను పర్యవేక్షించడంతోపాటు క్రమబద్ధీకరిస్తుంది.

**10.48 కోట్ల** మంది 2025 మే నెల నాటికి ఈ పోర్టల్ ద్వారా లబ్ధిదారులుగా నమోదయ్యారు.



**93.91** లక్షల ప్రసవాలు

**1.88** కోట్ల టీకా కార్యక్రమాలు

**41.73** కోట్ల టీకా డోసులు నమోదు

ఆరోగ్య సేవలను ఈ పథకం బలోపేతం చేసింది. ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి ఢిల్లీని కూడా చేర్చడం దేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో మరో కీలక విజయం. లోగడ కొన్ని రాజకీయ కారణాల వల్ల దేశ రాజధాని ప్రజలకు ఈ పథకం ప్రయోజనాలు దూరమయ్యాయి. దీంతో ఖరీదైన ప్రైవేట్ రంగ చికిత్సపై వారు ఆధారపడాల్సి వచ్చింది. అయితే, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఢిల్లీకి వర్తింపజేసింది. తద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు ఇకపై ఉచిత, నాణ్యమైన చికిత్స లభిస్తుంది.

### సామాజిక సమస్యల ముఖచిత్రాన్ని మార్చేసిన పథకాలు

ఆరోగ్యకరమైన మనసుకు ఆరోగ్యకర ఆలోచన ఒక అవసరం. అనారోగ్యకర లేదా అక్షర జ్ఞానంలేని సమాజం వికసిత భారత్ పయనానికి అతిపెద్ద అవరోధం కావచ్చు. ప్రస్తుత 21వ శతాబ్దపు భారత్లో కలలను నెరవేర్చుకునే సామర్థ్యం వ్యక్తి-కుటుంబం స్థాయి నుంచే మొదలవుతుంది. ప్రజానీకం విద్యా గంధానికి దూరమైనా, ఆరోగ్యంగా లేకపోయినా ఆ ఇంట్లో మాత్రమే కాదు... దేశంలోనూ సంతోషం ఉండదు. అందుకే, ఆరోగ్య సంబంధిత వివిధ సామాజిక సమస్యలను పలు పథకాలతో పరిష్కరించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తేగలిగింది. ప్రతి ఒక్కరికీ సొంత పక్కా ఇల్లు అవసరం.. ఇందుకోసం గృహ నిర్మాణ పథకం ఉంది. అలాగే, ఇంటింటికీ విద్యుత్తు సహా ప్రతి వంటింట్లో ఉచిత వంటగ్యాస్ 'ఉజ్వల' పథకం ద్వారా వాస్తవరూపు దాల్చాయి. స్వచ్ఛభారత్ మిషన్ కింద 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మితమయ్యాయి. జల్ జీవన్ మిషన్ ద్వారా సుమారు 16 కోట్ల గ్రామీణ కుటుంబాలకు సురక్షిత తాగునీరు సరఫరా

కోవిడ్ సవాలు

# ఇదీ దేశం పోరాడిన తీరు



*కోవిడ్-19 మహమ్మారి 2020లో యావద్దేశాన్ని అతలాకుతలం చేసినప్పటికీ భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను ఎదుర్కొనే నైపుణ్య వృద్ధికీ తోడ్పడింది. ఇది దేశవ్యాప్తంగా విజృంభించినపుడు దీనిపై పోరాటంలో భాగంగా యావత్ ప్రపంచంతోపాటు భారత్ కూడా ఆరోగ్య మౌలిక సదుపాయాలలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో స్వదేశీ వ్యాక్సిన్ రూపొందించడమే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ప్రపంచ అగ్రగామిగా ఆవిర్భవించింది...*

**అతిపెద్ద విజయం**

**దేశవ్యాప్తంగా**

**220.67+**

**కోట్లకుపైగా టీకా మోతాదులు విజయవంతంగా పూర్తయ్యాయి.**

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 2021 సెప్టెంబరు 17న ఒకేరోజు 2.50 కోట్లకుపైగా టీకాలు ఇవ్వడం ఓ కొత్త రికార్డు.
- అటుపైన 'వసుధైవ కుటుంబకం' (ప్రపంచమంతా ఒకే కుటుంబం), 'ఒకే భూమి-ఒకే ఆరోగ్యం' తారకమంత్రంగా 'వ్యాక్సిన్ మైత్రి' కార్యక్రమం కింద 30 కోట్ల టీకాలను ప్రపంచంలోని అనేక దేశాలకు భారత్ సరఫరా చేసింది

**మౌలిక సదుపాయాలలో చారిత్రక ప్రగతి**

**ప్రయోగశాలలు**

| | |
|---|---|
| 14 | 3,400 |
| మార్చి, 2020 | ప్రస్తుతం |

**ఐసీయూ పడకలు**

| | |
|---|---|
| 2,168 | 1.45 లక్షలు |
| మార్చి, 2020 | నవంబరు, 2023 |

**ఆక్సిజన్ పడకలు**

| | |
|---|---|
| 50,583 | 5.5 లక్షలు |
| మార్చి, 2020 | నవంబరు, 2023 |

**పీపీఈ కిట్ల తయారీ సామర్థ్యం | మార్చి, 2020 0 ప్రస్తుతం రోజుకు 4.5 లక్షలు**

- దేశంలో 1,500కుపైగా 'పీఎస్ఏ' ఆక్సిజన్ ప్లాంట్ల నిర్మాణం. వీటిని 'పీఎం కేర్స్' సహా వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థల తోడ్పాటుతో ఏర్పాటు చేశారు.
- దేశంలోని వివిధ ప్రాంతాలకు 900 ఆక్సిజన్ రైళ్ల ద్వారా 36,840 టన్నులకుపైగా ద్రవ వైద్య ప్రాణవాయువును తీవ్ర ప్రభావిత రాష్ట్రాలకు రవాణా చేశారు.
- అలాగే 4,176 రైల్వే కోచ్లను పూర్తిస్థాయి 'ఐసోలేషన్-క్వారంటైన్' కేంద్రాలుగా మార్చారు. వైమానిక దళం తమ విమానాల్లో క్రయోజెనిక్ ఆక్సిజన్ ట్యాంకర్లతోపాటు వైద్య పరికరాలను రవాణా చేసింది.





అవుతోంది. అంతేకాకుండా దాదాపు 60 కోట్ల మంది భారతీయులకు వర్తించే ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు, నవ్య-మధ్యతరగతికి అధిక నాణ్యతతో చౌకైన ఆరోగ్య సంరక్షణ భరోసానిస్తోంది. ప్రపంచంలో అత్యంత ప్రముఖ ఆరోగ్య పత్రికలలో ఒకటైన 'ది లాన్సెట్' ఈ పథకాన్ని ప్రశంసిస్తూ- ఇది భారత్లో ఆరోగ్య రంగ సంబంధిత అసంతృప్తిని తొలగిస్తున్నదని పేర్కొంది. ఇలాంటి అనేక సామాజిక సంక్షేమ పథకాలన్నీ ప్రజారోగ్య సమస్యను పరిష్కరించడంలో పరిణామాత్మక పాత్ర పోషిస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్ వల్ల సకాలంలో కేన్సర్ చికిత్స లభ్యత మెరుగుపడిందని, 'ది లాన్సెట్' అధ్యయనం వెల్లడించింది. ఈ మేరకు 30 రోజుల్లోనే కేన్సర్ చికిత్స లభ్యతలో 90 శాతం మెరుగుదల స్పష్టంగా కనిపించింది. మనమంతా ఏకమై పరిశుభ్ర, ఆరోగ్య, స్వరాజ్య స్వప్నాన్ని సాకారం చేసే భారత్ను రూపుదిద్దాలని నవ భారత్ ఇప్పుడు సంకల్పించింది.

### జనౌషధి: "స్వల్ప ధరలు.. మెరుగైన మందులు"

అనేక సందర్భాల్లో ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందాల్సిన అవసరం ఉండదు. వైద్యుడు సూచించే మందులు ఇంట్లో వాడితే చాలు. ఆ మందులను దుకాణాల నుంచి చౌకగా తెచ్చుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఈ మేరకు ప్రధానమంత్రి భారతీయ జనౌషధి ప్రాజెక్ట్ ఆఫ్ ఇండియా (పీఎంబీజేపీ) వైద్య వ్యయంపై దేశంలోని కోట్లాది ప్రజల ఆందోళనను తొలగించి, వారికి జీవన సౌలభ్యం కల్పించింది. ఈ ప్రాజెక్టు సామాన్యుల జీవితాలపై

**"భారత్ ఆరోగ్య సంస్కరణలలో సార్వజనీనతే ప్రధానమైనది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం 'ఆయుష్మాన్ భారత్ను మేం నిర్వహిస్తున్నాం. అత్యంత దుర్బల వర్గాలను మనమెంత బాగా చూసుకుంటామనే అంశంపై ప్రపంచ ఆరోగ్యం కూడా ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆరోగ్య సవాళ్లతో ప్రభావితం అవుతుంటాయి. కాబట్టి, భారత్ దృక్కోణం ఆ దేశాలకు అనుసరణీయ, అమలు చేయదగిన, సుస్థిర నమూనాను అందిస్తుంది.**

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

# యోగా.. ఆయుర్వేద.. సంప్రదాయ వైద్య విధానాలకు అంతర్జాతీయ గుర్తింపును పునరుద్ధరించిన భారత్

*యోగా, ఆయుర్వేదం, సంప్రదాయ వైద్యం నేడు మళ్లీ అంతర్జాతీయ గుర్తింపు పొందాయి. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన దృక్పథం ఫలితమే. తదనుగుణంగా 2014లో తొలిసారి వాటి కోసం ప్రత్యేకంగా 'ఆయుష్ మంత్రిత్వ శాఖ' ఏర్పాటైంది. దీంతో ఆయుర్వేదం, యోగాపై దేశం ధోరణితోపాటు యావత్ ప్రపంచ దృష్టికోణంలోనూ మార్పు, ఆమోదం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి...*

**7,51,768**

**మంది వైద్యులు ప్రస్తుతం 'ఆయుష్' వైద్యవిధానం కింద నమోదయ్యారు.**

నిదర్శనాధారిత సంప్రదాయ వైద్యంలో ప్రపంచ అగ్రగామిగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. దాదాపు 43,000కుపైగా అధ్యయనాలకు ఆయుష్ పరిశోధన పోర్టల్ వేదికగా నిలవడమే ఇందుకు నిదర్శనం.



- భారత్ 2014 డిసెంబరు 11న ప్రతిపాదించిన మేరకు జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఆ మేరకు 2015 జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.
- గడచిన 60 ఏళ్ల ప్రచురణలతో పోలిస్తే గత 10 సంవత్సరాల్లో ప్రచురితమైన పరిశోధన వ్యాసాల సంఖ్య అధికం.
- ప్రధానంగా ఆయుష్ రంగం శరవేగంగా పురోగమించడంతోపాటు ఆర్థిక వృద్ధిని ప్రదర్శించింది. దీని తయారీ విపణి పరిమాణం 2014లో 2.85 బిలియన్ డాలర్ల నుంచి 2023లో 23 బిలియన్ డాలర్లకు పెరిగింది. మొత్తం మీద ఇప్పుడు ఆయుష్ పరిశ్రమ 200 బిలియన్ డాలర్ల లక్ష్యం వైపు పరుగులు పెడుతోంది.
- ఆయుష్ గ్రిడ్ కింద మౌలిక సదుపాయాల బలోపేతంతోపాటు కృత్రిమ మేధ ఏకీకరణపై మరింత విస్తృతంగా దృష్టి సారిస్తున్నారు.
- వై-బ్రేక్ యోగా వంటి మరింత సమగ్ర కంటెంట్ ప్రసారానికి 'ఐగాట్' (iGOT) ఒక వేదికగా మారింది.
- యోగాను ప్రోత్సహించే దిశగా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాలను వాడుకుంటున్నారు.
- గుజరాత్‌లోని జామ్నగర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ "సంప్రదాయ వైద్యవిధానాల అంతర్జాతీయ కేంద్రం" (గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్) ఏర్పాటు ఒక చారిత్రక విజయం. సంప్రదాయ వైద్య రంగంలో భారత్ అగ్రస్థానానికి ఇదొక సంకేతం.
- గడచిన దశాబ్దంలో ఆయుష్ వ్యవస్థ 100కుపైగా దేశాలకు విస్తరించింది.
- దేశంలో సంప్రదాయ వైద్య విధానం విస్తరణ దిశగా 10 కొత్త ఆయుష్ సంస్థలు ప్రారంభం కానున్నాయి.
- కేంద్రం ప్రభుత్వం 2025 మే 29న 'ఆయుష్ ఇన్వెస్ట్మెంట్ సారథి' పోర్టల్ను ప్రారంభించింది. ఇది ప్రత్యేకించి ఈ రంగంలో పెట్టుబడిదారులపై దృష్టి సారించే డిజిటల్ వేదిక.

సానుకూల ప్రభావం చూపింది. తదనుగుణంగా దేశంలోని 12 లక్షల మందికిపైగా పౌరులు జనౌషధి కేంద్రాల నుంచి నిత్యం మందులు కొంటున్నారు. మార్కెట్ ధరతో పోలిస్తే ఈ కేంద్రాల్లో 50 నుంచి 90 శాతం చౌకగా మందులు లభిస్తాయి. అంతేకాదు... మూత్రపిండాల వ్యాధి తీవ్రరూపం దాలిస్తే, క్రమం తప్పకుండా రక్తశుద్ధి (డయాలసిస్) చేయించాలి. ఇందుకోసం దూర ప్రాంతాలకు ప్రయాణించడంతోపాటు ఖర్చు కూడా అధికంగానే ఉంటుంది. అందుకే, ప్రభుత్వం దేశంలోని 700కుపైగా జిల్లాల్లో 1500కుపైగా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిలో ఉచిత డయాలసిస్ సదుపాయం కూడా ఉండటంతో పేదలకు ఆర్థిక భారం తప్పుతుంది.

### ఆరోగ్య విప్లవానికి సానుభూతే పునాది

ఇంట్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతే, కుటుంబం మొత్తం కష్టాలపాలవుతుందని మునుపటి తరానికి బాగా తెలుసు. పేదల ఇంట్లో ఏ ఒక్కరు తీవ్ర అనారోగ్యం పాలైనా కుటుంబంలో ప్రతి సభ్యుడి మీద ఆ ప్రభావం ఉంటుంది. చికిత్స కోసం వారు పొలంపుట్రా, నగానట్రా... ఒక్కటనేమిటి– సర్వస్వం తెగనమ్మక తప్పని దుస్థితి ఏర్పడుతుంది. అందుకే, తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు వారికి జీవితం మీద ఆశలు అణగారిపోతాయి. వృద్ధురాలైన ఒక ఇంటి తల్లి తన వైద్యం గురించి పట్టించుకోకుండా



## ప్రధానమంత్రి డయాలసిస్ కార్యక్రమంతో ప్రజలకు ₹8,000 కోట్లు ఆదా

ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం (పీఎంఎన్డీపీ) కింద 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని దాదాపు 750 జిల్లాల్లో 1,674 డయాలసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటిలో 11,757 హీమో-డయాలసిస్ యంత్రాలతో మూత్రపిండ వ్యాధి పీడితులకు రక్తశుద్ధి చేస్తున్నారు. ఈ మేరకు 2025 జూన్ 3 వరకూ 27.86 లక్షల మంది డయాలసిస్ చేయించుకున్నారు. వీరికోసం 342.25 లక్షల దఫాలు రక్తశుద్ధి ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమం అమలుతో ప్రజలకు ఇప్పటిదాకా ₹8,000 కోట్ల మేర సొమ్ము ఆదా అయింది.

మనవళ్లు-మనవరాళ్ల చదువు గురించి ఆలోచిస్తుంది. వృద్ధుడైన తండ్రి తన చికిత్సకన్నా కుటుంబ సంక్షేమానికే అధిక ప్రాధాన్యమిస్తాడు. జబ్బు పడినప్పుడు వారికి తెలిసిన మార్గం- బాధను నిశ్శబ్దంగా భరిస్తూ మరణం కోసం ఎదురు చూడటం ఒక్కటే. డబ్బు లేక చికిత్స చేయించుకోలేని నిస్సహాయత పేదల జీవితాలు చితికిపోవడానికి దారితీస్తుంది. పేదల వేదనపై అవగాహనగల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ బాధ ఎలాంటిదో గ్రహించారు. ఆ సున్నిత మనస్తత్వం నుంచి అంకురించిన ఆలోచన ఆయుష్మాన్ భారత్ యోజనగా రూపొందడంతో ₹5 లక్షలదాకా పేదల చికిత్స వ్యయాన్ని తానే భరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

బహిరంగ వేదికలపైనుంచి ప్రసంగించిన అనేక సందర్భాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా- "నా అనారోగ్యం దేశానికి భారం కారాదని ఆకాంక్షిస్తున్నాను. కాబట్టి, తుదిశ్వాస దాకా ఆరోగ్యంగా ఉండాలన్నది నా జీవితాశయం" అని ప్రకటించారు. ప్రజారోగ్యంపై ఆయన వివేచన, అవగాహన ఫలితంగా ఏ ప్రభుత్వ ప్రణాళికలోనైనా ఆరోగ్య రంగం తొలిసారి అగ్ర ప్రాధాన్యం పొందింది. దేశంలో నిరుపేదలను కూడా పట్టించుకునే ఆధునిక ఆరోగ్య వ్యవస్థ ఉండాలన్నది చాలా కాలంనుంచీ దేశం ప్రగాఢ వాంఛ. ఆ మేరకు పేదల ఆరోగ్యంపై శ్రద్ధగల, వారిని వ్యాధుల నుంచి రక్షించగల, అనారోగ్యానికి గురైతే ఉత్తమ చికిత్స అందించగల ఆరోగ్య వ్యవస్థ అవశ్యం. ఉత్తమ ఆరోగ్య సదుపాయాల వ్యవస్థ అంటే- కేవలం ఓ భవనం కాదు. అన్ని విధాలా పరిష్కారాలను అందుబాటులోకి తెచ్చి, అడుగడుగునా చేయూతనిస్తేనే ఏ దేశంలోనైనా ఆరోగ్య వ్యవస్థ బలోపేతం కాగలదు. అందుకే, గడచిన 11 సంవత్సరాల్లో సమగ్ర ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చింది. దీనికి అనుగుణంగా గత 70 ఏళ్లలో కనిపించని ప్రగతి ఈ స్వల్ప వ్యవధిలో సాధ్యమైంది. పౌరులు ఎంత ఆరోగ్యంగా ఉంటే- దేశం అంత వేగంగా పురోగమిస్తుంది. ఈ దృక్పథంతోనే కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ జాతీయ ఆరోగ్య విధానం-2017 ద్వారా 'సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ' పేరిట కొత్త కార్యక్రమానికి నాంది పలికింది. దేశం ఇప్పుడు ఏకంగా వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆరు మార్గాల్లో ఆరోగ్య రంగ పురోగమనానికి కృషి చేస్తోంది. వీటిద్వారా నిరుపేదలకు ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.



**దేశ ఆరోగ్య రంగం 11 ఏళ్లలో సరికొత్త చరిత్ర సృష్టించింది. 'ఎయిమ్స్' వంటి సంస్థలు సహా వైద్య కళాశాలలు రికార్డు స్థాయిలో నిర్మితమయ్యాయి. ఆరోగ్య వ్యయభారం తగ్గడమే కాకుండా సౌకర్యం, భద్రత ఇనుమడించాయి.**




- **మొదటిది: వ్యాధి నివారణ ఆధారిత ఆరోగ్య సంరక్షణకు ప్రోత్సాహం.**
- **రెండోది: ప్రతి గ్రామంలో చిన్న-ఆధునిక ఆస్పత్రుల ఏర్పాటు**
- **మూడోది: నగరాల్లో వైద్య కళాశాలలు, పరిశోధన సంస్థల ప్రారంభం.**
- **నాలుగోది: దేశవ్యాప్తంగా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సంఖ్య పెంపు.**
- **అయిదోది: ప్రజలకు అందుబాటు ధరతో మందులు, పరికరాల సరఫరా**
- **ఆరోది: సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో రోగుల సమస్యలన్నిటికీ పరిష్కారం.**

చికిత్స సౌకర్యంతో సరిపెట్టకుండా... ఆస్పత్రి నుంచి వచ్చిన తర్వాత కూడా వారి సంక్షేమంపై ప్రభుత్వం శ్రద్ధ పెడుతోంది. పేదరిక విముక్తులైన వారు తిరిగి దారిద్ర్యరేఖ దిగువకు జారిపోకుండా చేపట్టే చర్యల్లో భాగంగా ఆహార ధాన్యాల ఉచిత పంపిణీ పథకం కొనసాగుతోంది. ఈ 11 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వ కృషి ఫలితంగా 25 కోట్ల మంది పేదరిక విముక్తులై నవ్య మధ్యతరగతిగా రూపొందారు.

## ఆరోగ్య భద్రతలో సార్వత్రిక టీకాల పాత్ర

దేశవ్యాప్తంగా పరిణామాత్మక పురోగమనం కనిపిస్తున్న రంగాల్లో ఆరోగ్య సంరక్షణ రంగం కూడా ఒకటి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వాన చేపట్టిన చర్యల కింద టీకాలు వేయడం సహా వ్యాధుల నిర్మూలనలోనూ దేశం స్థిరంగా ముందడుగు వేసింది. గిరిజన గ్రామాల్లో నవజాత శిశువుల నుంచి నగరాల్లోని పాఠశాల బాలలదాకా మూలమూలకూ టీకాల కార్యక్రమం విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే, 2014కు ముందు దేశంలో ఇంత విస్తృతంగా టీకాలు వేసిన దాఖలాలు లేవు. అలాగే క్షయవ్యాధి పీడితుల శాతం అధికంగా ఉండటంతోపాటు మహిళలు-పిల్లల్లో తరచూ మీజిల్స్, రుబెల్లా, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తి పెనుసవాలుగా ఉండేది. అయితే, 2025 నాటికి పరిస్థితులలో సమూల మార్పు వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక, విజయవంతమైన ఆరోగ్య కార్యక్రమాల్లో ఒకటి నేడు భారత్లో అమలవుతోంది. అందరికీ చేయూత, అంకితభావం, సేవా స్ఫూర్తిని ప్రధానమంత్రి మోదీ ప్రజా-కేంద్రక పాలన నమూనా స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.

కోట్లాది బాలలకు లోగడ ప్రాణరక్షక టీకాల సౌలభ్యం లేకపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని 2014లో ప్రభుత్వం 'మిషన్ ఇంద్రధనుష్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి ఒక్కరికీ టీకా లక్ష్యంగా 2024 అక్టోబరులో 'యూ-విన్' పోర్టల్ను ప్రారంభించింది. దీంతో టీకాల కార్యక్రమం రికార్డు యావత్తూ డిజిటల్ రూపంలోకి మారింది. లైవ్ డాష్బోర్డ్, సంక్షిప్త సందేశాల ద్వారా అప్రమత్తం చేయడం వంటి చర్యల వల్ల టీకా తప్పిన సంఘటనలు ఇప్పుడు చాలావరకూ తగ్గాయి. వ్యక్తి గుర్తింపులో ఆధార్తో పారదర్శకత, అనుసంధానం సాధించిన తరహాలోనే 'యూ-విన్' పోర్టల్ ద్వారా అందరికీ పారదర్శకంగా టీకాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

## ప్రపంచ స్థాయికి విస్తరించిన భారత 'ఆయుష్'

భారత్ అచిరకాలం నుంచీ సమగ్ర ఆరోగ్య సంరక్షణ కూడలిగా పేరొందింది. మన ప్రాచీన నాగరికత, లోతైన జ్ఞాన సంప్రదాయంలో ఆయుర్వేదం, యోగా వంటి సంప్రదాయ వైద్య విధానాలు అంతర్భాగం. కానీ, సుదీర్ఘకాలం దేశాన్నేలిన ప్రభుత్వాలు దశాబ్దాలుగా ఈ అమూల్య జ్ఞానాన్ని విస్మరించాయి. అంతేగాక వాటిని విలువైనవిగా పరిగణించడానికి బదులు కాలం చెల్లినవిగా భావించాయి. అయితే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానం ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేసింది. భారత సంప్రదాయ వైద్య వారసత్వాన్ని

సగర్వంగా, నిర్దిష్ట లక్ష్యంతో పునరుజ్జీవింపజేసింది. ఈ కృషిలో భాగంగా 2014 డిసెంబరు 11న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత్ చరిత్ర సృష్టించింది. ఈ మేరకు జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పరిగణించాలన్న ప్రతిపాదనపై తీర్మానానికి 177 దేశాలు మద్దతు పలకడం ఓ చారిత్రక ఘట్టం. దీంతో యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించడమేగాక భారత్ తన సాంస్కృతిక-ఆధ్యాత్మిక వారసత్వాన్ని మళ్లీ అందిపుచ్చుకుని, యావత్ ప్రపంచానికి సగర్వంగా అంకితం చేయడాన్ని ఈ ఘట్టం ప్రతిబింబించింది.

**అంతర్జాతీయ కార్యక్రమం 'ఒకే భూమి-ఒకే ఆరోగ్యం'**

ప్రపంచ ఉమ్మడి ప్రాథమ్యాలలో ఆరోగ్యం మరొక మూలస్తంభం. భారత ఆరోగ్య బీమా పథకం 'ఆయుష్మాన్ భారత్' కింద దాదాపు 60 కోట్ల మందికి రక్షణ లభిస్తుంది. అయితే, ఆరోగ్యంపై భారత్ బాధ్యత తన పౌరులకు మాత్రమే పరిమితం కాదు. "ఒకే భూమి-ఒకే ఆరోగ్యం" సూత్రం ప్రకారం ఆరోగ్యాన్ని ప్రపంచ ఉమ్మడి బాధ్యతగా పరిగణిస్తుంది. దీనికి అనుగుణంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ఆఫ్రికా దేశాలకు ఎంతో చేయూతనిచ్చింది. టీకాలు, మందులను సకాలంలో సరఫరా చేసింది. "ఆరోగ్య మైత్రి" కార్యక్రమం కింద ఆఫ్రికా సిబ్బందికి శిక్షణతోపాటు ఆస్పత్రి పరికరాలు, మందులు అందించి అండగా నిలిచింది. నమీబియాలో కేన్సర్ వ్యాధి పీడితుల కోసం అత్యాధునిక 'భాభాట్రాన్ రేడియోథెరపీ' యంత్రాన్ని అందజేసింది. భారత్ దేశీయంగా రూపొందించిన ఈ యంత్రాన్ని ప్రస్తుతం 15 దేశాల్లో వినియోగిస్తున్నారు. దీంతో ఆయా దేశాల్లో దాదాపు 5 లక్షల మంది రోగులకు ప్రయోజనం కలిగింది.

వికసిత భారత్ స్వప్న సాకారం దిశగా ఆయుష్మాన్ భారత్ ఒక ఆరోగ్య విప్లవమని నిస్సందేహంగా చెప్పవచ్చు. మెరుగైన ఆరోగ్య సంరక్షణతో ఆయుర్దాయం ఒక ఏడాది పెరిగినా, 'జీడీపీ'లో 4 శాతం దాకా వృద్ధికి తోడ్పడుతుందన్నది అధ్యయనాలు వెల్లడిస్తున్న వాస్తవం. ఆయుష్మాన్ భారత్ యోజన 8వ ఏడాదిలో ప్రవేశిస్తున్న తరుణాన భారతీయులలో ఏ ఒక్కరూ ఆరోగ్య సంక్షోభంలో చిక్కుకోకుండా చూడాలన్నదే దీని ప్రధాన లక్ష్యం. అధిక జనాభా, వైవిధ్యం గల భారత్ వంటి దేశానికి ఈ పథకం ఎంత కీలకమో సులువుగానే అర్థం చేసుకోవచ్చు. కాబట్టే, పేద-మధ్యతరగతి ప్రజలను ఖరీదైన చికిత్స భారం నుంచి విముక్తం చేయాలని దేశంతోపాటు దాని నాయకత్వం కృత నిశ్చయంతో ఉన్నాయి. అంతేగాక అందుకు తగినట్లు వేగంగా ముందడుగు వేస్తున్నాయి. సమగ్ర-సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ దిశగా ప్రపంచాన్ని 'ఆయుష్మాన్ భవ' అని దీవిస్తూ- ఆయుష్మాన్ భారత్ ఒక అంతర్జాతీయ నమూనాను సృష్టించింది. ●

> **దేశంలో ఆరోగ్య సంరక్షణ రంగం 2014కు ముందు పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. అయితే, ధనవంతులైనా లేదా పేదలైనా... మారుమూల గ్రామం లేదా మెట్రో నగరంలో నివసిస్తున్నా... అందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు హామీ ఇచ్చే ఈ వ్యవస్థలో మీరందరూ భాగస్వాములే. ఇది ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని నవ భారత్... అందరికీ ఆరోగ్య సంరక్షణనిచ్చే 'వికసిత భారత్' వైపు నేడు వేగంగా రూపాంతరం చెందుతోంది.**
>
> జె.పి.నడ్డా
> **కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి**



# బీహార్ వైభవానికి సగౌరవ ప్రగతి సందేశం



***గయాజీ... మన దేశ నిరంతర విశ్వాసానికి చిహ్నం మాత్రమేగాక భారత ఆధ్యాత్మిక-సాంస్కృతిక వారసత్వానికి సజీవ నిదర్శనం. విష్ణుమూర్తి ఆశీస్సు లభించిన ఈ ప్రదేశాన్ని 'మోక్ష భూమి'గానూ వ్యవహరిస్తారు. బుద్ధుడు ఇక్కడే జ్ఞానోదయం పొందాడు. ఈ పావన భూమి ఔన్నత్యాన్ని చాటుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీహార్ రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా ఆగస్టు 22న గయాజీ నుంచి ₹12,000 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు..***

వారసత్వ సహిత ప్రగతి అన్నది ఉషోదయ భారత్కు తారకమంత్రం. ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనే ఇందుకు నిదర్శనం. వికసిత భారత్ వైపు ప్రయాణంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పావన భూమి 'గయాజీ'ని సందర్శించిన సందర్భంగా ఈ నేలకు ఓ కొత్త అధ్యాయాన్ని జోడించారు. అత్యున్నత భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నమైన గయలో ₹12,000 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఇవన్నీ ఇంధనం, ఆరోగ్యం, పట్టణాభివృద్ధి సంబంధిత ప్రాజెక్టులని, వీటిద్వారా బీహార్ మరింత బలోపేతం కావడమేగాక యువతకు కొత్త ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో వికసిత బీహార్ ప్రాధాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన నొక్కిచెప్పారు. గడచిన 11 సంవత్సరాలుగా దేశంలో వచ్చిన పరిణామాత్మక మార్పులను ప్రస్తావించారు. పేదల జీవితాల్లో ఇబ్బందుల తొలగింపు, మహిళలకు జీవన సౌలభ్యంపై తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ప్రధానమంత్రి మోదీ ప్రసంగంలోని 5 కీలకాంశాలు

### 1. సౌలభ్యం.. భద్రత.. గౌరవానికి హామీ

దేశవ్యాప్తంగా గత 11 ఏళ్లలో పేదల కోసం నిర్మించిన 4 కోట్ల పక్కా ఇళ్లకుగాను బీహార్లో 38 లక్షలు నిర్మితమయ్యాయి. వీటిలో గయాజీ జిల్లావాసులైన 2 లక్షలకుపైగా కుటుంబాలకు సొంత ఇళ్లు లభించాయి. ఇవి కేవలం నాలుగు గోడల ఇళ్లు కావని, పేదల ఆత్మగౌరవ లోగిళ్లని ప్రధానమంత్రి మోదీ అభివర్ణించారు. వీటన్నిటికీ విద్యుత్తు, నీరు, మరుగుదొడ్డి, వంటగ్యాస్ కనెక్షన్ తదితర వసతులన్నీ కల్పించామని ఆయన పేర్కొన్నారు. ఈ ఇళ్ల ద్వారా పేద కుటుంబాలకు కూడా సౌకర్యం, భద్రత, గౌరవప్రద జీవనంపై భరోసా లభించిందన్నారు

### 2.బీహార్ గడ్డ నుంచి చేసిన ప్రతినను ఆపరేషన్ సిందూర్ నెరవేర్చింది

జమ్మూకాశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాద భీరువుల మారణకాండ తర్వాత బీహార్లోని మధుబనిలో తన ప్రసంగాన్ని ప్రధానమంత్రి మోదీ గుర్తు చేసుకున్నారు. చంద్రగుప్త మౌర్యుని వంటి రాజు, చాణక్యుని వంటి గురువు నడయాడిన భూమిగా బీహార్ను ఆయన అభివర్ణించారు. శత్రువులు మన దేశానికి సవాలు విసిరిన ప్రతి సందర్భంలోనూ బీహార్ రాష్ట్రం రక్షణ కవచంగా నిలిచిందన్నారు. పహల్గామ్లో ఉగ్రవాదులు అమాయక భారత పౌరుల మతం గురించి వాకబు చేసి మరీ, వారి ప్రాణాలను బలిగొన్నారని చెప్పారు. ఆ సమయంలో ఉగ్రవాదం నిర్మూలనపై ఈ నేలపై నుంచే తాను శపథం చేశానని, ఆపరేషన్ సిందూర్ ద్వారా ఆ సంకల్పం నెరవేరడాన్ని ప్రపంచం చూసిందని పేర్కొన్నారు. భారత రక్షణ వ్యూహంలో ఈ ఆపరేషన్ ఓ కొత్త అధ్యాయంగా మారిందని చెప్పారు.

### 3.అవినీతిని ఎంతమాత్రం సహించం

అవినీతిపై తన పోరాటాన్ని ప్రస్తావిస్తూ- 2014లో ప్రధానమంత్రిగా తాను బాధ్యతలు స్వీకరించిన నాటినుంచీ ప్రభుత్వంపై ఒక్క అవినీతి మరక కూడా పడలేదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మన రాజ్యాంగం దేశంలోని ప్రతి ప్రజాప్రతినిధి నుంచి నిజాయితీ,






## 4. సమగ్ర ప్రగతి పథంలో నేటి బీహార్

ఒకనాడు నిరక్షరాస్యత, నిరుద్యోగం, వలసల బాధతో సతమతమైన బీహార్ నేడు ప్రణాళికల సాక్షిగా సమగ్ర ప్రగతి పథంలో పయనించడాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రజలకు గుర్తు చేశారు. ఈ రాష్ట్రం నుంచి వలస వచ్చే ప్రజలను తాము అనుమతించబోమని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించారని పేర్కొన్నారు. బీహార్ అభివృద్ధి ద్వారా అటువంటి సవాళ్లకు ప్రభుత్వం నేడు దీటుగా జవాబిస్తున్నదని తెలిపారు. గతకాలపు సమస్యలన్నిటికీ పరిష్కారాన్వేషణ సహా సరికొత్త ప్రగతి బాటలు వేశామని చెప్పారు. బీహార్ యువతరం "ఇక్కడే ఉపాధి పొందాలి... గౌరవప్రదంగా జీవించాలి.. కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాలి" అనే దృక్కోణంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

పారదర్శకతను కోరుకుంటుందని ఆయన అన్నారు."మా ప్రభుత్వం అత్యంత కఠిన అవినీతి నిరోధక చట్టాన్ని రూపొందిస్తోంది. ప్రధానమంత్రి సహా ముఖ్యమంత్రులు, మంత్రులు కూడా దీని పరిధిలోకి వస్తారు. ఏదైనా ఆరోపణపై వీరిలో ఎవరైనా జైలుకు వెళ్తే, 30 రోజుల్లోగా బెయిల్ లభించని పక్షంలో 31వ రోజున పదవికి రాజీనామా చేయక తప్పదు. ఒక చిన్న ప్రభుత్వోద్యోగి 50 గంటలపాటు నిర్బంధంలో ఉంటే, నేరుగా సస్పెన్షన్ వర్తించే నిబంధన ప్రస్తుత చట్టంలోనే ఉంది" అని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కానీ, "ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి, మంత్రులు జైలులో ఉండి కూడా అధికారం చలాయించడం ఏ విధంగా సమర్థనీయం?" అని ప్రశ్నించారు.

## 5.దేశ సదుపాయాలపై హక్కు భారతీయులదే

జనాభా పరంగా దేశంలో మార్పులను ప్రస్తావిస్తూ- బీహార్ రాష్ట్రానికీ ఈ ముప్పు పొంచి ఉందని ప్రధానమంత్రి అన్నారు. దేశంలోకి చొరబడేవారి సంఖ్య పెరగడంపై ఆయన ఆందోళన వెలిబుచ్చారు. బీహార్ సరిహద్దు జిల్లాల్లో జనసంఖ్య వేగంగా పెరుగుతుండటాన్ని ఈ సందర్భంగా ఉదాహరించారు. చొరబాటుదారులు దేశ భవిష్యత్తును నిర్ణయించే దుస్థితిని సహించరాదని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. బీహార్ యువత ఉపాధి అవకాశాలను చొరబాటుదారులు చేజిక్కించుకునే అవకాశం ఇవ్వబోమని నిర్ద్వంద్వంగా ప్రకటించారు. భారతీయులకు హక్కుభుక్తమైన సౌకర్యాలు చొరబాటుదారుల పరం కావడానికి అనుమతించేది లేదన్నారు. ఈ ముప్పును తప్పించే దిశగా జనాభా మిషన్‌ను ప్రారంభించే అంశాన్ని ప్రస్తావించానని చెప్పారు. ఇది అతి త్వరలోనే తన పని ప్రారంభిస్తుందని, దేశం నుంచి ప్రతి చొరబాటుదారునూ వెళ్లగొడతామని స్పష్టం చేశారు.





## బీహార్ సౌభాగ్యానికి ఉత్తేజం: **ఔంటా-సిమరియా వారధి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు**

**₹1,870** కోట్లకుపైగా వ్యయంతో

**8.15** కిలోమీటర్ల పొడవైన ఈ వారధిని నిర్మితమైంది.

- మోకామా జిల్లాలోని ఔంటా-బెగుసరాయ్ జిల్లాలోని సిమరియా మధ్య కొత్త వారధి నిర్మాణం పూర్తయింది. దీనివల్ల మధుబని, సుపౌల్, అరారియా, బెగుసరాయ్‌లకు దక్షిణ బీహార్‌లోని నవాడా, షేక్‌పురా, లఖిసరాయ్‌లతో రహదారి సంధానం మెరుగవుతుంది. గంగానదిపై 1.86 కిలోమీటర్ల పొడవైన 6 వరుసల రహదారి వంతెన కూడా ఈ మార్గంలో అంతర్భాగంగా ఉంటుంది.
- బక్సర్‌లో దాదాపు ₹6,900 కోట్లతో ప్రారంభించిన 1,320 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టులో 660 మెగావాట్ల తొలి యూనిట్ ప్రారంభమైంది. తద్వారా ఉపాధి అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పాటు లభిస్తుంది.

- గయాజీ-ఢిల్లీ మధ్య అమృత భారత్ ఎక్స్‌ప్రెస్, వైశాలి-కోడెర్మా మధ్య బౌద్ధ సర్క్యూట్ రైలు ప్రారంభం కావడంతో ఆధునిక సదుపాయాలు, సౌకర్యం, భద్రత సమకూరాయి. అంతేగాక ప్రపంచ యవనికపై భారత సాంస్కృతిక వారసత్వానికి కొత్త గుర్తింపు వచ్చింది.
- బక్సర్‌లో దాదాపు ₹6,900 కోట్లతో ప్రారంభించిన 1,320 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టులో 660 మెగావాట్ల తొలి యూనిట్ ప్రారంభమైంది. తద్వారా ఉపాధి అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పాటు లభిస్తుంది.
- ముజఫర్‌పూర్‌లో హోమీ భాభా కేన్సర్ ఆస్పత్రి, పరిశోధన కేంద్రానికి ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ అధునాతన ఆంకాలజీ ఓపీడీ, ఐపీడీ వార్డులతోపాటు ఆపరేషన్ థియేటర్, ఆధునిక ప్రయోగశాల, రక్తనిధి, 24 పడకల ఐసీయూ, హెచ్‌డీయూ కూడా ఉన్నాయి.
- అత్యాధునిక సౌకర్యాలుగల ఈ ఆస్పత్రి బీహార్ సహా తూర్పు భారతం మొత్తానికీ ఒక ఆశాకిరణం. ముఖ్యంగా దిగువ-మధ్యతరగతి కుటుంబాలకు ఎనలేని మద్దతు లభిస్తుంది.



ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 1,600 కుటుంబాలకు పక్కా ఇళ్లు

| పట్టణ | గ్రామీణ |
|---|---|
| **4,260** | **12,000** |

**వంతున లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు**

దీనికి సంకేతంగా ఐదుగురు ప్రధాన లబ్ధిదారులకు ప్రధానమంత్రి తాళంచెవులు అందజేశారు.

**నీటి ప్రాజెక్టులు**

నమామి గంగే ప్రాజెక్టు, ముంగేర్‌లో 'ఎస్‌టీపీ-మురుగు పారుదల నెట్‌వర్క్' సహా ఔరంగాబాద్, బోధ్ గయ, జెహానాబాద్‌లలో నీటి సరఫరా ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు.

- జాతీయ రహదారి-31లో భక్తియార్‌పూర్-మోకామా మధ్య 4 వరుసల రహదారి నిర్మాణం పూర్తి.

ఇలా ఉన్నాయి..ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణంలో నేటి నవ భారత్ సరికొత్త ప్రమాణాలను నిర్దేశిస్తోంది. అలాగే, అంత్యోదయ భావన ప్రాతిపదికన పేదలు, మహిళలు, రైతులు, యువతరం గౌరవంగా, సగర్వంగా జీవించే హక్కును దఖలుపరచింది. వారసత్వ పరిరక్షణ సంకల్పం ఉన్నపుడు, కొత్త పనులు చేపట్టగల సామర్థ్యం కూడా తప్పక ఉంటుంది. ప్రతి రాష్ట్రం సముచిత భాగస్వామ్యంతో ప్రగతిపథంలో పయనిస్తూ వికసిత భారత్‌ను రూపుదిద్దాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యం. ఈ దృక్కోణానికి అనుగుణంగా ఇవాళ బీహార్ కూడా వికసిత భారత్ దార్శనికతతో ముందడుగు వేస్తోంది. బీహార్ యువత కలలను నెరవేర్చేందుకు కృషి చేయడంతోపాటు ప్రజల ఆకాంక్షలకు కొత్త రెక్కలు తొడిగేందుకు యత్నిస్తోంది.

# స్వయంసమృద్ధ భారత్ వేగానికి గుజరాత్ నవోత్తేజం

***అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు అనువైన చట్టాలు, బలమైన సదుపాయాల నెట్‌వర్క్‌తో గుజరాత్ రాష్ట్రం భారత పారిశ్రామికాభివృద్ధికి సారథిగా రూపొందింది. ఈ క్రమంలో మూడు దశాబ్దాలుగా దేశవిదేశీ పెట్టుబడిదారులకు ప్రసిద్ధ గమ్యస్థానంగా మారింది. కొన్నేళ్లుగా భారీ కార్పొరేట్ సంస్థలను విశేషంగా ఆకర్షిస్తోంది. తదనుగుణంగా తయారీ, పునరుత్పాదక ఇంధనం, అంకుర సంస్థల రంగాల్లో రాష్ట్రానికి కనీవినీ ఎరుగని స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. ఈ సానుకూల పరిణామాన్ని మరింత సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించారు. ఈ మేరకు బాపూజీ పుట్టిన ఈ నేల నుంచి ₹5,400 కోట్లకుపైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు...***



పేదలు, రైతులు, మహిళలు, మధ్యతరగతి ప్రజల మధ్య జీవిస్తూ– సమస్యల పరిష్కారం కోసం పోరాటాల్లో పాలుపంచుకున్న వారికి మాత్రమే ఆ బాధలేమిటో వాస్తవంగా అర్థమవుతాయి. ఆ మేరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా ఎదగడానికి ముందు వద్‌నగర్ అనే చిన్న పట్టణం నుంచి నరేంద్ర మోదీ ప్రస్థానం ప్రారంభమైంది. గతకాలపు కష్టాలు, కన్నీళ్ల స్వీయానుభవం నేపథ్యంలో వికసిత భారత్ సంకల్పంపై లోతైన భావనసహిత దృక్పథం ఆయనలో నాటుకుపోయింది.విధ్వంసక

భూకంపంతో 2001లో శిథిలావస్థకు చేరిన గుజరాత్‌ను దేశానికి ఒక అభివృద్ధి నమూనాగా నిలబెట్టడంలో ఆనాడు ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ తీసుకున్న నిర్దిష్ట చర్యలే ఆ దార్శనికతకు తిరుగులేని నిదర్శనాలు. గుజరాత్ పాఠాల అనుభవం నేపథ్యంలో దేశ ప్రగతికి రాష్ట్రాల అభివృద్ధి కూడా అవశ్యమనే ఆయన దృక్కోణాన్ని ఆగస్టు 25, 26 తేదీల్లో రాష్ట్ర పర్యటన స్పష్టం చేసింది. ఈ సందర్భంగా– "గుజరాత్ నాకు నేర్పిన పాఠం ఇవాళ దేశాభివృద్ధికి ఉపయోగపడటం యాదృచ్ఛికం" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్ర పర్యటనలో తొలిరోజున అహ్మదాబాద్‌లో ₹45,400 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఇందులో ₹1,400 కోట్ల విలువైన రైల్వేల సంబంధిత ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. అలాగే, రెండో రోజున హన్సల్‌పూర్‌లో 'గ్రీన్ మొబిలిటీ' కార్యక్రమం కింద సుజుకి కంపెనీ దేశీయంగా రూపొందించిన తొలి ఎలక్ట్రిక్ కారును ఆయన ప్రారంభించారు. దీంతోపాటు 'టీడీఎస్‌జీ లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంట్'లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్ల ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు.

స్వయంసమృద్ధ భారత్ దిశగా పారిశ్రామికాభివృద్ధిలో గుజరాత్ పోషించిన పాత్రను ప్రస్తావిస్తూ– ఒకనాడు ఎదుగూబొదుగూ లేని రాష్ట్రంగా ఈసడింపులకు గురైందని ప్రధానమంత్రి గుర్తుచేశారు. అయితే, ఇవాళ అన్నిరకాల పరిశ్రమలకూ నెలవుగా జాతీయ స్థాయిలో తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటున్నదని చెప్పారు. "ఈ రోజున దాహోద్ రైలు కర్మాగారంలో శక్తిమంతమైన ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్లను తయారు చేస్తున్నారు. ఇక్కడ రూపుదిద్దే మెట్రో కోచ్‌లు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. కార్లు–మోటార్ సైకిళ్లు పెద్ద సంఖ్యలో ఉత్పత్తి అవుతున్నాయి. విమాన విడిభాగాల తయారీ–ఎగుమతి నేపథ్యంలో ఇప్పుడు వడోదర నగరంలో రవాణా విమానాల తయారీ మొదలైంది" అని వివరించారు. భారత సౌర, పవన, అణుశక్తి ఉత్పాదన సామర్థ్యంలో ప్రధాన వాటా గుజరాత్‌దేనని, విద్యుత్ వాహనాల తయారీకి ఓ పెద్ద కూడలిగా మారుతోందని తెలిపారు. కెవాడియాలోగల సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఐక్యతా విగ్రహం వంటి గొప్ప స్మారక చిహ్నం దేశానికేగాక ప్రపంచానికే స్ఫూర్తిదాయక కూడలిగా మారిందని చెప్పారు. గతంలో ఎండిన కాలువలా కనిపించే అహ్మదాబాద్‌లోని సబర్మతి నది ఇప్పుడు తీరప్రాంత సుందరీకరణతో పునర్వైభవం పొందిందని పేర్కొన్నారు.

అహ్మదాబాద్‌లో నిర్వహించిన ఒక సమావేశంలో– గుజరాత్ ఉజ్వల చరిత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తుచేశారు. ఇది ఇద్దరు 'మోహను'ల భూమి అంటూ– "వారిలో ఒకరు సుదర్శన్ చక్రధారి... అంటే– ద్వారకాధీశుడైన శ్రీకృష్ణుడు కాగా,




## బాపూ జన్మభూమి నుంచి మరోసారి స్వదేశీ సందేశం

### ఈ ఏడాది పండుగ సీజన్‌లో స్వదేశీ వస్తువులే కొనండి - ప్రధాని పిలుపు

ఈ సంవత్సరం నవరాత్రి, విజయదశమి, ధన్‌తేరస్, దీపావళి పండుగల నేపథ్యంలో– "మీ జీవితంలో ఒక సంకల్పం ఏర్పరచుకోండి... ఏది కొనుగోలు చేసినా అది 'మేడ్ ఇన్ ఇండియా' స్వదేశీ వస్తువై ఉండాలి. అలాగే వ్యాపారులకూ నాదొక వినతి– దేశం ముందంజ వేయడంలో మీ సహకారం అత్యంత కీలకం. అందుకే, విదేశీ వస్తువులను కాకుండా స్వదేశీ సామగ్రినే విక్రయిస్తామని సగర్వంగా ప్రకటిస్తూ దుకాణం వెలుపల ఒక బోర్డు పెట్టండి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు.

### 'బేటీ బచావో - బేటీ పఢావో'కు బీజం పడింది గుజరాత్‌లోనే!

రాష్ట్ర పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి మోదీ సర్దార్‌ధామ్ బాలికల హాస్టల్ రెండో దశకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీడియో సందేశమిస్తూ– ముఖ్యమంత్రిగా తాను సాధించిన విజయాలను గుర్తుచేసుకున్నారు. ఆ విజయాలే అనంతర కాలంలో "బేటీ బచావో-బేటీ పఢావో" కార్యక్రమానికి బీజం వేశాయన్నారు. అప్పట్లో రాష్ట్ర ప్రజానీకం తమ కుమార్తెలను పాఠశాలలకు పంపేవారు కాదని పేర్కొన్నారు. దీనికితోడు బాలికలు తరచూ చదువు మానేస్తుండటంతో పాఠశాలల్లో వారి శాతం మరింత క్షీణించిందని గుర్తుచేశారు. అనేక సవాళ్ల ఫలితంగా బాలికలకు విద్య గగన కుసుమంగా మారిందని తెలిపారు. ఆ దుస్థితిని తప్పించడం కోసం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల నుంచి అన్నిరకాల సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ఆడశిశు భ్రూణ హత్యలను అరికట్టేందుకు ఒక ఉద్యమం ప్రారంభించామని తెలిపారు. ఆ మేరకు మాతృశక్తి ఆరాధకుడిగా గుజరాత్‌లో "కొడుకు-కూతురు సమానం" అనే కార్యక్రమం అమలు చేశామని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఆనాడు నాటిన విత్తనం ఇప్పుడు "బేటీ బచావో-బేటీ పఢావో" రూపంలో దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారిందని వివరించారు.






# ‘మేక్ ఇన్ ఇండియా’లో కొత్త అధ్యాయం...

## గుజరాత్ నుంచి 100కుపైగా దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతి

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లో సుజుకి కంపెనీ తయారు చేసిన తొలి ఎలక్ట్రిక్ (బ్యాటరీ) వాహనం ‘ఇ-విటారా’ను ఆగస్టు 26న ప్రారంభించారు. దీంతో ‘మేక్ ఇన్ ఇండియా-మేక్ ఫర్ ది వరల్డ్’ ప్రయాణంలో మరో కొత్త అధ్యాయం మొదలైంది. భారత్‌లో తయారయ్యే ఈ కార్లు జపాన్, ఐరోపా దేశాల వంటి అభివృద్ధి చెందిన 100కుపైగా దేశాల మార్కెట్లకు ఎగుమతి అవుతాయి. తద్వారా సుజుకి ఎలక్ట్రిక్ వాహనాల ప్రపంచ తయారీ కూడలిగా భారత్ ప్రాచుర్యంలోకి వస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 2012లో ఈ ప్లాంటుకు శంకుస్థాపన చేశారు. భారత్‌లో ప్రజాస్వామిక బలం, జనసంఖ్య లబ్ధి, నిపుణ కార్మికశక్తి భారీగా ఉన్నాయని ఆయన చెప్పారు. భారత్ భాగస్వాములకు ఇవన్నీ ఎంతో ప్రయోజనకరం కాగలవని తెలిపారు. సుజుకి సంస్థ భారత్‌లో వాహనాలను ఉత్పత్తి చేస్తూ స్వదేశమైన జపాన్‌కు ఎగుమతి చేస్తున్నదని, ఇది రెండు దేశాల స్నేహబంధం బలానికి చిహ్నమని పేర్కొన్నారు. దీంతోపాటు అంతర్జాతీయ కంపెనీలకు భారత్‌పై ఇనుమడిస్తున్న విశ్వాసానికి తార్కాణమని వ్యాఖ్యానించారు.*

ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటం కోసం ‘క్యూఆర్’ కోడ్‌ను స్కాన్ చేయండి

- ‘టీడీఎస్‌జీ’ లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంటులో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించడం ద్వారా భారత బ్యాటరీ తయారీ వ్యవస్థ తదుపరి దశకు ప్రధానమంత్రి శ్రీకారం చుట్టారు.
- ఇది తోషిబా, డెన్సో, సుజుకి సంస్థల ఆధ్వర్యంలో నడిచే సంయుక్త సంస్థ.
- ఎలక్ట్రిక్ వాహన వ్యవస్థలో బ్యాటరీలు అత్యంత కీలక భాగం.
- కొన్నేళ్ల కిందటిదాకా భారత్ బ్యాటరీల దిగుమతిదారుగా ఉండేది. కానీ, దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ బలోపేతం కావాలంటే బ్యాటరీల తయారీని కూడా మనమే చేపట్టడం అవశ్యం.
- ఈ దృక్కోణంతోనే ‘టీడీఎస్‌జీ’ బ్యాటరీ ప్లాంటుకు 2017లో పునాది రాయి పడింది. ఇకపై 3 జపాన్ కంపెనీలు సంయుక్తంగా తొలిసారి భారత్‌లో బ్యాటరీ సెల్స్ తయారు చేస్తాయి.
- బ్యాటరీ సెల్ ఎలక్ట్రోడ్‌లు కూడా భారత్‌లోనే తయారవుతాయి.
- దేశ స్వావలంబనకు ఇది కొత్త శక్తినిస్తూ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహన వాణిజ్యానికి మరింత ఊపునిస్తుంది.

మరొకరు చరఖాధారి.. అంటే- సబర్మతి సాధువు, జాతిపిత మహాత్మాగాంధీ” అని అభివర్ణించారు.

దేశాన్ని, సమాజాన్ని ఎలా రక్షించాలో సుదర్శన చక్రధారి నేర్పాడని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం శౌర్యపరాక్రమాలు సుదర్శన చక్రధారి మనకిచ్చిన సంకల్ప శక్తికి చిహ్నమని చెప్పారు. ఇక చరఖా చక్రధారి ‘స్వదేశీ’ ద్వారా దేశ సౌభాగ్యానికి మార్గనిర్దేశం చేశారని గుర్తుచేశారు. ప్రపంచం నేడు స్వార్థ రాజకీయ-ఆర్థిక శకంలో పయనిస్తున్న నేపథ్యంలో గాంధీ పుట్టిన ఈ నేల మీదినుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు మళ్లీ ‘స్వదేశీ’ పిలుపునిచ్చారు. చిన్న వ్యాపారులు, దుకాణదారులు, రైతులు, పశుపోషకులకు ఎలాంటి హాని వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం కాపాడుతుందని హామీ ఇచ్చారు. ఎన్ని రకాలు ఒత్తిడులు వచ్చినా ఎదురొడ్డి నిలిచేలా శక్తియుక్తులు పెంచుకుంటామని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటం కోసం ‘క్యూఆర్’ కోడ్‌ను స్కాన్ చేయండి



# కోల్‌కతా అభివృద్ధికి సరికొత్త ఉత్తేజం ఇచ్చిన మెట్రో

***భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలు లిఖించిన ఘనమైన వారసత్వం పశ్చిమ బెంగాల్ సొంతం. అంతే కాదు, సుసంపన్న భవిష్యత్తుకు పునాది వేస్తున్న రాష్ట్రం కూడా. కేంద్ర ప్రభుత్వం దేశ తూర్పు వైపు నుంచి భారత దేశాభివృద్ధికి తీసుకున్న తీర్మానంలో 'వికసిత్ బెంగాల్' చేర్చేందుకు ఇదే కారణం. ఈ దార్శనికతతో, గత పదకొండేళ్లలో, కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లో ఆధునిక మౌలిక సదుపాయాల అనుసంధానత కోసం కృతనిశ్చయంతో పనిచేసింది. ఆగస్టు 22న, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో అడుగు ముందుకు వేసి, కోల్‌కతా మెట్రో రైలులోని మూడు కొత్త విభాగాలతో సహా రూ.5,200 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను అందించారు...***

దేశ రాజధాని దిల్లీలోని రద్దీగా ఉండే ప్లాట్‌ఫామ్‌ల నుండి మొదలుకొని సూరత్, భోపాల్ రైల్వే లైన్ల వరకు, మెట్రో నిశ్శబ్దంగా నవ భారతంలో విస్తరిస్తూ వస్తోంది. ఇది వేగవంతమైనది, పరిశుభ్రమైనది. ఇది దేశ భవిష్యత్తుకు జీవనాడి, దీనిని ప్రజా రవాణాకు వెన్నెముకగా మార్చాలని దేశం భావిస్తోంది. భారతదేశంలో తొలి మెట్రో నెట్‌వర్క్ కలిగి ఉన్న నగరంగా ప్రసిద్ధి చెందిన పశ్చిమ బెంగాల్, ఇప్పుడు మెట్రోను తన ప్రజా రవాణాకు వెన్నెముకగా మార్చడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోల్‌కతా మెట్రోలోని 3 కొత్త విభాగాలను జాతికి అంకితం చేశారు. ఏడు కొత్త స్టేషన్లను అనుసంధానించే ఈ విభాగాల మొత్తం పొడవు 13.61 కి.మీ. హౌరా స్టేషన్‌కు అనుసంధానించే సబ్‌వే ప్రారంభోత్సవంతో పాటు, 6 లేన్ల ఎలివేటెడ్ కోనా ఎక్స్‌ప్రెస్‌వేకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు.

పశ్చిమ బెంగాల్‌కు అధునాతన ప్రయాణ సదుపాయలను, అనుసంధానతను పెంచేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టుల అంకితోత్సవ కార్యక్రమంలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. నవ భారతదేశ నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాముఖ్యతను ప్రధాని ప్రస్తావించారు. 2030 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో కోల్‌కతా వంటి నగరాల పాత్ర చాలా ప్రముఖమైనదని పేర్కొన్నారు. నేటి భారతదేశం నగరాలను ఎలా మారుస్తుందో చూపేందుకు ఇలాంటి నిర్ణయాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని మూడవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ ఇప్పుడు



## కోల్‌కతాలో మెట్రో కారిడార్ 7 సార్లు విస్తరణ

### ఊపందుకున్న రైల్వే ప్రాజెక్టులు, హైవే ప్రాజెక్టులు

కోల్‌కతాలో మెట్రో ప్రాజెక్ట్ 1972లో ప్రారంభమైంది, 1984లో, మొదట 3.4 కి.మీ లైన్‌లో సేవలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుండి, దాదాపు 70 కి.మీ మేర మెట్రో రైల్వే లైన్‌ను నిర్మించడం జరిగింది. 2027 నాటికి 130 కి.మీ మెట్రో నెట్‌వర్క్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.




- గత దశాబ్దంలో, పశ్చిమ బెంగాల్‌లో 4,400 కి.మీ పైచిలుకు పొడవైన, దాదాపు రూ. 68 వేల కోట్ల వ్యయంతో కూడిన 42 రైల్వే ప్రాజెక్టులకు పూర్తిగా లేదా పాక్షికంగా ఆమోదం లభించింది. వీటిలో 1702 కి.మీ పొడవైన మార్గాలు నిర్మాణం పూర్తయి ప్రారంభమయ్యాయి.
- పశ్చిమ బెంగాల్‌లో 286 కి.మీ జాతీయ రహదారికి సంబంధించిన 34 ప్రాజెక్టులకు పనులు జరుగుతున్నాయి. దీని ఖర్చు దాదాపు రూ. 10,900 కోట్లు.

**రోడ్డు, ట్రాక్, వాయు, జల మార్గాలలో పెరిగిన అనుసంధానత**

| రంగం | 2025-26 లో | 2013-14 లో |
|---|---|---|
| మెట్రో | 24 నగరాలు<br>1,050 కి.మీ. పొడవు | 5 నగరాలు<br>248 కి.మీ. పొడవు |
| మెట్రో నిర్మాణం | నెలకు 6 కి.మీ | నెలకు 680 మీటర్లు |
| మెట్రో ప్రయాణికులు | రోజుకు 1.12 కోట్లు | రోజుకు 28 లక్షలు |
| రైల్వే లైన్ విద్యుద్ధీకరణ | 40 వేల కి.మీ పైచిలుకు | 20వేల కి.మీలు |
| విమానాశ్రయాలు | 160 | 74 |
| నీటి మార్గాలు | 30 | 3 |



### అత్యాధునిక రవాణా సదుపాయలకు లైఫ్ లైన్

- కోల్‌కతా మెట్రోకు ఇచ్చిన 3 కొత్త విభాగాలలో ఎస్‌ప్లెండ్-సీల్దా మధ్య 2.45 కి.మీ, నోపారాను- జై హింద్ విమానాశ్రయానికి అనుసంధానించే 6.77 కి.మీ, రూబీ-బెలెఘాటా మధ్య 4.39 కి.మీ ఉన్నాయి.
- నోపారా-జై హింద్ విమానాశ్రయ రైల్వే లైన్ ద్వారా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం మొదటిసారిగా మెట్రో సేవకు నేరుగా అనుసంధానించనున్నారు. కొత్త మార్గాల ద్వారా, మెట్రో ఇప్పుడు ఆ ప్రాంతాలకు చేరుకోగలదు, గతంలో రోడ్డు మార్గంలో చేరుకోవడానికి 45 నిమిషాల నుండి 1 గంట సమయం పట్టేది.
- రూ. 1,200 కోట్ల పైచిలుకు వ్యయంతో నిర్మించనున్న 7.2 కి.మీ పొడవైన ఆరు లేన్ల ఎలివేటెడ్ కోనా ఎక్స్‌ప్రెస్‌వే, హౌరా, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలు, కోల్‌కతా మధ్య అనుసంధానతను పెంచుతుంది.

### భారతదేశ యువతకు దేశ వనరులపై హక్కు ఉంది

ప్రధానమంత్రి మోదీ కూడా జనాభా ఎదుర్కొంటున్న సవాళ్లు, చొరబాటుదారుల గురించి తన ఆందోళనను వ్యక్తం చేశారు. నేడు, అభివృద్ధి చెందిన దేశాలుగా పిలుస్తున్న, వనరులకు సైతం కొరత లేని దేశాలలో, చొరబాటుదారులకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని ప్రధాని అన్నారు. భారతదేశంలో పరిమిత వనరులు ఉన్నాయి. మన యువతకు మనం ఉపాధి కల్పించాలి. మన యువత నుండి ఉపాధిని లాక్కుంటూ, మన సోదరీమణులు, బిడ్డలను హింసిస్తున్న చొరబాటుదారులను మన దేశంలోకి అనుమతించమని ప్రధాని అన్నారు.

భారతదేశంలో ఉందని చెప్పేందుకు ప్రతి భారతీయుడు గర్వంగా భావిస్తాడు.

ఈ 21వ శతాబ్దపు భారతదేశానికి, 21వ శతాబ్దపు రవాణా వ్యవస్థ అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అందువల్ల, నేడు మనం దేశంలో రైలు నుండి రోడ్డు వరకు, మెట్రో నుండి విమానాశ్రయం వరకు ఆధునిక రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేస్తూ వాటిని అనుసంధానిస్తున్నాం అని అన్నారు.

వంద శాతం విద్యుద్దీకరణ జరిగిన రాష్ట్రాల సరసన నేడు పశ్చిమ బెంగాల్ కూడా చేరింది. పురులియా – హౌరా ల మధ్య మేము(ఎంఈఎంయూ) రైలు కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్‌ను భారత ప్రభుత్వం నెరవేర్చింది. పశ్చిమ బెంగాల్‌లోని వివిధ మార్గాల్లో 9 వందే భారత్ రైళ్ల నిర్వహణతో పాటు, 2 అమృత్ భారత్ రైళ్లు కూడా నడుస్తున్నాయి.

కోల్‌కతాలో జరిగిన మరో బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ సామర్థ్యం పెరగనంత వరకు, వికసిత భారత్ ప్రయాణం విజయవంతం కాదని అన్నారు. మేము అంటున్నాము, , बांग्लार उदोय तबेई, विकोशितो भारोतेर जॉय ! అని మేము అంటున్నాం, అందుకే గత పదకొండేళ్లలో, కేంద్ర ప్రభుత్వం ఇక్కడి అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించింది.●

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమం కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.*

# అభివృద్ధి చెందిన దేశానికి పునాది ఆత్మనిర్భర్ భారత్



"సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రంతో, భారత్ నెమ్మదిగా వృద్ధి చెందుతూ నేడు ప్రపంచానికి సహాయం చేసే స్థితికి చేరుకుంది.

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

***భారతదేశ ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచ వేదికపై ఒక బలమైన శక్తి. ప్రపంచంలోని అనేక దేశాలు ఆర్థిక అనిశ్చితిని ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశం అద్భుతమైన స్థిరత్వంతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. గత దశాబ్దంలో భారత ప్రభుత్వం అమలు చేసిన అనేత దార్శనిక విధానాల ఫలితంగా ఈ స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశానికి పెరుగుతున్న డిమాండ్ ఫలితంగా, ప్రపంచ వృద్ధికి భారతదేశం సహకారం త్వరలో 20 శాతానికి చేరుకుంటుందని నిపుణులు ఇప్పుడు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 23న జరిగిన ఎకనామిక్ టైమ్స్ ప్రపంచ నేతల సదస్సులో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగించారు. సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మూడు మంత్రాలతో అభివృద్ధి చెందుతున్న భారత్ కాల గమనాన్ని కూడా మార్చగల శక్తి దేశానికి ఉందని అన్నారు...***

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే, భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి. త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశలో పయనిస్తోంది. ఆగస్టు 23న ఢిల్లీలో జరిగిన ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక అంశాలు పటిష్టంగా ఉన్నప్పుడు, దాని ప్రభావం అన్ని రంగాలలో కనిపిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతున్న కొద్దీ, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఈ గణాంకాల నుండి కూడా దీనిని మనం అర్థం చేసుకోవచ్చు. జూన్ నెలలో, ఈపీఎఫ్ఓ డేటాబేస్‌లో 22 లక్షల ఉద్యోగాలు నమోదయ్యాయి. ఇది ఒక నెలలో నమోదైన అత్యధిక సంఖ్య. భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం 2017 తర్వాత అత్యల్ప స్థాయిలో ఉంది. భారతదేశ విదేశీ మారక నిల్వలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.2014 సంవత్సరంలో భారతదేశ సౌర పీవీ మాడ్యూల్ తయారీ సామర్థ్యం దాదాపు 2.5 గిగావాట్లు ఉండేది. ప్రస్తుతం ఆ సామర్థ్యం 1000 గిగావాట్లకు చేరుకుంది.

ఢిల్లీ విమానాశ్రయం ప్రపంచ అత్యున్నత విమానాశ్రయాల హండ్రెడ్ మిలియన్ ప్లస్ క్లబ్‌లోకి కూడా ప్రవేశించింది. నేడు, ఈ విమానాశ్రయ వార్షిక ప్రయాణీకుల నిర్వహణ సామర్థ్యం పది కోట్లకు పైగా ఉంది. ప్రపంచంలోని ఆరు విమానాశ్రయాలు మాత్రమే ఈ ప్రత్యేక క్లబ్‌లో భాగమయ్యాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మనం వాడుక భాషలో సాధారణంగా వాడే ‘ ఎక్కాల్సిన బస్సును మిస్సయ్యాం’ అనే పదబంధాన్ని ప్రస్తావిస్తూ, అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోతే అవి చేజారిపోతాయని అన్నారు. దేశంలో ఇదివరకు పాలించిన ప్రభుత్వాలు సాంకేతికత, పరిశ్రమ రంగాల్లో ఇటువంటి అనేక అవకాశాలను కోల్పోయాయి. ఇది ఎవరినీ విమర్శించడం కాదని, ప్రజాస్వామ్యంలో, తులనాత్మక విశ్లేషణ తరచుగా పరిస్థితిని మరింత సమర్థవంతంగా స్పష్టం చేయడానికి సహాయపడుతుందని ప్రధాని అన్నారు. 2014 తర్వాత, భారతదేశం తన విధానాన్ని మార్చుకుంది, ఇప్పుడు ఏ అవకాశాన్ని కోల్పోకూడదని నిశ్చయించుకుంది. భారతదేశం ‘భారత్‌లో తయారీ’ 5జీ ని నిర్మించడమే కాకుండా దేశవ్యాప్తంగా అత్యంత వేగంగా అమలు చేసింది. ఇప్పుడు భారతదేశం మేడ్–ఇన్–ఇండియా 6జీ టెక్నాలజీపై వేగంగా పనిచేస్తోంది. సెమీకండక్టర్ సంబంధిత సంస్థలు భారతదేశంలో ఏర్పాటు అవుతున్నాయి. ఒక పెద్ద ముందడుగు వేసి సాగాలన్నది భారతదేశ లక్ష్యం. దేశంలో సంస్కరణలు ఎటువంటి బలవంతం ద్వారా కానీ సంక్షోభం ద్వారా నడవవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సంస్కరణలు భారతదేశ నిబద్ధత, దృఢ నిశ్చయానికి ప్రతిబింబంగా పేర్కొన్నారు. అనవసరమైన చట్టాలను రద్దు చేయడం, నియమాలు, విధానాలను సరళీకృతం చేయడం వంటి ప్రభుత్వ ప్రధాన చర్యలను ప్రస్తావిస్తూ, వివిధ ప్రక్రియలను, వాటికి సంబంధిత ఆమోదాలను డిజిటలైజ్ చేస్తున్నట్లు ప్రధానమంత్రి వివరించారు. అనేక నిబంధనలను నేరరహితం చేస్తున్నారు. ధరలు కూడా తగ్గేలా జీఎస్టీ వ్యవస్థ సరళీకృతం కానుంది.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారతదేశం పూర్తిగా కట్టుబడి ఉంది. అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాది ఆత్మనిర్భరత కలిగిన దేశంగా అవతరించడం, దీనిని మూడు ప్రమాణాల ఆధారంగా అంచనా వేయాలి. అవి వేగం, స్థాయి, పరిధి. ప్రపంచమంతా ఎదుర్కొన్న కోవిడ్ మహమ్మారి సమయంలో భారతదేశం ఈ మూడు రంగాల్లోనూ అద్భుతంగా ప్రదర్శించింది. ఈ సమయంలో, నిత్యావసర వస్తువులకు డిమాండ్ అకస్మాత్తుగా పెరిగి, ప్రపంచ సరఫరా నిలిచిపోయినప్పుడు, దేశీయంగా నిత్యావసర వస్తువులను తయారు చేయడానికి భారతదేశం అనేక నిర్ణయాత్మక చర్యలు తీసుకుంది. విద్యుత్ శక్తి రంగంలో భారతదేశం యొక్క వేగం, స్థాయి, పరిధిని ప్రపంచం పరిశీలిస్తోంది. భారతదేశం 2030 నాటికి తన మొత్తం విద్యుత్ సామర్థ్యంలో 50 శాతం శిలాజేతర ఇంధనం నుండి ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది అనుకున్నదాని కంటే ఐదు సంవత్సరాల ముందుగానే సాధించింది. ●

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.*

## స్వయం సమృద్ధితో ప్రపంచ అవసరాలను తీరుస్తున్న భారత్...

### భారతదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు



స్వాతంత్ర్యానంతర 65 ఏళ్లలో సుమారు **₹35,000** కోట్లు నమోదయ్యాయి.

ఇప్పుడు అది **₹3.25** లక్షల కోట్లకు పెరిగింది

### భారతదేశ ఆటోమొబైల్ ఎగుమతులు



గతంలో ఏడాదికి **₹50,000** కోట్లు.

ఇప్పుడు అది ఒక ఏడాదిలోనే **₹1.5** లక్షల కోట్లకు పెరిగింది.

- 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయడం ద్వారా భారతదేశం మరో మైలురాయిని సాధించనుంది.
- 2014తో పోలిస్తే పరిశోధనాభివృద్ధిపై ఖర్చు రెట్టింపు కంటే ఎక్కువైంది, దాఖలు చేసిన పేటెంట్ల సంఖ్య 17 రెట్లు పెరిగింది.
- ఆత్మనిర్భరతతో భారత్ ప్రపంచ అవసరాలను తీరుస్తోంది.
- రూ. 1 లక్ష కోట్ల విలువైన పరిశోధన, ఆవిష్కరణ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది.
- గత సంవత్సరం, భారతదేశం రూ. 4 లక్షల కోట్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసింది.
- గత సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వేసుకున్న 800 కోట్ల టీకా డోసుల్లో, 400 కోట్లు భారతదేశంలోనే తయారు అయ్యాయి.



### భారత అంతరిక్ష మిషన్‌లు

1979 నుంచి 2014 వరకు **42 మిషన్లను** ప్రయోగించింది.

గత పదకొండేళ్లలో **60కి పైగా** మిషన్లను విజయవంతంగా పూర్తి చేసింది.

2014 కు ముందు దేశంలో ఒకే అంకుర సంస్థ ఉండేది, ప్రస్తుతం ఆ సంఖ్య **300** పైచిలుకు.




**లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్:** జనవరి 13, 2023న, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంవి గంగా విలాస్ క్రూయిజ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఇది వారణాసి నుండి దిబ్రూఘర్ వరకు ప్రపంచంలోనే అతి పొడవైన నదీ ప్రయాణం చేసే ఓడ. ఇది దేశంలోని ఐదు రాష్ట్రాలు, బంగ్లాదేశ్ లలో 27 నదీ వ్యవస్థలను, 3,200 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఈ చారిత్రాత్మక ప్రయాణం లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది.

(*ప్రాతినిధ్య పటం)

# భారతదేశంలో క్రూయిజ్ టూరిజంకు ఒక కొత్త ఉత్సాహం

***దాదాపు 7,500 కి.మీ పొడవైన తీరప్రాంతం, 20 వేల కి.మీ పొడవైన జలమార్గ నెట్‌వర్క్ భారతదేశం సొంతం. దేశం వేగవంతమైన పురోగతి కోసం దానిని పూర్తిగా ఉపయోగించుకునే శక్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ లక్ష్యంతో, 'క్రూజ్ భారత్ మిషన్' ఐదేళ్ల లక్ష్యంతో ప్రారంభమైంది. క్రూయిజ్ టూరిజం అంటేనే ఒకప్పుడు ఖర్చుతో కూడుకున్న విలాసవంతమైనదిగా పరిగణించబడేది. ప్రస్తుతం జాతీయ-అంతర్జాతీయ అనుసంధానత, ప్రపంచ స్థాయి ఆతిథ్య సౌకర్యాలు, వినోదంతో క్రూయిజ్ టూరిజాన్ని సామాన్యులకు చేరువ చేస్తూ సంస్కృతిని ప్రోత్సహిస్తోంది.***

*ఈ సెప్టెంబర్ 30 'క్రూజ్ భారత్ మిషన్' ఏడాది పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో, భారతదేశంలో క్రూయిజ్ పర్యాటకంలో కొత్త శకం ఎలా ఊపందుకుంటుందో తెలుసుకుందాం...*

మన దేశంలోని నదులపై ఒకప్పుడు పెద్ద నౌకలు తిరిగేవి, కానీ స్వాతంత్ర్యం తర్వాత, ఈ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడు, దశాబ్దాల తర్వాత, కొత్త విధానంతో, నవ భారతం తన వారసత్వాన్ని అభివృద్ధితో అనుసంధానిస్తూ పునరుజ్జీవన నూతన అధ్యాయాన్ని లిఖిస్తోంది. గత పదకొండేళ్లలో, రోడ్లు, రైలు, వాయు మార్గాల వంటి జలమార్గాలను బలోపేతం చేయడంపై అభివృద్ధి పనులు జరిగాయి. ఇప్పుడు దాని పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో, క్రూయిజ్ భారత్ మిషన్ సముద్ర ప్రయాణాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. భారతదేశంలోని అందమైన ప్రదేశాల అనుభవాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశాన్ని ప్రపంచ క్రూయిజ్ పర్యాటక కేంద్రంగా మారుస్తోంది. ఐదేళ్లలో 10 సముద్ర క్రూయిజ్ టెర్మినల్లు, 100 నదీ క్రూయిజ్ టెర్మినల్లు, 5 మెరీనాలను స్థాపించడం ఈ మిషన్ లక్ష్యం. గత దశాబ్దంతో పోల్చినట్లయితే, సముద్ర క్రూయిజ్ ప్రయాణీకుల సంఖ్య దాదాపు 400 శాతం పెరిగింది. 2047 నాటికి ఈ సంఖ్య 50 లక్షలకు చేరుకుంటుందని కేంద్ర ప్రభుత్వం విశ్వసిస్తోంది.

ఇప్పటివరకు, 9 రాష్ట్రాలను కలుపుకొని 13 జాతీయ జలమార్గాలలో 15 నదీ క్రూయిజ్ సర్క్యూట్లు ప్రారంభించారు. ఈ మిషన్ 14 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో 51 నదీ క్రూయిజ్ సర్క్యూట్లను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాలతో భారతదేశాన్ని




**ప్రజాదరణ పొందుతున్న క్రూయిజ్ ప్రయాణాలు**

2015 -2025 మధ్య కాలంలో క్రూయిజ్ ప్రయాణికుల సంఖ్య దాదాపు 400 శాతం పెరిగింది. ఇది మాత్రమే కాదు, 2013-14లో మూడు జలమార్గాలలో కేవలం 5 నౌకలతో పోలిస్తే 2024- 25లో 13 జాతీయ జలమార్గాలలో 25 నౌకలతో నది క్రూయిజ్ కార్యకలాపాలు వేగవంతమయ్యాయి. 2014లో జలమార్గాల సంఖ్య కేవలం 5 మాత్రమే, అయితే నేడు 24 రాష్ట్రాల్లో 111 జాతీయ జలమార్గాలను అభివృద్ధి చేయడానికి పని జరుగుతోంది.

### క్రూయిజ్ భారత్ మిషన్ 2029 లక్ష్యాలు

క్రూయిజ్ రంగంలో **4** లక్షల ఉద్యోగాల కల్పన. తొలి లక్ష్యం లక్ష ఉద్యోగాలు

ప్రస్తుతం ఉన్న 5 లక్షల నదీ క్రూయిజ్ ప్రయాణికుల సంఖ్య భవిష్యత్తులో **15** లక్షలకు చేరుకోవడం

భవిష్యత్తులో **10** లక్షల సముద్ర క్రూయిజ్ ప్రయాణికులు, ప్రస్తుతం 5 లక్షల నుండి గణనీయంగా పెరుగుదల

- భవిష్యత్తులో 10 అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్స్ నిర్మాణం; ప్రస్తుతం 2 ఉన్నాయి.
- భవిష్యత్తులో 100 నది క్రూయిజ్ టెర్మినల్స్ నిర్మాణం; ప్రస్తుతం, 50 అందుబాటులో ఉన్నాయి.

> **“జలమార్గాలు పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా డబ్బును కూడా ఆదా చేస్తాయి. జలమార్గాల ద్వారా రవాణా ఖర్చు రోడ్డు మార్గం కంటే రెండున్నర రెట్లు తక్కువ, రైలు మార్గం కంటే మూడింట ఒక వంతు తక్కువ అని ఒక అధ్యయనం తెలుపుతోంది. జలమార్గాల ద్వారా ఎంత ఇంధనం ఆదా అవుతుందో, ఎంత డబ్బు ఆదా అవుతుందో మీరు ఊహించవచ్చు.**
>
> **నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

## క్రూయిజ్ భారత్ మిషన్ 3 దశల ప్రణాళిక

- **ఫేజ్ 1 (అక్టోబర్ 2024 నుంచి సెప్టెంబర్ 2025):** మార్కెట్ పరిశోధన, మాస్టర్ ప్లానింగ్, పొరుగు దేశాలతో క్రూయిజ్ భాగస్వామ్యాలతో ప్రస్తుత టెర్మినల్ల ఆధునీకరణ.
- **ఫేజ్ 2 (అక్టోబర్ 2025 నుంచి మార్చి 2027):** పర్యాటక సామర్థ్యం ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి కొత్త క్రూయిజ్ టెర్మినల్లను అభివృద్ధి చేయడం.
- **ఫేజ్ 3 (ఏప్రిల్ 2027 నుంచి మార్చి 2029):** భారత ఉపఖండ వ్యాప్తంగా క్రూయిజ్ సర్క్యూట్‌లను అనుసంధానించడం.

## క్రూయిజ్ పర్యాటకాన్ని ప్రోత్సహక చర్యలు

- పోర్టులలో ప్లాట్‌ఫారమ్‌లను అందించేందుకు ప్రాధాన్యత.
- పోర్ట్ ఛార్జీలు, ప్రయాణికుల ఛార్జీల పరంగా హేతుబద్ధమైన సుంకం. పోర్ట్ టారిఫ్‌లో 10 శాతం నుండి 30 శాతం వరకు తగ్గింపు.
- విదేశీ క్రూయిజ్ నౌకలకు కాబోటేజ్ రద్దు చేశారు, ఇది భారతీయ పౌరులను దేశంలోని ఒక ఓడరేవు నుండి మరొక ఓడరేవుకు రవాణా చేయడానికి వీలు కల్పిస్తుంది.
- ఈ-వీసా, ఆన్-అరైవల్ వీసా సౌకర్యాలను పొడిగించారు.
- ఈ-ల్యాండింగ్ కార్డ్ ప్రవేశపెట్టారు, క్రూయిజ్ ప్రయాణ ప్రణాళికలోని అన్ని పోర్టులకు ఇది వర్తిస్తుంది.
- హేతుబద్ధీకరించిన క్రూయిజ్ టారిఫ్ లను ప్రవేశపెట్టారు.

ఆకర్షణీయమైన క్రూయిజ్ పర్యాటక గమ్యస్థానంగా మార్చడం ఈ కార్యక్రమ లక్ష్యం. తద్వారా ఎక్కువ విదేశీ పర్యాటకులను భారతదేశం వైపు ఆకర్షించవచ్చు. అలాగే, భారతీయ పర్యాటకులలో క్రూయిజ్ షిప్పింగ్‌పై ప్రాచుర్యం తీసుకురావచ్చు.

వారణాసి నుండి హల్దియా వరకు ఒకటవ జాతీయ జలమార్గం (1,390 కి.మీ)లో భారతదేశ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ప్రాధికార సంస్థ అంతర్గత నౌకల ప్రయాణాలను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ గుండా వెళుతున్న ఈ జలమార్గంలో 4,229 నౌకలు ప్రయాణిస్తున్నాయి.

## దేశంలోని 6 ప్రధాన ఓడరేవులలో క్రూయిజ్ టెర్మినళ్లు

దేశంలో ప్రస్తుతం 6 ప్రధాన ఓడరేవులు ఉన్నాయి. అవి మహారాష్ట్రలోని ముంబయి ఓడరేవు, గోవాలోని మోర్ముగావ్, కేరళలోని కొచ్చి, తమిళనాడులోని చెన్నై, కర్ణాటకలోని న్యూ మాంగళూర్ ఓడరేవు, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం. అదే విధంగా పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్, నికోబార్ దీవుల్లోని శ్రీ విజయపురంలో క్రూయిజ్ సౌకర్యాలు ఉన్నాయి. అదే సమయంలో, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 11 రాష్ట్రాల్లో 29 జాతీయ జలమార్గాలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 3 జాతీయ జలమార్గాలు ప్రత్యేకంగా క్రూయిజ్ కోసమే అంకితం చేశారు. ●



## పీఎం జన్‌ధన్

# పేదరికాన్ని నిర్మూలించేందుకు అణగారిన వర్గాలకు సాధికారత



*“పేదలు జన్‌ధన్ ఖాతాలు తెరిచినప్పుడు, అది వారికి కేవలం బ్యాంకు ఖాతా మాత్రమే కాదు... బ్యాంకులు వారి కోసం తలుపులు తెరిచి ఉన్నాయనే ఆత్మగౌరవాన్ని పేదలకు ఇచ్చింది. వారు బ్యాంకుకు వెళ్లి టేబుల్ మీద చేయి పెట్టి మాట్లాడగలరు, ఈ విశ్వాసాన్ని మేము నింపాము.”*

***79వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట ప్రాకారాల నుండి గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలికిన ఈ మాటలు ఇవి. ప్రజలు తమ బ్యాంకు ఖాతాతో పాటు పొందిన ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకోవడానికి ఈ మాటలు సరిపోతాయి. 2014 సంవత్సరంలో ప్రారంభించబడిన ఈ జన్‌ధన్ పథకం ద్వారా, ఇప్పటివరకు 56 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరవడమే కాకుండా, ఇది కోట్లాది మంది దేశ పౌరులకు నూతన అభివృద్ధి అవకాశాలు, ఆర్థిక సాధికారతకు ద్వారాలను తెరిచింది...***

దశాబ్దాలుగా చేసిన నిర్లక్ష్యం, తప్పుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా, పేదలు ఒక ఆత్మన్యూనతా భావానికి లోనయ్యారు. పేదల పేరుతో బ్యాంకులను జాతీయం చేశారు, కానీ దేశ జనాభాలో 40 శాతం మందికి బ్యాంకు ద్వారాలు మూసివేయబడ్డాయి. ప్రతి కష్టంలోనూ సహాయం కోరుతూ, ప్రతి అవసరానికి ఇతరులపై ఆధారపడి, సమాజం పేదలను ప్రభుత్వ బాధ్యతగా భావించి, వారికి వెన్నుచూపింది. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డులు, బీమా, పెన్షన్లు వంటి సేవలు పేదలకు కాకుండా, ధనికులకు మాత్రమే పరిమితమయ్యాయి. కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్‌ధన్ యోజనను ప్రారంభించి నిరాశలో ఉన్న వారికి, గాఢ చీకటిలో ఒక ఆశను రగిలించారు. ఈ పథకం ద్వారా పేదల కల నిజమవడం ప్రారంభమైంది. బ్యాంక్ మిత్ర, బ్యాంక్ సఖిలు స్వయంగా, ప్రతి పట్టణానికి, గ్రామానికి, పేదల వద్దకే వద్దకు వెళ్లడం ప్రారంభించారు. బ్యాంకులో పేదలు జీరో-బ్యాలెన్స్ జన్‌ధన్ ఖాతా తెరిచినప్పుడు, ఆ కుటుంబాల జీవితాలు మారిపోయాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్‌ధన్ ఖాతాల పాస్‌బుక్‌ను అందజేసి పేదరికంపై పోరాటంలో పేదలు, అణగారిన వర్గాల్లో యోధులను తయారు చేశారు.

జన్‌ధన్ ఖాతా తెరవడం ద్వారా పేదలకు రూపే కార్డు లభించింది. అటల్ పెన్షన్ యోజన వృద్ధాప్యంలో పెన్షన్ భద్రతను అందిస్తోంది. బీమా ఇకపై ధనికుల హక్కు కాదు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పేద కుటుంబాలకు బీమా రక్షణ, కష్ట సమయాల్లో సహాయం అందించేందుకు వారికి కచ్చితమైన హామీని అందించాయి.

జన్‌ధన్ యోజన దేశంలో నిజమైన సామ్యవాదానికి ఒక మంచి

# ఒక బ్యాంకు ఖాతా, సౌకర్యాలు అనేకం

- ఇప్పుడు డబ్బులను వంటింటి డబ్బాల్లో దాచనకర్లేదు. బ్యాంకులోనే సురక్షితంగా ఉంటాయి. రుపే కార్డు ఆర్థిక భద్రతను, సౌకర్యాన్ని అందిస్తుంది. ఇప్పుడు వడ్డీ వ్యాపారుల బారి నుండి విముక్తి లభించింది.
- 'బ్యాంక్ మిత్ర' ద్వారా బ్యాంకింగ్ సేవలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి, దీని కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్థిక సహాయం పొందుతున్నారు.
- ఇప్పుడు, చెల్లింపునకు నగదు అవసరం లేదు, మొబైల్ ఫోన్ ఉంటే సరిపోతుంది. యూపీఐ లావాదేవీలను సులభతరం, సురక్షితం చేసింది.
- పొదుపులో పెరుగుదల: బ్యాంకులో జమ చేసిన మొత్తం, ప్రభుత్వం నుండి ప్రత్యక్ష ప్రయోజన బదిలీ కారణంగా, గృహ పొదుపులు కూడా పెరిగాయి.
- ఆర్థిక సమ్మిళితం: మహిళా ఖాతాదారులు + సమీప బ్యాంకింగ్ వ్యవస్థలు అట్టడుగు స్థాయిలో మహిళలకు సాధికారత కల్పించాయి.
- సుపరిపాలనపై నమ్మకం: జేఏఎం విప్లవంలో, ఆధార్, మొబైల్‌తో జన్‌ధన్ ఖాతాల అనుసంధానం ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలు దేశంలోని చిట్టచివరి వరకు చేరుకున్నాయి.
- జామ్ ట్రినిటీ మధ్యవర్తులను తొలగించింది. 320 కి పైగా పథకాల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు రూ. 45 లక్షల కోట్లకు పైగా నేరుగా బదిలీ అవుతోంది. దేశం రూ. 4.3 లక్షల కోట్లు ఆదా చేసింది.

## అందుబాటులో బ్యాంకులు

బ్యాంక్ మిత్ర + డిజిటల్ బ్యాంకింగ్ = యునిట్ ప్రతి గ్రామంలో బ్యాంకింగ్ యునిట్

- 21.6 లక్షలకు పైగా బ్యాంకింగ్ టచ్‌పాయింట్‌లతో, భారతదేశం 6 లక్షలకు పైగా గ్రామాలకు, అంటే 99.9% కి.మీ విస్తీర్ణంలో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చింది.

యూరోపియన్ యూనియన్ మొత్తం జనాభా కంటే ఎక్కువ ఖాతాలు

**56.21**

**కోట్ల జన్‌ధన్ ఖాతాలు తెరవబడ్డాయి.**

**38.71**

**కోట్ల రూపే డెబిట్ కార్డులు జారీ చేశారు.**

- 67% కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు గ్రామీణ, సెమీ-అర్బన్ బ్యాంకులలో తెరవబడ్డాయి.
- పట్టణ ప్రాంతాల్లో 18.69 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు
- 31.33 కోట్లు అంటే దాదాపు 56% జన్‌ధన్ ఖాతాలు మహిళలవే





(నోట్: అంకెలు కోట్లలో, 20 ఆగస్ట్ 2025 నాటికి)

> **ఆర్థిక మినహాయింపు నుండి సాధికారత వరకు! పీఎం జన్‌ధన్ యోజన దేశవ్యాప్తంగా జీవితాలను మార్చివేసింది. అణగారిన ప్రజలు ఆర్థికంగా అనుసంధానించినప్పుడు, మొత్తం దేశం కలిసి ముందుకు సాగుతుంది. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఇదే సాధించింది. ఇది ప్రజల గౌరవాన్ని పెంచింది, వారి విధిని వారే వ్రాసుకునే శక్తిని ఇచ్చింది.**
>
> నరేంద్ర మోదీ, **ప్రధానమంత్రి**

ఉదాహరణ. దేశంలో మతం, కులం, వర్గం వంటి అన్ని వివక్షతల నుండి విముక్తి పొందేందుకు సహాయపడ్డ విజయవంతమైన పథకమిది. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే భావనను ఈ పథకం వాస్తవికంగా గ్రహించింది. దశాబ్దాలుగా అణగారిన, దోపిడీకి గురైన వారు తమ హక్కులను పొందారు. దేశంలో కొత్త ఆత్మవిశ్వాసం మేల్కొంది. నేడు, గ్రామాల్లో ఐదు కిలోమీటర్ల పరిధిలో బ్యాంకింగ్ సేవలు చేరుతున్నాయి. ప్రజలు రూపే కార్డును సులభంగా ఉపయోగిస్తున్నారు. ప్రతి గ్రామంలో డిజిటల్ లావాదేవీలు ఇప్పుడు పెరిగాయి. ఈ ప్రయోజనాన్ని కొనసాగించడానికి జన్‌ధన్ ఖాతా ఉన్న ప్రతి వ్యక్తి తమ కేవైసీని మళ్ళీ పూర్తి చేసుకోవాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు.

# ప్రధాన అణు ఇంధన శక్తిగా
## ఆవిర్భవిస్తున్న భారత్

***ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం, పర్యావరణ సవాళ్ల పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ వేగవంతమైన చర్యలు చేపట్టేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా అణుశక్తిని స్థిరమైన అభివృద్ధికి శక్తివంతమైన మాధ్యమంగా పరిగణించింది. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం మొదలుకొని అంతర్జాతీయ సహకారం వరకు, భారత్ ఇప్పుడు స్వావలంబన చెందడమే కాకుండా ప్రపంచ అణు పటంలో కీలక పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 100 గిగావాట్ల అణుశక్తి సామర్థ్యాన్ని ఉత్పత్తి చేయటమే లక్ష్యంగా పెట్టుకుంది...***

భారత్ 2047 నాటికి అణుశక్తి సామర్థ్యాన్ని లక్ష్యంగా చేసుకుని, దేశ ఇంధన శక్తిలో అణుశక్తిని ప్రధానంగా నిలిపే దిశగా అడుగులు వేస్తోంది. ఇది ఇంధన విశ్వసనీయతను నిర్ధారించడంలో, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, స్వదేశీ అణు సాంకేతికత, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలపై దృష్టి సారించే వ్యూహాత్మక విధాన మార్పులతో పాటు మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెడుతున్నారు. ఇంధన భద్రతను, స్థిరత్వాన్ని సాధించడానికి అణుశక్తిని ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించి, ప్రభుత్వం వికసిత్ భారత్ కోసం అణుశక్తి మిషన్‌ను ప్రారంభించింది. ఈ నిర్ణయం దేశీయ అణు సామర్థ్యాలను పెంచడం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, చిన్న మాడ్యులర్ రియాక్టర్ల వంటి అధునాతన అణు సాంకేతిక పరిజ్ఞానాల విస్తరణను వేగవంతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో, ప్రభుత్వం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ప్రారంభించింది, ఇది చిన్న మాడ్యులర్ రియాక్టర్ల పరిశోధన, అభివృద్ధిపై దృష్టి పెట్టనుంది.



2033 నాటికి కనీసం ఐదు స్వదేశీ పరిజ్ఞానం, కార్యాచరణతో చిన్న మాడ్యులర్ రియాక్టర్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ మిషన్ కోసం ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించింది. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే భారతదేశ నిబద్ధతకు అనుగుణంగా ఈ మిషన్ రూపొందించారు. ఇది కర్బన ఉద్గారాలను తగ్గించడంలో, దేశ భవిష్యత్ ఇంధన డిమాండ్లను తీర్చడంలో ఒక మైలురాయిగా నిలువనుంది. అంతే కాకుండా, అణు ఇంధన మిషన్ అమలును సులభతరం చేయడానికి అణు ఇంధన చట్టం, అణు నష్టానికి పౌర బాధ్యత చట్టానికి సవరణలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ సవరణలు అణు విద్యుత్ ప్రాజెక్టులలో ప్రైవేట్ రంగ పెట్టుబడులను పెంచుతాయని భావిస్తున్నారు.

**లక్ష్యాల సాధనకు ప్రైవేట్ రంగంతో భాగస్వామ్యం**

- భారత్‌లో చిన్న రియాక్టర్లను స్థాపించడం.
- దేశంలో చిన్న మాడ్యులర్ రియాక్టర్లపై పరిశోధనాభివృద్ధి చేపట్టడం.
- అణుశక్తి కోసం కొత్త సాంకేతిక పరిజ్ఞానాల పరిశోధనాభివృద్ధి చేయడం.

అణు ఇంధన శక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, డాక్టర్ హోమీ బాబా ప్రారంభించిన భారతదేశ అణుశక్తి ప్రయాణం తరచుగా దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో సంశయశీలతను ఎదుర్కొంటుందని అన్నారు. దీనికి కారణం ప్రపంచవ్యాప్త నియంత్రణ విధానాలు, అణు విస్తరణపై అనవసర భయాందోళనలు ఉన్నాయి. అయితే, 2014 నుండి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం సమూల మార్పుకు లోనైంది. భారత అణుశక్తి కార్యక్రమం స్వచ్ఛమైన, స్థిరమైన విద్యుత్ ఉత్పత్తిలో కీలకమైన అంశంగా ఎక్కువ ఆమోదాన్ని పొందింది. గతంలో మాదిరిగా కాకుండా, 100 గిగావాట్ల అణు లక్ష్యం ప్రకటన ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కోలేదని డాక్టర్ సింగ్ అన్నారు. ఇది ప్రపంచ అణు సమాజంలో భారతదేశంపై పెరుగుతున్న విశ్వసనీయతను, అణు

## అణు విద్యుత్ రంగంలో ఇటీవలి అభివృద్ధి కార్యక్రమాలు

- **భారతదేశంలోని పురాతన యురేనియం గని, జాదుగూడ గనులు:** ప్రస్తుత గని లీజు ప్రాంతంలో, పరిసర ప్రాంతాల్లో కొత్త నిల్వలు పెద్ద ఎత్తున ఆవిష్కరణ. ఇది గని వయసును యాభై ఏళ్లకు పైగా పెంచుతుంది.
- **700 మెగావాట్ల పీహెచ్‌డబ్ల్యూఆర్ మొదటి రెండు యూనిట్లు:** వాణిజ్య కార్యకలాపాలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమయ్యాయి.
- **దేశంలోని మొట్టమొదటి ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (పీఎఫ్‌బీఆర్ 500 మెగావాట్లు):** 2024లో అనేక మైలురాళ్ళు సాధించాయి. వాటిలో ముఖ్యమైనవి ప్రాథమికంగా సోడియం నింపడం, నిండిన సోడియంను శుద్ధి చేయడం, నాలుగు సోడియం పంపులను (2 ప్రాథమిక సోడియం పంపులు, 2 ద్వితీయ సోడియం పంపులు) ప్రారంభించడం.
- **ఎన్‌పీసీఐఎల్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ):** దేశంలో అణు విద్యుత్ సౌకర్యాల అభివృద్ధి కోసం అనుబంధ సంయుక్త వెంచర్ ఒప్పందంపై సంతకం.
- 4 x 700 మెగావాట్ల పీహెచ్‌డబ్ల్యూఆర్ మహి-బన్స్వారా రాజస్థాన్ అణు విద్యుత్ ప్రాజెక్ట్‌తో సహా అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, యాజమాన్యం, నిర్వహణ.



# నూతన, పునరుత్పాదక ఇంధన రంగం ప్రధానాంశాలు

**రికార్డు స్థాయిలో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి**

**234.24**

గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం (8.78 జీడబ్ల్యూ అణు విద్యుత్ మినహా) సాధించబడింది. (ఆగస్టు 12, 2025 నాటికి)

**500**

గిగావాట్ల శిలాజేతర ఇంధన లక్ష్యం (2030 నాటికి)

- **జల విద్యుత్ సామర్థ్యం:** 12 ఆగస్టు 2025 నాటికి పెద్ద జల విద్యుత్ సామర్థ్యం 49.62 గిగావాట్లు, చిన్న జల విద్యుత్ సామర్థ్యం 5.10 గిగావాట్లు.
- **పవన విద్యుత్ సామర్థ్యం:** 12 ఆగస్టు 2025 నాటికి 51.67 గిగావాట్లు.

**ప్రపంచ సామర్థ్యం**

**పునరుత్పాదక ఇంధన సామర్థ్యం, పవన విద్యుత్‌లో భారతదేశం ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. సౌర విద్యుత్‌లో మూడవ స్థానంలో ఉంది.**



**సౌర సామర్థ్యం**

12 ఆగస్టు 2025 నాటికి 116.24 గిగావాట్లు. భారత్ మొత్తం పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో సౌరశక్తి మాత్రమే 48 శాతం వాటాను కలిగి ఉంది.

**పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన**

కోటి కుటుంబాలకు రూ.75,021 కోట్ల వ్యయంతో ప్రారంభించారు. 14 ఆగస్టు 2025 నాటికి దేశవ్యాప్తంగా 58.81 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ పథకం కింద మొత్తం 17.24 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరింది. రూ.9,841.77 కోట్ల సబ్సిడీ విడుదల చేశారు.

**వార్షిక అణు విద్యుత్ ఉత్పత్తిలో 60% పెరుగుదల**

| 2014-15 | 2024-25 |
|---|---|
| 35,592 మిలియన్ యూనిట్లు | 56,681 మిలియన్ యూనిట్లు |

**స్థాపిత అణు సామర్థ్యం**

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నిర్వహిస్తున్న 25 అణు రియాక్టర్లలో స్థాపిత అణు సామర్థ్యం 71 శాతం పెరుగుదల, 2014లో 4,780 మెగా వాట్ల నుండి 2025లో 8,780 మెగా వాట్లకు పెరిగింది.

ఇంధన శక్తి అభివృద్ధి పట్ల దాని బాధ్యతాయుతమైన, పారదర్శక విధానాన్ని గుర్తించడాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు.

**అణు ఇంధన సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు...**

దేశంలో పెరుగుతున్న ఇంధన డిమాండ్లను తీర్చడానికి, పర్యావరణ లక్ష్యాలను సాధించడానికి భారత్ తన అణు విద్యుత్ సామర్థ్యాన్ని వేగంగా పెంచుతోంది. 2031-32 నాటికి అణు విద్యుత్ సామర్థ్యాన్ని 8,180 మెగావాట్ల నుండి 22,480 మెగావాట్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడంలో గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు, హరియాణా, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో మొత్తం 8 వేల మెగావాట్ల పది రియాక్టర్లను నిర్మించి ప్రారంభించనున్నారు. దీనితో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని కొవ్వాడలో అమెరికా సహకారంతో 6 x 1208 మెగావాట్ల అణు విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం






> భవిష్యత్తులో దేశాభివృద్ధిలో పౌర అణుశక్తి గణనీయమైన సహకారాన్ని అందిస్తుంది.
>
> **నరేంద్ర మోదీ,** ప్రధానమంత్రి

తెలిపింది. ఇది మాత్రమే కాకుండా, మరికొన్ని రియాక్టర్లపై కూడా పనులు ప్రారంభించారు. భారతదేశ అణు విద్యుత్ ప్లాంట్లు కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు, అంతర్జాతీయ పర్యవేక్షణతో పనిచేస్తాయి. భారత అణు విద్యుత్ ప్లాంట్లలో రేడియేషన్ స్థాయిలు స్థిరంగా ప్రపంచ ప్రమాణాల కంటే చాలా తక్కువగా ఉన్నాయి. ఇది సురక్షితమైన, స్థిరమైన అణు సామర్థ్యం పట్ల దేశ నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఇంధన రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రభుత్వం అనేక ప్రభావవంతమైన, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పలు కార్యక్రమాలను చేపడుతోంది. దీని ఫలితంగా, సౌరశక్తి ముప్పై రెట్లు పెరిగింది. మిషన్ గ్రీన్ హైడ్రోజన్ కోసం భారతదేశం వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతోంది. వాస్తవానికి, 2047 నాటికి అణు విద్యుత్ సామర్థ్యాన్ని 10 రెట్లు పెంచాలనే సంకల్పంతో భారతదేశం ముందుకు సాగుతోంది. భారత ప్రభుత్వ విధానాల ఫలితంగానే దేశం 2025 లోనే 50 శాతం స్వచ్ఛమైన ఇంధన లక్ష్యాన్ని సాధించింది, అది కూడా 2030కి నిర్దేశించిన లక్ష్యం కంటే ఐదు సంవత్సరాలు ముందుగానే.



**కేంద్ర అసెంబ్లీకి ఎన్నికైన మొదటి భారతీయ స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ 100 సంవత్సరాలు**

# సభ ప్రజాస్వామ్యానికి యంత్రంలాంటిది

***ఆరోగ్యకరమైన సంప్రదాయాలు నెలకొని ఉన్నప్పుడు, దేశ ప్రయోజనాల కోసం విధానాలు రూపొందించినప్పుడు, చట్టాలు రూపొందించబడినప్పుడు సభ కీలకపాత్ర పోషిస్తుంది. అప్పుడు దేశ దిశామార్గం సహజంగానే స్పష్టంగా ఉంటుంది. ఇందులో, సభ స్పీకర్ పాత్ర చాలా ముఖ్యమైనది. స్పీకర్ గౌరవం నిష్పాక్షికత, న్యాయం అనే ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంటుంది. విఠల్‌భాయ్ పటేల్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రెండు రోజుల అఖిల భారత అసెంబ్లీ స్పీకర్ల సమావేశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. కేంద్ర అసెంబ్లీకి ఎన్నికైన మొదటి భారతీయ స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ చరిత్రకెక్కారు...***

విఠల్‌భాయ్ పటేల్ పదవీకాలంలో, కేంద్రం, దేశంలోని అన్ని రాష్ట్రాలలో శాసనసభ శాఖ, శాసనసభ సచివాలయం స్థాపించబడ్డాయి. ఆ సమయంలో, ఎన్నికైన ప్రభుత్వాల నియంత్రణలో ఏ శాసనసభ పనిచేయలేదని విఠల్‌భాయ్ వ్యాఖ్యానించారు. దానిలో జరిగే చర్చల అర్థవంతమైనత్వాన్ని నిర్ధారించడానికి అసెంబ్లీ స్వతంత్రంగా ఉండాలి. కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఆగస్టు 24న జరిగిన సమావేశంలో తన వ్యాఖ్యలను గుర్తుచేసుకుంటూ, ఇది మనందరికీ ఒక ముఖ్యమైన సందర్భమని అన్నారు. శాసనసభలలో స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచడానికి మనం కృషి చేయాలని తెలిపారు. మన రాష్ట్రాల ప్రజల గొంతు కోసం నిష్పాక్షిక వేదికను ఏర్పాటు చేయాలి. పాలక, ప్రతిపక్ష పార్టీలు సభలో న్యాయమైన చర్చను జరపాలి. అలాగే, శాసనసభ, లోక్‌సభ, రాజ్యసభ నియమాల ప్రకారం సభల కార్యకలాపాలు జరిగేలా చూసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి మేధోమథనం ఉత్తమ మార్గం. అసెంబ్లీలు తమ గౌరవాన్ని కోల్పోయినప్పుడల్లా, మనం చాలా చెడు పరిణామాలను చవిచూడాల్సి వస్తుందన్నారు.దేశ ప్రయోజనాల కోసం ప్రజల గొంతును



## ప్రజాస్వామ్య బలోపేతం

- గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీకి సభాపతిగా 1925 ఆగస్టులో ఎన్నికయ్యారు, భారతీయులు శాసనసభకు ఎంపికై చరిత్ర సృష్టించారు.
- భారతీయ ఆలోచనల ఆధారంగా దేశాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా నడపడానికి విఠల్‌భాయ్ పటేల్ పునాది వేశారు.
- విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలలో శాసనసభ శాఖ, శాసనసభా సచివాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు, దీనిని రాజ్యాంగ సభ కూడా ఆమోదించింది.
- విఠల్‌భాయ్ పటేల్ అనేక సంప్రదాయాలను నెలకొల్పారు. ముఖ్యంగా శాసనసభ పనికి, స్పీకర్ విధులకు, ఆ సంప్రదాయాలు ఇప్పటికీ ప్రకాశవంతమైన దీపంలా మార్గనిర్దేశం చేస్తున్నాయి.
- విఠల్‌భాయ్ పటేల్ అనేకసార్లు అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు, కానీ ఆయన వాటిన్నింటిని అధిగమించి విజయం సాధించారు.
- అసెంబ్లీ స్పీకర్ గౌరవం తగ్గడానికి ఆయన అనుమతించలేదు, దేశం యొక్క స్వరాన్ని అణచివేయకుండా సభను ఆపలేదు. అప్పటి బ్రిటిష్ వారి ఆలోచనలను అసెంబ్లీ పనిపై ఆధిపత్యం చెలాయించేందుకు కూడా ఆయన అనుమతించలేదు.

**"విఠల్‌భాయ్ పటేల్ శాసన సంప్రదాయాలకు పునాది వేసి భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారు. అసెంబ్లీ స్పీకర్‌గా ఉండగా, ఆయన సభ గౌరవాన్ని కాపాడటమే కాకుండా, ప్రతి సభ్యునికి మాట్లాడే పూర్తి హక్కును ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్య విలువలకు ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచారు. స్పీకర్‌గా, శాసనసభ సభాపతులందరికీ ఆయన స్ఫూర్తిదాయకం. నేడు, దేశంలోని ప్రతి వర్గం ప్రయోజనాలను కాపాడగలిగేలా న్యాయమైన, సానుకూలమైన, నిర్మాణాత్మక చర్చను ప్రోత్సహించడం ప్రతి స్పీకర్ విధి.**

అమిత్ షా
**కేంద్ర హోం, సహకార మంత్రి**

## ఢిల్లీ అసెంబ్లీ కాంప్లెక్స్‌లో సెంట్రల్ అసెంబ్లీ

1919 చట్టం ప్రకారం, బ్రిటిష్ పాలనలో, శాసనసభ (దిగువ సభ), కౌన్సిల్ ఆఫ్ స్టేట్ (ఎగువ సభ) ఏర్పాటుతో ద్విసభ వ్యవస్థకు విస్తరించబడింది. దిగువ సభ 144 మంది సభ్యులతో కూడిన సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ, వీరిలో 104 మంది ఎన్నికయ్యారు. 40 మంది నామినేట్ చేయబడ్డారు. ఇది ప్రస్తుత ఢిల్లీ అసెంబ్లీ భవనం నుండి విధులు నిర్వర్తించేది. ఆగస్టు 1925లో, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీకి మొదటి భారతీయ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ వ్యక్తులు దేశ స్వాతంత్ర్య ఆకాంక్షలను వ్యక్తపరిచారు, వారు శాసనసభ చర్యల ద్వారా ప్రజల మనోభిష్టానికి ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర శాసనసభ, రాష్ట్రాల మండలి సేవలు 14 ఆగస్టు 1947న నిలిచిపోయాయి.

వ్యక్తీకరించే మాధ్యమంగా సభలు గౌరవంగా ఉండాలి. భారతదేశంలో, స్పీకర్ కు ఒక సంస్థ హోదా ఇవ్వబడింది. సభలో ఎవరికైనా అత్యంత క్లిష్టమైన పాత్ర ఉంది ఉంటే, అది స్పీకర్ పాత్రే. వారు ఒక రాజకీయ పార్టీ నుండి ఎన్నికయ్యారు కానీ, ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, నిష్పాక్షికంగా అంపైర్ పాత్రను స్వీకరిస్తారు. దాదాపు గత 80 సంవత్సరాలలో, మనం ప్రజాస్వామ్య పునాదులను పటిష్టపరిచాం, ప్రజాస్వామ్యం భారత ప్రజల సారాంశం, శాశ్వత స్వభావంలో కూడుకున్నదని నిరూపించాం. స్వాతంత్ర్యం తర్వాత, భారతదేశంలో అధికారాలలో అనేక మార్పులు జరిగాయని, ఒక్క చుక్క రక్తం కూడా చిందించకుండా శాంతియుతంగా అధికార బదిలీలు జరిగాయని కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా అన్నారు. దీనికి ప్రాథమిక కారణం, శాసన ప్రక్రియను మనం చాలా బాగా సంరక్షించాం. వ్యవస్థలో కూడా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ వచ్చాం.

పార్లమెంటు, రాష్ట్రాల్లోని శాసనసభ సమావేశాల్లో అర్థవంతమైన చర్చ జరగకపోతే, అవి నిర్జీవ భవనాలుగానే మిగిలిపోతాయని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్లమెంటు, శాసనసభలు పనిచేయకుండా నిరోధించడం చర్చ కాదు. నిరసనలను నియంత్రించాలి. ప్రతీకాత్మక నిరసనలకు స్థానం ఉంది, కానీ నిరసనల పేరుతో మొత్తం సమావేశాలలో రోజురోజుకూ సభను అడ్డుకునే సంప్రదాయం అభివృద్ధి చెందుతోంది, కాబట్టి ప్రజలు, ఎన్నికైన ప్రతినిధుల నుండి అసలైన ప్రతిబింబం అవసరం. ●



# బిహార్ రాజకీయాలలో అత్యుత్తముడు



జననం: 21 సెప్టెంబర్ 1914
మరణం: 9 సెప్టెంబర్ 1984

***సత్యం, విధేయత, నిరాడంబరత, త్యాగాలకు ప్రతీక అయిన భోలా పాశ్వాన్ శాస్త్రి వారసత్వం ఇప్పటికీ సందర్భోచితమే. నిరుపేద కుటుంబంలో జన్మించిన శాస్త్రిని 'బిహార్ రాజకీయాల్లో విదేహ్(కోరికలు లేని వాడు)' అని కూడా పిలుస్తారు, అతను విధేయత కలిగిన నేపథ్యం నుండి వచ్చినప్పటికీ కొత్త శిఖరాలకు చేరుకున్నారు. సంస్కృతం ఉన్నత కులాల భాషగా పరిగణించబడిన కాలంలో సంస్కృతాన్ని అభ్యసించాడు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో జైలు జీవితాన్ని గడిపారు. మూడుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించారు. కానీ తన జీవితాంతం పేదరికంలోనే గడిపారు, అయినప్పటికీ తన నిజాయితీపై ఎటువంటి మరక రానివ్వలేదు...***

భోలా పాశ్వాన్ శాస్త్రి బిహార్ నేల పుత్రుడు, నిరాడంబరతకు, నిజాయితీకి ప్రతీక అయిన ఆయన రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలందించారు. రైతులు, కార్మికుల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భోలా పాశ్వాన్ శాస్త్రి ఎంత నిరాడంబరంగా ఉన్నారంటే... మంత్రి, ముఖ్యమంత్రి హోదాల్లో ఉన్నప్పుడు కూడా, అతను చాలాసార్లు చెట్టు కింద కూర్చుని తన పనిని హాయిగా, నిరభ్యంతరంగా చేసేవారు. నేలపై పరచిన దుప్పటిపై కూర్చోవడానికి, అధికారులతో సమావేశాలు నిర్వహించడం ద్వారా అక్కడే విషయాలను పరిష్కరించుకోవడానికి కూడా ఆయన వెనుకాడరని ప్రతీతి. ఆయన దేశం, సమాజం పట్ల కట్టుబడి ఉన్న వ్యక్తి, ప్రాపంచిక జీవితాన్ని త్యజించిన మహోన్నతుడు.

దేశం బ్రిటిష్ వలస పాలన కింద ఉన్నప్పుడు, దేశ ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం పోరాడుతున్న సమయంలో, బిహార్ లోని పూర్ణియా జిల్లా, బైరాగాచి గ్రామంలో భోలా పాశ్వాన్ శాస్త్రి జన్మించారు. జాతిపిత మహాత్మా గాంధీచే ప్రభావితమై స్వాతంత్ర్య ఉద్యమంలోకి చేరి అవిరళ కృషి చేశారు. తన పట్టుదల, అంకితభావంతో, బనారస్ వెళ్లి సంస్కృతం అభ్యసించి శాస్త్రి పట్టాను పొందారు. అప్పటినుంచి శాస్త్రి అతని పేరులో భాగమయ్యింది.

భోలా పాశ్వాన్ శాస్త్రి మేధోపరంగా చాలా బలవంతుడు, ఆయన పాండిత్యం అందరినీ ఆకట్టుకునేది. తదనంతర కాలంలో ఆయన డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ ఆలోచనలకు ప్రభావితుడయ్యాడు.

భోలా పాశ్వాన్ శాస్త్రి 1968లో తొలిసారిగా బిహార్ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఆయన ఆ పదవిలో కేవలం మూడు నెలలు మాత్రమే కొనసాగగలిగారు. ఆయన మళ్ళీ 1969లో 13 రోజులు, 1971లో 7 నెలలు ముఖ్యమంత్రి అయ్యారు. రాష్ట్ర రాజకీయాలతో పాటు, ఆయన కేంద్ర రాజకీయాల్లో కూడా చురుకుగా ఉండేవారు. వివిధ పదవులు నిర్వర్తించినప్పటికీ, ఒక జీతంతో సమానంగా మాత్రమే పొందేవారు. ఆయనకు సొంతంగా విలాసవంతమైన ఇల్లు కానీ, కారు కానీ లేవు. ఆయన బాల్యం గుడిసెలో గడిచింది. తన జీవితంలోని చివరి రోజులను కూడా ఒక గుడిసెలో గడిపారు. 1984 సెప్టెంబర్ 9న ఆయన మరణించినప్పుడు, ఆయన అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా కుటుంబం వద్ద తగినంత డబ్బు లేదని కూడా చెబుతారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, 10 మార్చి 2014న, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, భోలా పాశ్వాన్ శాస్త్రిని స్మరించుకున్నారు. పూర్ణియాలో జరిగిన ర్యాలీలో ఆయనకు నివాళులర్పించారు. అదే సమయంలో, 23 సెప్టెంబర్ 2022న బిహార్‌లోని పూర్ణియాలో జరిగిన జన్ భవన మహాసభలో ప్రసంగిస్తున్నప్పుడు, కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షా భోలా పాశ్వాన్ శాస్త్రిని గుర్తు చేసుకున్నారు. బిహార్ లోని పూర్ణియ జిల్లా బిహార్ తొలి దళిత ముఖ్యమంత్రి భోలా పాశ్వాన్ శాస్త్రిని ఇచ్చిందని ఆయన ఆ సందర్భంగా అన్నారు.





**PMO India** @PMOIndia

त्योहारों में हम जो भी खरीदारी करें, जो भी गिफ्ट दें...घर की साज-सज्जा के लिए जो भी सामान लाएं...वो मेड इन इंडिया हो।






**Rajnath Singh** @rajnathsingh

This fusion of technology and surprise is making warfare more complex and unpredictable than ever before. That is why we must not only master existing technologies but also ensure that we are constantly prepared for new innovations and unforeseen challenges.



**Amit Shah** @AmitShah

मोदी जी ने 130वें संविधान संशोधन बिल में CM और मंत्रियों के साथ प्रधानमंत्री भी हो, यह खुद से डलवाया है।

एक CM जेल में रहे और सचिव, DGP, चीफ सेक्रेटरी आदेश लेने जेल जाए, यह हमारे लोकतंत्र को शोभा नहीं देता।

जब संविधान बना था, तब संविधान निर्माताओं ने इस निर्लज्जता की कभी कल्पना भी नहीं की थी कि भविष्य में ऐसे नेता भी आएँगे, जो जेल में रहकर सरकार चलाएँगे ।



**Nitin Gadkari** @nitin_gadkari

11 years ago, Hon'ble PM Shri @narendramodi Ji sowed the seed of financial empowerment through Jan Dhan Yojana. Today, with 56+ crore accounts, women leading the way, and villages linked to the nation's economic pulse, PMJDY is more than banking—it is trust in action, dignity in every wallet, and empowerment in every household. A vision that once began as inclusion, now shines as India's financial revolution.

#11YearsOfJanDhan



**Jagat Prakash Nadda** @JPNadda

आदरणीय प्रधानमंत्री श्री @narendramodi जी के नेतृत्व में नई हेल्थ पॉलिसी बनी, जो holistic health policy है।

इस health policy में हम लोगों ने पहली बार जोर दिया कि इसमें prevention होना चाहिए, preventive, promotive और curative etc. हेल्थकेयर होना चाहिए। यानी, पहले तो व्यक्ति बीमार ही न हो, इसकी हमें चिंता करनी है।



**Dr Jitendra Singh** @DrJitendraSingh

#ISRO successfully conducts the first Integrated Air Drop Test (IADT-01), showcasing the parachute-based deceleration system for #Gaganyaan.

A proud joint effort of ISRO, IAF, DRDO, Indian Navy & Coast Guard.

# India, China committed to fair resolution of border issue: Modi

After PM meets the Chinese President, MEA says ready for 'reasonable and mutually acceptable' solution on border; Xi says border issues should not define overall relations; Foreign Secretary says India, China economies can stabilise world trade

**Vighnesh P. Venkitesh**
TIANJIN

Prime Minister Narendra Modi, at his meeting with Chinese President Xi Jinping on Sunday, underlined the importance of peace and tranquillity on the India-China border for continued development of bilateral relations.

Meeting on the sidelines of the Shanghai Cooperation Organisation summit in the northern Chinese city of Tianjin, the two leaders agreed on the need to strengthen people-to-people ties through direct flights and visa facilitation, building on the resumption of the Kailash Mansarovar Yatra and tourist visas, amid an improving relationship between the neighbours. Mr. Xi said the border issue should not define overall relations.

"The two leaders noted with satisfaction the successful disengagement last year and the maintenance of peace and tranquillity along the border areas since then. They expressed commitment to a fair, reasonable, and mutually acceptable resolution of the boundary question," the Ministry of External Affairs said in a statement following the meeting.

Mr. Modi called for mutual support in combating terrorism, Foreign Secretary Vikram Misri said at a press briefing on Sunday night.

CONTINUED ON » PAGE 10



**Improved ties:** Prime Minister Narendra Modi with Chinese President Xi Jinping during a meeting on the sidelines of the Shanghai Cooperation Organisation summit in the Chinese city of Tianjin. PMO

# Indians must follow 'vocal for local' mantra, says PM

In his monthly broadcast *Mann Ki Baat*, Modi calls for a self-reliant India, amid trade turmoil due to the U.S. tariffs; expresses anguish at the havoc caused by natural disasters in the country

**The Hindu Bureau**
NEW DELHI

Prime Minister Narendra Modi on Sunday urged Indians to take pride in "swadeshi (made in India)" products as the festival season approaches. In his monthly radio address *Mann Ki Baat*, he stressed that India should follow one mantra, "Vocal for Local"; one path, "Atmanirbhar Bharat (self-reliant India)"; and one goal, "developed India".

Everything that is needed in life should be swadeshi, he said, reiterating his recent appeal for the country to become self-reliant after U.S. President Donald Trump imposed a 50% tariff on Indian goods.

As different parts of the country celebrate Ganesh Chathurthi, and as Durga Puja and Deepavali approach, he said that people should not forget about swadeshi products during the festivals, while purchasing gifts, clothes, or decor items.

"Say with pride, 'This is swadeshi'," he said, repeating the phrase thrice. "The only mantra is vocal for local, the only path is Aatmanirbhar Bharat, the only goal is developed India," he said in the concluding remarks of his monthly broadcast.



> Say with pride, this is swadeshi... the only mantra is vocal for local, the only path is Aatmanirbhar Bharat, the only goal is developed India
>
> NARENDRA MODI
> Prime Minister

He also expressed his anguish at the havoc that natural disasters had wreaked during the rainy season. "This monsoon season, natural disasters are testing the country," Mr. Modi said.

"At places, homes were destroyed; at others, fields were submerged; families were ruined in large numbers. Elsewhere, bridges were swept away by gushing water; roads were washed away; people's lives were enmeshed in danger. These incidents have saddened every Indian," he said.

The Prime Minister added that national and State emergency forces had toiled day and night to help people. Modern technology and resources, such as thermal cameras, life detectors, sniffer dogs and drone surveillance, have been deployed in rescue and relief efforts, he said, adding that security forces, local populations, social workers, doctors, and the administration had made every possible effort in this hour of crisis.

**J&K sports events**

He highlighted two major events in Jammu and Kashmir amid the devastating natural calamity – the first day-night cricket match in Pulwama and a water sports festival in Srinagar.

"Not many people noticed these. But you will be happy to know about those achievements. A record number of people gathered in a stadium in Pulwama... Pulwama's first day-night cricket match was played here. Earlier this was impossible, but now my country is changing," he said. "The second event that caught attention was the country's first 'Khelo India Water Sports Festival', and that too held at Dal Lake in Srinagar. Truly, what a special place to host a festival like this." Speaking to Mohsin Ali, who is from Jammu and Kashmir and won a gold medal, he said the youth of the region can bring glory to the country as they have so much potential.

Mr. Modi said love for the Ramayana and Indian culture was now reaching every corner of the world, noting that a 51-foot statue of Lord Ram was unveiled at Mississauga in Canada earlier this month.

A unique exhibition was held in Vladivostok, a very cold region of Russia, this month, in which paintings made by Russian children on different themes of the Ramayana were showcased. "It is indeed heartening to see the growing awareness of Indian culture in different parts of the world," Mr. Modi said.

# PMJDY hits 560 mn accounts, ₹2.68 lakh cr deposits in 11 yrs

**Rajeev Jayaswal**
letters@hindustantimes.com

**NEW DELHI:** Prime Minister Narendra Modi on Thursday said the Pradhan Mantri Jan Dhan Yojana (PMJDY) has enhanced dignity and empowered underserved citizens as the world's biggest financial inclusion scheme achieved over 560 million bank accounts in the last 11 years with deposits exceeding ₹2.68 lakh crore.

"When the last mile is financially connected, the entire nation moves forward together. That is exactly what the PM Jan Dhan Yojana achieved. It enhanced dignity and gave people the power to script their own destiny," he said in a post on X as the central scheme completes 11 years. PMJDY was launched by Modi on August 28, 2014.

PMJDY ensures that every unbanked adult has access to a basic bank account with zero balance requirements and no maintenance charges. Each account comes with a free RuPay debit card, offering an accident insurance cover of ₹2 lakh, encouraging digital transactions and financial security. Account holders are also eligible for an overdraft facility of up to ₹10,000, providing a safety net during emergencies. According to government data, the average deposit per PMJDY account is ₹4,768 as on August 13.



**Prime Minister Narendra Modi.** PTI

On this occasion, Union finance minister Nirmala Sitharaman called it a key driver of economic growth and development. "Universal access to bank accounts enables the poor and marginalised to participate fully in the formal economy and benefit from its opportunities," she said in a statement.

"PMJDY has been one of t[he] major channels for deliveri[ng] benefits under various schem[es] using Direct Benefit Transf[er] (DBT), providing credit faciliti[es], social security, and enhanci[ng] savings and investments," s[he] said. More than 380 million fr[ee]-of-cost RuPay cards have be[en] issued, facilitating digital tran[s]actions, she added.

It is noteworthy that und[er] PMJDY, 67% of the accounts a[re] opened in rural or semi-urb[an] areas, and 56% of the accoun[ts] are opened by women, indic[at]ing how underprivileged indiv[id]uals living in far-flung areas [of] the country have been broug[ht] into the formal financial secto[r], the FM said. PMJDY accoun[ts] have no restriction of balanc[e] or amount of transactions if fu[lly] KYC compliant. It is a Basic Sa[v]ings Bank Deposit Accou[nt] (BSBD) account and provid[es] free of cost facilities for t[he] deposit of cash at bank branch[es] as well as ATMs, receipt a[nd] credit of money through a[n] electronic channel or by mea[ns] of deposit and collection [of] cheques drawn by governme[nt] agencies and departments.

WAYS TO BALANCE BILATERAL TRADE DISCUSSED

# We're partners, not rivals, say Modi, Xi

**SHUBHAJIT ROY**
Tianjin, August 31

**UNDERLINING THE MOVE** to repair India-China bilateral ties — after a five-year military standoff along the Line of Actual Control (LAC) in eastern Ladakh — Prime Minister Narendra Modi and Chinese President Xi Jinping emphasised on Sunday that the two countries were "partners, not rivals". While they agreed on a "fair, reasonable and mutually acceptable resolution" of the border issue, they flagged the importance of a multipolar world and "role of their two economies to stabilise world trade".

The meeting — their second in the last 10 months — comes in the backdrop of the deepening trust deficit between India and the United States over the 50% tariffs imposed by the Donald Trump administration. Significantly, the Ministry of External Affairs (MEA) statement said Modi noted that "India and China both pursue strategic autonomy, and their relations should not be seen through a third country lens."

Xi said the two countries should strengthen "multilateral cooperation to safeguard common interests", and should "not let the border issue define the overall China-India relationship", according



Prime Minister Narendra Modi with Russian President Vladimi[r] Putin (centre) and Chinese President Xi Jinping at the SCO Summit in Tianjin on Sunday

The bilateral meeting, on the sidelines of the Shanghai Cooperation Organisation (SCO) Summit here, lasted for about an hour. This is Modi's

the sidelines of the BRICS lea[d]ers' summit in Russia's Kaz[an] last October, when their tal[ks] resulted in disengagement [of] troops from two key fricti[on] points in eastern Ladakh.

"Last year in Kazan, we h[ad] very productive discussio[ns] which gave a positive directi[on] to our relations," Modi told [Xi] on Sunday. "After the dise[n]gagement at the border, [an] atmosphere of peace and st[a]bility is now in place," he sai[d].

# India, Japan talk semiconductors

## Japanese chip makers plan to tie up with India

**PRESS TRUST OF INDIA**
Tokyo, August 30

**PRIME MINISTER NARENDRA** Modi on Saturday visited a semiconductor plant at Sendai in the Japanese prefecture of Miyagi, a day after New Delhi and Tokyo resolved to deepen cooperation in the critical technology sector.

Modi, accompanied by his Japanese counterpart Shigeru Ishiba, travelled in a bullet train to Sendai, situated at a distance of over 300 km from Tokyo.Prime Minister Ishiba hosted a lunch in honour of Modi in Sendai that was joined by the governor of Miyagi prefecture and other dignitaries.PM Modi's visit to the Tokyo Electron Miyagi Ltd (TEL Miyagi) in Sendai highlighted the complementarity between India's growing semiconductor manufacturing ecosystem and Japan's strengths in the sector, an Indian readout said.

TEL Miyagi,a leading Japanese company in the semiconductor sector, has plans for collaborations with India.Modi was briefed about TEL's role in the global semiconductor value chain, its advanced manufacturing capabilities and its ongoing and planned collaborations





Prime Minister Narendra Modi and Japanese Prime Minister Shigeru Ishiba at a semiconductor plant (top); they travel on board a bullet train (above) on Saturday PTI

semiconductor supply chain partnership as well as ongoing partnerships under the India–Japan Industrial Competitiveness Partnership and Economic Security Dialogue," it said. It said the joint visit by Modi and Ishiba to the facility also underscored the shared vision of India and Japan to develop robust, resilient and trusted semiconductor supply chains.

"Prime Minister Modi conveyed his appreciation to Prime Minister Ishiba for joining him in this visit and reaffirmed India's readiness to work closely with Japan in this strategic domain," the MEA said. On Saturday, Modi met governors of 16 Japanese

# Japan vows $68bn investment as PM, Ishiba chart future path

**Rezaul H Laskar**
letters@hindustantimes.com

**NEW DELHI:** Japan on Friday set a target of 10 trillion yen ($68 billion) in private investments in India over a decade as Prime Minister Narendra Modi and his counterpart Shigeru Ishiba finalised a 10-year roadmap to deepen economic cooperation in vital areas such as technology, digitalisation and rare earths against the backdrop of uncertainty created by the trade policies of the US administration.

Modi and Ishiba launched an Economic Security Initiative at their annual bilateral summit in Tokyo to ensure supply chain resilience in strategic sectors such as semiconductors, telecom, pharmaceuticals and emerging technologies, and also



# ఊబకాయం నుండి విముక్తి
# ఎర్రకోట నుండి పిలుపు

*ఊబకాయం అతి పెద్ద సమస్య, ఇది అనేక వ్యాధులకు కారణమవుతోంది. దేశ పౌరులను తన కుటుంబంగా భావించే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విస్తరిస్తున్న ఈ సమస్యను వదిలించుకోవాలని ఎర్రకోట ప్రాకారాల నుండి విజ్ఞప్తి చేయడానికి ఇదే కారణం. పరిశుభ్రత, ఆత్మ నిర్భర్ భారత్ వంటి పిలుపులతో దేశ ప్రజల్లో కొత్త అవగాహన కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు ఒక అడుగు ముందుకు వేసి దేశంలోని ప్రతి కుటుంబం ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు. ఈ పిలుపు దేశానికి ఒక ముఖ్యమైన అడుగు, ఎందుకంటే వికసిత్ భారత్ సాధనకు మూలం స్వాస్థ్య భారత్ కాబట్టి...*



- ఒక అధ్యయనం ప్రకారం, నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయంతో బాధపడుతున్నారు, రాబోయే సంవత్సరాల్లో ప్రతి మూడవ వ్యక్తి ఊబకాయంతో బాధపడుతుంటాడు.
- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 అంచనాల ప్రకారం, 24 శాతం మహిళలు 23 శాతం పురుషులు అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నారు.
- 2022లో, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో ఉన్నారని, అంటే వారి బరువు అవసరానికి మించి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.



“

మన సామర్థ్యాన్ని పెంచుకోవాలనుకుంటే, ముందుగా, మన శారీరక దృఢత్వం, శ్రేయస్సుపై దృష్టి పెట్టాలి. ఫిట్‌నెస్, బరువు తగ్గడానికి నేను చేసిన సూచనలు మీకు గుర్తున్నాయా? ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం మేర తగ్గించండి, తద్వారా బరువు తగ్గించండి. మీరు దృఢంగా ఉన్నప్పుడు, మీరు జీవితంలో మరింత విజయం సాధిస్తారు.

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI No. : DELTEL/2020/78829 September 16-30, 2025

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2023-25, WPP NO U(S)-94/2023-25, posting at BPC, Market Road, New Delhi-110001 on 13-17 advance Fortnightly (Publishing Date September 02, 2025, Pages - 52)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED & PRINTED BY:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003

Printed at
Kaveri Print Process Pvt. Ltd.
A-104 Sector-65,
Noida-201301 U.P.

Telugu
Vol-6 Issue-6